

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY

20
అమరావతి
విజయవాడ
★★★★★
శుక్రవారం 11 ఆగస్టు 2017



అబ్బురపడేలా.. అమరావతి



- అమరావతి ఘన చరిత్రకు రైతులే నాంది
- వారే భూమి ఇవ్వకపోతే ఇన్ని సంస్థలు వచ్చేవి కావు
- నమ్మకంతో భూములిచ్చినందుకు ధన్యవాదాలు
- హెల్త్ హబ్‌గా రాజధానిని తీర్చిదిద్దుతాం..
- ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు
- బీఆర్ఎస్ మెడిసిటీకి శంకుస్థాపన

7

"అమరావతి రాజధాని అంతా అబ్బురపడేలా నిర్మితమవుతోందని సీఎం చంద్రబాబు నాయుడు పునరుద్ఘాటించారు. తుళ్లూరు మండలం దొండపాడులో గురువారం బీఆర్ఎస్ మెడిసిటీకి ఆయన శంకు స్థాపన చేశారు. బీఆర్ షెట్టి మెడిసిటీ ఏర్పాటు, 13 మెడికల్ కాలేజీల రాకతో అమరావతి మెడికల్ హబ్‌గా మారుతుందన్నారు. వచ్చే విజయదశమి నాడు ప్రభుత్వ శాశ్వత భవనాలు నిర్మించటానికి శంకుస్థాపన జరుగుతుందని తెలిపారు. ఇదంతా రైతులు భూములివ్వడం వల్లే సాధ్యమవుతోందని సీఎం చెప్పారు."



తాజా + బూజు

- జీడిపప్పు, బాదం, డేట్స్‌లో కాలం చెల్లిన సరుకు
- ముంబయి, బెంగళూరు నుంచి దిగుమతి



3

సంచుల్లో భద్రపరచిన నకిలీ డ్రైఫ్రూట్స్‌ను పరిశీలిస్తున్న ఆహారభద్రత అధికారులు


రిజిస్ట్రేషన్లకు.. నిరీక్షణ

- బాడీ బిల్డింగ్ పూర్తి చేసుకుని రిజిస్ట్రేషన్స్ కోసం ఎదురు చూస్తున్న 150 వాహనాలు
- జీఎస్టీ ఎఫెక్ట్

9

ఇక పల్లెబాట

- నెలకు రెండు కంటే ఎక్కువసార్లు అక్కడే కలెక్టర్ నిద్ర
- పంచాయతీ కార్యాలయం, లేదా పాఠశాలల్లో రాత్రి బస
- సమస్యలు, సంక్షేమ కార్యక్రమాల అమలుపై అధ్యయనం



కలెక్టర్ లక్ష్మీకాంతం ఇక పల్లెబాట పడుతున్నారు. అభివృద్ధికి ఆమడదూరంలో ఉండే మారుమూల పల్లెల్లో నెలకు కనీసం రెండు సార్లయినా నిద్రించాలని నిర్ణయించారు. ఆయా గ్రామాల్లోని పంచాయతీ భవనం, పాఠశాల, లేదా హాస్టల్‌లోనే ఆయన నిద్రిస్తారు. మరుసటి రోజు ఆ గ్రామ ప్రజలతో సమావేశమై వారి సమస్యలను తెలుసుకుంటారు. సంక్షేమ కార్యక్రమాల అమలు తీరుపై ప్రజలతోనే విపులంగా చర్చిస్తారు. ఈ నెల నుంచే పల్లెనిద్రకు శ్రీకారం చుట్టడంతో పాటు మొత్తం జిల్లా యంత్రాంగాన్ని అంతటినీ కూడా గ్రామాల బాట పట్టించాలని నిర్ణయించారు. ఏ గ్రామాల్లో ఆయన పర్యటిస్తారో రెండు రోజుల్లో అధికారికంగా ప్రకటిస్తారు.

8లో

టెక్ ఫర్ యూ
work smarter

చైనా ఫోన్‌లకు దీటుగా కొత్త ఫోన్‌లు



మొగల్రాజపురం : అత్యాధునిక ఫీచర్‌లతో అమెరికన్ కంపెనీలకు దీటుగా తక్కువ ధరలకు వచ్చే ఫోన్‌లేమయినా ఉన్నాయంటే అవి చైనా ఫోన్‌లని అందరికీ తెలిసిందే. కానీ ఇపుడు అదే చైనా ఫోన్‌లకు పోటీగా హాంగ్‌కాంగ్‌కు చెందిన ఇన్‌ఫినిక్స్ అనే కంపెనీ రెండు బడ్జెట్ ఫ్రెండ్లీ ఫోన్‌లతో భారతీయ మార్కెట్‌లోకి తెచ్చింది. ఇన్‌ఫినిక్స్ హాట్ ప్రొ, నోట్ 4 మోడల్స్‌తో ఈ ఫోన్‌లు అందుబాటులో ఉన్నాయి.

హాట్ ప్రొ ఫీచర్స్ ఇవి..

హాట్ ప్రొ మోడల్ ధర రూ.7,499 వరకు ఉంది. 5.5 అంగుళాల టచ్ స్క్రీన్, 720 పిక్సల్స్ డిస్‌ప్లే, అండ్రాయడ్ 6.0 మార్ష్‌మల్లో ఆపరేటింగ్ సిస్టం, క్వాడ్‌కోర్ 64 బిట్ 1.3 గిగా హెడ్జ్ మీడియా టెక్ యంపి 6737 సోక్, 3జీబీ ర్యామ్, 16 ఇంటర్నల్ స్టోరేజ్, మైక్రోఎస్‌డీ స్లాట్ ద్వారా 128 జీబీ వరకు స్టోరేజి పెంచే అవకాశం, 13 మెగా పిక్సిల్ రియర్ కేమారా, 5 మెగా పిక్సల్ ఫ్రంట్ కేమారా, 4జీ వోల్ట్ సపోర్టు, 4.1 వర్షన్ బ్లూటూత్, యుఎస్‌బి ఆన్ ద గో సపోర్టు, 4000 మెగాయాంప్ బ్యాటరీ విత్ ఫాస్ట్ చార్జింగ్.

ఇన్‌ఫినిక్స్ నోట్ 4 ఫీచర్స్

హాట్ ప్రొ మోడల్ ధర తొమ్మిది వేల రూపాయల లోపు ఉండొచ్చు. 5.7 అంగుళాల టచ్‌స్క్రీన్, 1080 పిక్సల్స్ డిస్‌ప్లే, ఆండ్రాయడ్ 7.0 నౌగట్ ఆపరేటింగ్ సిస్టం, క్వాడ్‌కోర్ 64 బిట్ 1.3 గిగా హెడ్జ్ మీడియా టెక్ ఎంపి6737 సోక్, 3 జీబీ ర్యామ్, 32 జీబీ ఇంటర్నల్ స్టోరేజ్, మైక్రోఎస్‌డీ స్లాట్ ద్వారా 128 జీబీ వరకు స్టోరేజి పెంచే అవకాశం, 13 మెగా పిక్సిల్ కెమెరా, 8 మెగా పిక్సల్ ఫ్రంట్ కెమెరా, 4జి వోల్ట్ సపోర్టు, 4.1 వర్షన్ బ్లూటూత్, యుఎస్‌బి ఆన్ ద గో సపోర్టు, 4300 మెగా యాంప్ బ్యాటరీ విత్ ఫాస్ట్ చార్జింగ్, డ్యూయల్ సిమ్.


● ఈ రెండు ఫోన్‌లు ఇప్పుడు ఫ్లిప్ కార్టులో ఎక్స్‌క్లూజివ్‌గా లభ్యమవుతాయి. కలర్ వేరియంట్స్.. క్వార్ట్జ్ బ్లాక్, మ్యాజిక్ గోల్డ్, బోర్డియాక్స్ రెడ్, మిలాన్ బ్లాక్, చాంపెన్ గోల్డ్, ఐస్ బ్లూ.

స్మార్ట్ ఫోన్‌కే ల్యాండ్ ఫోన్...



మొగల్రాజపురం : స్మార్ట్ ఫోన్‌కే ల్యాండ్ ఫోన్.. అవును మీరు చదివింది నిజమే. ఇపుడు ప్రతి ఒక్కరు స్మార్ట్ ఫోన్ వాడుతున్నవారే. ఎక్కువగా ఉద్యోగులు, కార్యాలయాల్లో పనులు చేసుకునే వారు కాల్ వచ్చినపుడల్లా స్మార్ట్ ఫోన్‌ను చెవి దగ్గర పెట్టుకుని మాట్లాడాలంటే ఇబ్బందే. అక్కడి చెమటకు ఫోన్ పాడైపోవచ్చు. ఎక్కువ సేపు మాట్లాడాల్సి వస్తే ఫోన్ రేడియేషన్ తల మీద పడవచ్చు, లేదా చెయ్యి నొప్పిగా అనిపించొచ్చు. కాని ఈ ల్యాండ్ ఫోన్ రిసీవర్‌ను మీ స్మార్ట్ ఫోన్ ఇయర్ ఫోన్ హోల్డర్‌లోకి పిన్ ద్వారా అనుసందానిస్తే ఇక ల్యాండ్ ఫోన్ ద్వారా మాట్లాడినట్లే కాల్ మాట్డాడుకోవచ్చు. పైన తెలిసిన ఇబ్బందులు ఉండవు. ఇంకో మోడల్‌లో అయితే బేస్ మీద స్మార్ట్ ఫోన్ పెట్టి బ్లూటూత్ అన్ చేయ్యాలి. బేస్‌కు అనుసంధానించి ఉన్న ల్యాండ్ ఫోన్ రిసీవర్‌తో కాల్ మాట్లాడుకోవచ్చు. ఆన్‌లైన్ మార్కెట్‌లో వీటి ధరలు రూ.900 నుంచి ప్రారంభం అవుతున్నాయి. మోడల్‌ను బట్టి ధర ఉంటుంది.

చైర్ లెస్ చైర్స్



మొగల్రాజపురం : కుర్చీలు.. మనకు తెలిసి నాలుగు కాళ్లు ఉంటాయి. కాకపోతే రకరకాల మోడళ్లు ఉంటాయి. వాటిలో వాలు కుర్చీలు, పడక కుర్చీలు, ఆఫీసు కుర్చీలు, హాలులో వాడే కుర్చీలు ఇలా రకరకాలన్నమాట. కానీ వీటికి భిన్నంగా ఇపుడు మార్కెట్‌లోకి కొత్త రకం కుర్చీలు వస్తున్నాయి. వీటికి సంప్రదాయబద్ధంగా ఉండే నాలుగు కాళ్లు ఉండవు. మనిషి కాళ్లతో అంటిపెట్టుకుని ఉంటాయి. అవసరం అయినపుడు ఎక్కడైనా కూర్చోవచ్చు. లేదా అలా నడుచుకుంటూ వెళ్లిపోవచ్చు. కుర్చీలు మోసుకెళ్లాల్సిన పని లేదు.

కార్మికుల కోసం ప్రత్యేకంగా..



స్విట్జర్‌ల్యాండ్‌కు చెందిన బయో ఇన్‌స్పైర్డ్ రోబోటిక్స్ లాబొరేటరీ ఆరోగ్య సమస్యలకు సంబంధించి పరిష్కారాలకు ఉపయోగించే పరికరాల తయారీలో భాగంగా ఒక సరికొత్త పరికరం తయారు చేసింది. దీని పేరు ఎక్సోస్కెలిటన్. స్కెలిటన్ అంటే అస్థిపంజరం. ఎక్సో స్కెలిటన్ అంటే శరీరానికి అతుక్కుని ఉండేది. ప్రపంచంతో చాలా ఫ్యాక్టరీలలో లక్షలాది మంది కార్మికులు ఆయా యంత్రాల వద్ద రోజులో ఎక్కువ మొత్తం సమయం నిలబడే పని చేస్తుంటారు. వారికి వెన్నెముక, కీళ్ల సమస్యలు వస్తాయి. ఈ కీళ్ళ సమస్యలు రాకుండా ఉండాలంటే ఏం చేయలనే దాని మీద ఈ లాబోరేటరీ చేసిన పరిశోధనల ఫలితమే ఈ ఎక్సోస్కెలిటన్. ఈ పరికరాన్ని పని చేసే కార్మికుడి నడుముకు, తొడలకు, మోకాళ్లకింద బెల్ట్‌తో అనుసుంధానిస్తారు. నడుము కింద, మోకాళ్లు, పాదాల వద్ద కీళ్లను ఫ్రీగా వదిలేస్తారు. నిలబడినపుడు మాములుగా ఉంటుంది. కుర్చోవాలనుకున్నపుడు అందుకు వీలుగా పట్టును కలిగి ఉంటాయి.



ఆన్‌లైన్‌లో మరో మోడల్

ప్రఖ్యాత ఆన్‌లైన్ కామర్స్ సంస్థ అమెజాన్‌లో మరో రకం మోడల్ లభిస్తోంది. ఇది కూడా ఇంచు మించు నడుముకు పైన, కింది భాగాల్లో, మోకాలు కింద బెల్ట్‌తో కట్టేయాలి. కూర్చునపుడు పిరుదుల కింద ఉన్న రాడ్డు, ఫ్లాట్ ఫాం మోకాలి కింద వెనుక భాగంలో ఉన్న రాడ్ మీద సిట్టింగ్ అవుతుంది. దీంతో కుర్చునేందుకు అనుకూలంగా మారుతుంది.

శ్రీవారి సమాచారం



తిరుమల తిరుపతి శ్రీవారి ఆర్జిత సేవలు వివరాలు టీటీడీ కళ్యాణ మండపంలోని ఈ దర్శనం కౌంటర్‌లో...

ప్రత్యేక దర్శనం : ఆగస్టు 21 నుంచి నుంచి నవంబరు 30 వరకు అందుబాటులో ఉన్నాయి.


కాటేజీలు : అక్టోబరు 8 నుంచి నవంబరు 30వ తేదీ వరకు అందుబాటులో ఉన్న ప్రకారం జారీ చేస్తారు.

ఆర్జితం : అక్టోబర్ 10వ తేదీకి కల్యాణోత్సవం, దీపాలంకరణ, ఆర్జిత బ్రహ్మోత్సవం, ఊంజల్‌సేవ విశేష పూజా టిక్కెట్లను శుక్రవారం జారీ చేస్తారు. సెప్టెంబరు 23 నుంచి బ్రహ్మోత్సవాల నేపథ్యంలో గరుడోత్సవం రోజు మినహా మిగిలిన రోజుల్లో అందుబాటులో ఉన్న ప్రకారం 300 టికెట్లను జారీ చేస్తారు.

గమనిక : ఇప్పటి వరకు 60 రోజులు ముందుగా జారీ చేస్తున్న నిజపాదం, సుప్రబాతం, అష్టాదళ పాదపద్మారాధన సేవలు ఈ కౌంటర్‌లలో జారీ చేయటం నిలిపివేశారు.

● రూ.300 టికెట్లు ఒక్కరు ఎంత మందికైనా పొందవచ్చు. సేవా టికెట్లు ఇద్దరికే జారీ చేస్తారు. టికెట్ల కోసం వెళ్ళే భక్తులు తమ గుర్తింపు కార్డును, టికెట్లు ఎవరికి తీసుకుంటు న్నారో వారి గుర్తింపు కార్డులు కూడా తీసుకువెళ్ళాలి. సేవా టికెట్లు 60 రోజులు ముందుగా, ప్రత్యేక దర్శనం టికెట్లు, కాటేజీలు 120 రోజులు ముందు ఖాళీగా ఉన్న ప్రకారం జారీ చేస్తారు.

దుర్గగుడిలో ఆర్జిత సేవలు



- తెల్లవారు జాము 3.00గంటలకు కవాట ఉద్ఘాటన. అనంతరం సుప్రభాత సేవ, ప్రాతఃకాలర్చాన, బాలభోగనివేదన, హారతి
- ఉదయం 6-7, 10.45-11.45, 4.45 నుంచి 5.45 గంటల వరకు త్రికాలార్చన
- 4 గంటలకు సర్వదర్శనం, 5 గంటల వరకు ఖడ్గమాల పూజ
- 6.30గం. అమ్మవారికి నివేదన
- ఉదయం 7 నుంచి తొమ్మిది గంటల మధ్య రుద్రహోమం
- ఉదయం 9 - 12.00 మధ్య లక్ష కుంకుమార్చన, శ్రీచక్రార్చన, చండీహోమం, శాంతి కల్యాణం
- 11 - 12 మధ్య సౌభాగ్య ప్రదాయనీ పూజ
- మధ్యాహ్నం 12 గంటలకు మహానివేదన
- సాయంత్రం 3.30 - 4.30 గంటల మధ్య స్వర్ణపుష్పార్చన
- సాయంత్రం 6- 6.30 పంచహారతులు
- రాత్రి 10 గంటలకు ఆలయం మూసివేత

తాజా + బూజు = కల్తీ

• జీడిపప్పు, బాదం, ఖర్జూరంలో కాలం చెల్లిన సరకు • ముంబయి, బెంగళూరు నుంచి దిగుమతి
• నకిలీ బాక్స్‌ల్లో ప్యాకింగ్ • వెలుగులోకి వస్తున్న కల్తీ బాగోతాలు • ప్రయోగశాలకు నమూనాలు

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

ఖర్జూరం... జీడిపప్పు... అనాస పువ్వు... ఇవన్నీ పౌష్టికాహారానికి చిరునామాలు. శరీరంలో రక్తం పుట్టుకకు ఖర్జూరం, బలానికి డేట్స్ ఏ వైద్యుడిని అడిగినా సూచించే పదార్థాలివి. ఇప్పటి కారం, నెయ్యి, టీ పొడి కల్తీ అయినా, మిగిలినవి సేఫ్ అనుకున్నారు విజయవాడ వాసులు. ఇదీ భ్రమే అని తేలిపోయింది. ఖర్జూరం, జీడిపప్పు, కురుకురేలు, బాదం పొడి అన్నీ కల్తీ అని తేలిపోయింది. హోల్‌సేల్ వ్యాపారానికి కేరాఫ్‌గా ఉన్న విజయవాడ ఇప్పుడు కల్తీ బాగోతాలకు కేంద్రంగా మారింది. గురువారం తనిఖీలు చేసిన విజిలెన్స్, ఫుడ్ సేఫ్టీ అధికారులు ఈ కల్తీ లీలలను చూసి నివ్వెరపోయారు. విజయవాడలో జరుగుతున్న కల్తీ సరకుల సరఫరాపై 'అంతామాయ' శీర్షికన ఆంధ్రజ్యోతిలో కథనం ప్రచురితమైన విషయం తెలిసిందే. దీనిపై అధికారులు స్పందించారు. ఏకకాలంలో మూడు బృందాలుగా ఏర్పడి తనిఖీలు చేశారు. గాంధీనగర్‌లో భాగ్యలక్ష్మి ఎంటర్‌ప్రైజెస్‌లోని సరకులు పరిశీలించిన అధికారులు కంగుతిన్నారు. ఈ సంస్థ యజమాని పూర్ణచంద్రరావు ముంబయి, బెంగళూరు నుంచి రెండు, మూడు గ్రేడ్‌లకు చెందిన డ్రైఫ్రూట్స్‌ను భారీ సంఖ్యలో దిగుమతి చేసుకుంటున్నాడు. వీటిని గాంధీనగర్‌లోని గోడౌన్‌లో భద్రపరిచాడు. తక్కువ నాణ్యత కలిగిన సరకు కావడంతో కొంత పురుగులు పట్టేసింది. ఖర్జూరంపై బూజు అల్లుకుంది. అసలు సరకులో కొంత కాలం చెల్లిన సరకును కలిపి ప్యాక్ చేస్తున్నాడు. అరబ్ దేశాలు, అమెరికా నుంచి దిగుమతి చేసుకుంటున్న సరకుగా వినియోగదారులను ఆకర్షించడానికి ప్రత్యేక బాక్సులను తయారు చేయించుకున్నాడు. గడచిన అయి దేళ్లుగా ఈ విధంగా అసలులో నాసిరకం సరకును కలిపి ప్రజారోగ్యంతో చెలగాటమాడేస్తున్నాడు. ఈ సరకును ఇక్కడే విక్రయిస్తున్నానని పూర్ణచంద్రరావు చెబుతున్నప్పటికీ విజిలెన్స్ అధికారులు నమ్మడం లేదు. యూఏఈ, యూఎస్ఏ, కిమియా పేర్లున్న బాక్స్‌ల్లో ఈ సరకును ప్యాక్ చేసి ఇతర జిల్లాలకు విక్రయించాడని భావిస్తున్నారు. మొన్నటి వరకు నెయ్యి, కారం కొనడానికి జంకిన బెజవాడ వాసులకు ఇప్పుడు డ్రైఫ్రూట్స్ కల్తీ బెదిరిస్తోంది. ఒకపక్క వరుస దాడులు జరుగుతున్నా కల్తీ బాగోతానికి ఎక్కడా ఫుల్‌స్టాప్ పడడం లేదు. వ్యాపారంలో లాభాపేక్షే ధ్యేయంగా పనిచేస్తున్న వ్యాపారులు ప్రజారో గ్యంతో చెలగాటమాడుతున్నారు. గాంధీనగర్‌లో కల్తీ డ్రైఫ్రూట్స్, కబేళాలో కురుకురేల తయారీ, గొల్లపూడిలో రంగులు బాదం పొడి కేంద్రాలపై అధికారులు జరిపిన దాడులను బట్టి చూస్తే అసలు కంటే కల్తీ సరకుల విక్రయాలే జరుగుతున్నట్లు తెలుస్తోంది.



గోడౌన్‌లో ఉన్న కల్తీ సరకు



కాలం చెల్లిన డ్రైఫ్రూట్స్

సీఏ విద్యార్థిపై అత్యాచారం కేసు

పెనమలూరు: ఫేస్‌బుక్‌లో పరిచయమైన విద్యార్థినిని ప్రేమించి వశపర్చు కొని పెళ్లి విషయానికి వచ్చేసరికి ముఖం చాటేసిన యువకుడిపై పోలీసులు అత్యాచారం కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం విజయవాడ కృష్ణలంకకు చెందిన కార్తీకపవన్ సీఏ ఫైనల్ ఇయర్ చదువుతున్నాడు. కానూరుకు చెందిన ఇంజనీరింగ్ విద్యార్థినిని ఫేస్‌బుక్‌లో పరిచయం చేసుకున్నాడు. పరిచయం ప్రేమగా మారింది. అనంతరం శారీరక వాంఛ తీర్చుకున్నాడు. విద్యార్థిని పెళ్లి చేసుకోమని అడిగితే మాయమాటలు చెప్పి కాలం వెళ్లదీస్తున్నాడు. దీంతో బాధితురాలు బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసుల విచారణ ఆలస్యం కావడంతో ఆమె పోలీస్ స్టేషన్‌లోనే ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. పోలీసులు ఆమెను ఆసుపత్రికి తరలించి ప్రాణాలు కాపాడారు. విద్యార్థినిని మోసం చేసిన కార్తీకపవన్‌పై అత్యాచారం కేసు నమోదు చేసి అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.

15 కిలోల గంజాయి పట్టివేత
నలుగురు విక్రేతల అరెస్టు

సూర్యారావుపేట (వన్‌టౌన్): ఇతర ప్రాంతాల నుంచి తెచ్చి గంజాయి విక్రయిస్తున్న నలుగురిని సూర్యారావుపేట పోలీసులు గురువారం అరెస్టు చేశారు. వారి నుంచి 15 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం సింగనగర్‌కు చెందిన మేడా సురేష్ (25), మల్లెల రాజేష్ (24), వాడా ప్రదీప్ (20) ప్రకాష్ నగర్‌కు చెందిన శ్రీపతి అయ్యప్ప (22) ఇతర ప్రాం తాల నుంచి గంజాయిని దొంగచాటుగా తెచ్చి విక్రయిస్తున్నారు. ఈ నలుగురు విజయ టాకీస్ వెనుక కూర్మయ్య బ్రిడ్జి వద్ద అనుమానాస్పదంగా సంచరిస్తుండగా సమాచారం అందుకున్న సూర్యారావుపేట సీఐ వినయ్‌మోహన్ సిబ్బందితో వెళ్లి అరెస్టు చేశారు. కాగా సురేష్, రాజేష్, ప్రదీప్‌లపై నగరంలోని పలు పోలీస్‌స్టేషన్లలో కేసులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

చెరువులో గుర్తు తెలియని మృతదేహం



ముస్తాబాద (గన్నవరం): ముస్తాబాద పేడ చెరువులో గుర్తు తెలియని మృతదేహాన్ని పోలీసులు గురువారం స్వాధీనం చేసుకున్నారు. సుమారు 40 సంవత్సరాలు వయస్సు కలిగిన వ్యక్తి చొక్కా కాలర్‌పై పాయకాపురం ఏరియాలోని సుందరయ్య నగర్‌కు చెందిన స్టిక్కర్ ఉందని ఎస్సై సుబ్రహ్మణ్యం తెలిపారు. మృతదేహాన్ని విజయవాడ ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు నమోదు చేసినట్లు మరో ఎస్సై సత్య శ్రీనివాస్ తెలిపారు. మృతుడి వివరాలు తెలియరాలేదు.



టపాసులు కాల్చి ఉత్సవాలకు వెళ్తున్న ఎన్ఎంయూ నాయకులు

కార్మికులకు అండ... ఎన్ఎంయూ జెండా

ఘనంగా గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలు ప్రారంభం

బస్టేషన్ (వన్‌టౌన్): ఏపీఎస్ ఆర్టీసీ ఉద్యోగ, కార్మికులకు ఎల్లప్పుడూ నేషనల్ మజ్దూర్ యూనియన్ (ఎన్ఎమ్‌యూ) జెండా అండగా ఉంటుందని ఆ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు చల్లా చంద్రయ్య, వై.శ్రీనివాసరావు అన్నారు. కృష్ణా రీజియన్ సెక్రటరీ రావి సుబ్బారావు ఆధ్వర్యంలో గవర్నర్‌పేట -1, 2 డిపోల వద్ద ఎన్ఎంయూ గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలు గురువారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా కార్యక్రమానికి విచ్చేసిన చల్లా చంద్రయ్య, వై.శ్రీనివాసరావు, ఎన్ఎంయు జెండాను ఆవిష్కరించి, మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్టీసీ ఉద్యోగ, కార్మికుల సమస్యల పరిష్కారానికి ఏర్పడిన ఎన్ఎంయూ 50 సంవత్సరాల్లో అనేక ఉద్యమాలు, ఆందోళన వివిధ కార్యక్రమాలు చేపట్టిందన్నారు. ఎల్లప్పుడూ ఉద్యోగ, కార్మికులకు అండగా, వారి సమస్యలను తెలుసుకుంటూ పరిష్కరించే దిశగా యూనియన్ పనిచేస్తుందన్నారు. ఉద్యోగ కార్మికుల సహాయ సహకారాలతో యూనియన్ మరింత బలోపేతం చెందిందన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మన్నే దుర్గాప్రసాద్, రాష్ట్ర నాయకులు, గవర్నర్‌పేట 1, 2 డిపోల అధ్యక్ష, కార్యదర్శులు, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వేడినీళ్ల కాలువలో పడి

గుర్తు తెలియని వృద్ధురాలి మృతి



ఇబ్రహీంపట్నం: ప్రమాదవశాత్తు వేడినీళ్ల కాలువలో పడి గుర్తు తెలియని వృద్ధురాలు గురువారం మృతి చెందింది. ఎన్టీటీపీఎస్ సుందరయ్య కట్ట ప్రాంతంలో గుర్తు తెలియని వృద్ధురాలు (60) కాలువలో పడి కాపాడాలని కేకలు వేసింది. ఇది గమనించిన ఇద్దరు యువకులు కాపాడే ప్రయత్నం చేయగా పట్టిసీమ నీటి ప్రవాహానికి కొట్టుకుపోయింది. పవిత్ర సంగమం వద్ద యువకులు బయటకు తీశారు. అయితే అప్పటికే ఆమె మృతి చెందింది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం విజయవాడ ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కారు ఢీకొని మరో వృద్ధురాలు..

తాడిగడప (పెనమలూరు): తాడిగడప వంద అడుగుల రోడ్డులో బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో వృద్ధురాలు మృతి చెందింది. పోలీసుల కథనం ప్రకారం పోరంకి లక్ష్మీపురం కాలనీకి చెందిన బత్తుల భద్రమ్మ (65) సుగాలి కాలనీలోకి వంద అడుగుల రోడ్డుపై నుంచి వెళ్తుండగా వెనుక నుంచి కారు ఢీకొంది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఆమెను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందింది. మృతురాలి కుమారుడు బత్తుల వెంకన్న ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

మినీ లెదర్ పార్క్ స్థలాన్ని ఉపయోగంలోకి తీసుకురావాలి

జి.కొండూరు: నిరుపయోగంగా ఉంటున్న మిని లెదర్‌పార్క్ స్థలాన్ని ఉపయోగంలోకి తీసుకువచ్చేలా అధికారులు చర్యలు తీసుకోవాలని వెల్లటూరు టీడీపీ గ్రామ పార్టీ అధ్యక్షుడు పచ్చిగోళ్ల రామారావు కోరారు. బుధవారం రాత్రి వెల్లటూరులో టీడీపీ గ్రామ సమావేశం తోట అంజయ్య ఇంటి ఆవరణలో నిర్వహించారు. ఈ సమావేశంలో సర్నాల లక్ష్మణరావు, తోట అంజయ్య, కారుకొండ శ్రీనివాసరావు, గంధం శ్రీనివాసరావు, ఆర్.శివయ్య, పగడాల శ్రీను, ఏ రామారావు పాల్గొన్నారు.

సినిమాలు

(మైలవరం)
సంఘమిత్ర: లై
నారాయణ : నేనే రాజు నేనే మంత్రి


రైతుకు పట్టాదారు పాస్ పుస్తకం అందిస్తున్న తహసీల్దార్

రైతుల కోసమే మీఇంటికి మీభూమి సభలు

జి.కొండూరు: రైతుల భూముల వివరాలను రైతులకు తెలియచేసేందుకు, వారి సమస్యలు పరిష్కరించేందుకే మీఇంటికి మీభూమి గ్రామ సభలను ప్రభుత్వం నిర్వహిస్తుందని తహసీల్దార్ కె.సుధారాణి అన్నారు. మండల పరిధిలోని గంగినేనిపాలెంలో గురువారం మీఇంటికి మీభూమి గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు సుమారు 32 అర్జీలను సమర్పించుకున్నారు. ఈసందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ రైతులు మీఇంటికి మీభూమి గ్రామ సభలను సద్వినియోగం చేసుకొని వారి పొలాలకు సంబంధించిన సమస్యలను సత్వరమే పరిష్కరించుకోవాలని సూచించారు. అనంతరం రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలను అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎం వెంకటేశ్వరరావు, ఆర్.ఐ షీమా, వీఆర్వో శివాజీ పాల్గొన్నారు.

దోమల నివారణకు ప్రత్యేక చర్యలు

జూపూడి(ఇబ్రహీంపట్నం): జూపూడి పంచాయతీ ఆధ్వర్యంలో గత ఐదు రోజులుగా పారిశుధ్య పనులు ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. జిల్లాలో దోమల వ్యాప్తి ఎక్కువగా ఉన్న మండలంలో ఇబ్రహీంపట్నం ఒకటి కావటంతో ఎంపీడీవో కె.శ్రీనివాసరెడ్డి ఆదేశాల మేరకు ప్రతి గ్రామ పంచాయతీలో దోమల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. దీనిలో భాగంగా జూపూడి కార్యదర్శి ఐ.వి.రామారావు నేతృత్వంలో ఫాగింగ్ పనులు చేపట్టి పూర్తి చేశారు.

పాస్టర్ కుటుంబానికి ఆర్థిక సాయం

జి.కొండూరు: మండల పరిధిలోని కందులపాడులో గురువారం కృపా గుడారం చర్చిలో మండల పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సమావేశం నిర్వహించారు. జి.కొండూరులో దైవ సేవ చేస్తున్న ఎస్.ఏసోబు గత నెలలో మృతి చెందడంతో ఆయన సతీమణి మరియమ్మకు అసోసియేషన్ తరుపున రూ.ఐదు వేల ఆర్థిక సాయాన్ని నూతన వస్త్రాలను అసోసియేషన్ కార్యదర్శి పాకలపాటి సుందరకుమార్ - విజయభానులు అందించారు. దైవ సేవ చేస్తూ మృతి చెందిన పాస్టర్ల కుటుంబాలకు అండగా ఉంటామని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల నుంచి పాస్టర్లు హాజరయ్యారు.


విద్యార్థినికి టీకా వేస్తున్న సిబ్బంది

విద్యార్థులకు ఎమ్మార్ టీకాలు

జి.కొండూరు : మండల పరిధిలోని కవులూరులో ఆదర్శ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు గురువారం వైద్య ఆరోగ్య సిబ్బంది ఎమ్మార్ టీకాలు వేశారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం మిక్కిలి భాగ్యమ్మ మాట్లాడుతూ పిల్లలకు తట్టు, పొంగు సోకకుండా ఉండేందుకు ప్రతి ఒక్క తల్లిదండ్రి విధిగా వారి పిల్లలకు ఎమ్మార్ టీకాలు వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య సిబ్బంది జీవన్, రమాదేవి ఉన్నారు.

గోదావరి జలం - పంటకు బలం

- వెలగలేరు ఎత్తిపోతల పథకం కింద మాగాణి సాగు
- మంత్రి ఉమా చొరవతో పంపింగ్ స్కీమ్‌కు మరమ్మతులు
- ఆరు గ్రామాల్లో పంటలకు పుష్కలంగా సాగునీరు


గోదావరి జలాలతో కళకళ్లాడుతున్న వెలగేలేరు హెడ్ రెగ్యులేటర్ ఎగువ భాగం

జి.కొండూరు: సేంద్రియ కర్బనం అధికంగా ఉండే గోదావరి జలాలు పంటలకు బలాన్ని ఇస్తున్నాయి. పట్టిసీమ ద్వారా వస్తున్న గోదావరి జలాలు మండలంలోని సుమారు ఆరు గ్రామాల్లోని పంటలకు ఉపయోగపడుతున్నాయి. ముఖ్యంగా వెలగలేరు, కవులూరు గ్రామాలు మాత్రం పూర్తిగా గోదావరి జలాలను వినియోగించుకోగలుగుతున్నాయి. పోలవరం కాలువను బుడమేరు వరద మళ్లింపు కాలువలో కలపడం వల్ల వెలగలేరు ఎత్తిపోతల పథకం కింద ఉన్న ఆయకట్టు రైతుల దశ తిరిగింది. గతంలో వెలగలేరు ఎత్తిపోతల పథకం కింద కేవలం మెట్టపైర్లు మాత్రమే సాగయ్యేవి. ఇప్పుడు వాటి స్థానంలో మాగాణి పైర్లు వేస్తున్నారు. గోదావరి జలాలు పుష్కలంగా లభించడంతో రైతులు మాగాణి సాగువైపు మొగ్గ చూపారు. అంతేకాక ఈపంపింగ్ స్కీమ్‌లో మరమ్మతులకు గురైన మూడు 25 హెచ్.పీ మోటార్లకు మంత్రి ఉమా చొరవతో మరమ్మతులు చేయించారు స్థానిక టీడీపీ నేతలు. ఈక్రమంలో రైతులు మాగాణి సాగును ముమ్మరం చేశారు. రెండుళ్లుగా కవులూరు, వెలగలేరు గ్రామాల్లో మాగాణికి గోదావరి నీళ్ల వాడటంతో వరి దిగుబడులు బాగా పెరిగాయి. దీంతో వెలగలేరు పంపింగ్ స్కీమ్ కింద ఆయకట్టు రైతులతో పాటు కవులూరు, వెలగలేరు గ్రామాల్లోని మాగాణి సాగు పెరిగింది. రైతులు పనుల్లో తలమునకలవుతున్నారు. ప్రస్తుతం కవులూరు, వెలగలేరు గ్రామాల్లో చెరువుల కింద వరి నాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి.


పంపింగ్ స్కీమ్ కింద నాట్లు వేస్తున్న కూలీలు

పంపింగ్ స్కీమ్‌ను బాగుచేశాం



వెలగలేరు ఎత్తిపోతల పథకం కింద మాగాణి సాగు చేసే రైతులకు ఎలాంటి సాగునీటి ఇబ్బంది తలెత్తకుండ ఉండేందుకు పంపింగ్ స్కీమ్‌ను బాగు చేయించాం. పోలవరం కాలువలో గోదావరి జలాలు పుష్కలంగా ఉండటంతో బుడమేరు హెడ్ రెగ్యులేటర్ వద్ద ఉన్న ఈపంపింగ్ స్కీమ్‌కు సాగునీరు సమృద్ధిగా అందుంతుంది.

మంచినీళ్ల రాజశేఖర్
(గ్రామ టీడీపీ అధ్యక్షుడు వెలగలేరు)

మానవ మనుగడకు మొక్కలు దోహదం


మొక్కలు నాటుతున్న సత్యనారాయణ

మైలవరం: మానవుల మనుగడకు మొక్కలు దోహదపడగలవని అగ్నిమాపక శాఖ డైరెక్టర్ జనరల్ సత్యనారాయణ అన్నారు. వనం-మనం కార్యక్రమంలో భాగంగా అందరూ మొక్కలు నాటాలంటూ స్థానిక పంచాయతీ కార్యాలయం నుంచి ఫైర్ ఆఫీస్ వరకూ సిబ్బంది, విద్యార్థులు ర్యాలీ నిర్వహిం చారు. అనంతరం అగ్నిమాపక కేంద్రంలో పెద్దఎత్తున మొక్కలు నాటారు. నాటిన మొక్కల్ని సంరక్షించాలంటూ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపకశాఖ డైరెక్టర్ జయరాం నాయక్, మైలవరం ఫైర్ ఆఫీసర్ కొండపల్లి నరేష్, ఎస్‌ఎస్‌కే పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యా సంస్థల బంద్ విజయవంతం

మైలవరం: మైలవరం డివిజన్‌లో అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థలు గురువారం బంద్ పాటించాయి. ఎస్‌ఎఫ్ఐ ఇచ్చిన బంద్ పిలుపు మేరకు కొన్ని సంస్థలు బంద్ ముందుగానే ప్రకటించి స్వచ్ఛందంగా పాఠశాలలు మూసి ఉంచారు. తెరచి ఉంచిన విద్యా సంస్థల్ని ఎస్‌ఎఫ్ఐ కార్యకర్తలు గురువారం ఉదయం నుంచి మూసివేయించారు. ఈ సందర్భంగా ఎస్‌ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం సోమేశ్వరరావు మాట్లాడుతూ, పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనలో ప్రభుత్వం శ్రద్ధ చూపడం లేదన్నారు. స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీఎంబర్స్‌మెంట్ తక్షణం ప్రభుత్వం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్యను ప్రభుత్వం నిర్వీర్యం చేస్తూ కార్పొరేట్ సంస్థలను ప్రోత్సహించడాన్ని దుయ్యబట్టారు. విద్యార్థుల సమస్యలు పరిష్కరించని పక్షంలో ఆందోళన చేయనున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో షేక్ రషీద్, ఎన్ వెంకట్, వంశీ, ఎ భరత్ కుమార్, సాయినితిన్, గౌస్, నక్షత్రబాబు పాల్గొన్నారు.


పట్టుబడిన దుకాణాదారులతో ఎక్సైజ్ సిబ్బంది

బెల్టు షాపులపై దాడి

మైలవరం: మైలవరం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో మైలవరం, జి.కొండూరు, ఇబ్రహీంపట్నం మండలాల్లోని గ్రామాల్లో బెల్టుషాపులపై ఎక్సైజ్ అధికారులు గురువారం దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో చంద్రబాబు నగర్‌లోని సయ్యద్‌వలి అహ్మద్ వద్ద నుంచి మూడు మద్యం సీసాలను, చెరువు మాధవరానికి చెందిన బాణోతు రవి వద్ద నుంచి ఆరు మద్యం సీసాలను స్వాధీన పర్చుకుని అరెస్టు చేశారు. వీరిపై కేసు నమోదు చేసినట్లు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ జి.శ్రీనివాస్ తెలిపారు.

భూ సమస్యలు పరిష్కారం

మైలవరం: ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతుసేవలో రెవెన్యూశాఖ నేపథ్యంలో భూసమస్యలు పరిష్కారానికి నోచుకుంటున్నాయని మైలవరం తహసీల్దార్ కెవి శివయ్య అన్నారు. మీ ఇంటికి మీ భూమి కార్యక్రమాన్ని గురువారం వెల్వడంలో నిర్వహించారు. ఈ దశలో రైతుల నుంచి 103 అర్జీలు అందాయన్నారు.

ఆంధ్రజ్యోతి
మైలవరం
5
విజయవాడ, శుక్రవారం 11 ఆగస్టు, 2017
మైలవరం । జి.కొండూరు । రెడ్డిగూడెం । ఇబ్రహీంపట్నం । విజయవాడ రూరల్

ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా మొక్కలు నాటాలి

కొండపల్లి ఐడీఏ(ఇబ్రహీంపట్నం): మొక్కలు నాటడం సామాజిక బాధ్యతగా పరిగణించాలని కొండపల్లి ఐలా చైర్మెన్ ఎం.వి.రామలింగేశ్వరరావు అన్నారు. వనం-మనం కార్యక్రమంలో భాగంగా లయన్స్ క్లబ్ ఆఫ్ కొండపల్లి ఇండస్ట్రీయల్ పార్క్ ఆధ్వర్యంలో గురువారం మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా రామలింగేశ్వరరావు మాట్లాడుతూ కాలుష్య నివారణకు మొక్కలు పెంచటం ఒక్కటే మార్గం అన్నారు. కార్యక్రమంలో టి.మాలకొండయ్య, విజయ్ బాబు, కార్యదర్శి ఎన్.రామసుబ్బారావు పాల్గొన్నారు.

హింసను వీడండి : పత్రీజీ


ప్రసంగిస్తున్న బ్రహ్మర్షి పత్రీజీ

మైలవరం: అందరూ హింసను విడనాడాలని బ్రహ్మర్షి పత్రీజీ అన్నారు. మైలవరం పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీ ఆధ్వర్యంలో స్థానిక చలవాది కళ్యాణ మండపంలో గురువారం జరిగిన ధ్యాన శిక్షణలో పత్రిజీ పాల్గొని జ్ఞానబోధ చేశారు. ధ్యానంతోనే మానవులంతా పరిపూర్ణ జీవితం సాగించగలరని వెల్లడించారు. ఎవరి వయసు ఎంతో అన్ని నిమిషాలు ప్రతిరోజు ధ్యానం చేసి సంపూర్ణ ఆరోగ్యవంతులుగా మారాలన్నదే నా కలగా పత్రిజీ పేర్కొన్నారు. ఆహారం కోసం జంతుజాతిని, పక్షుల్ని మత్స్య జాతిని క్రూరంగా చంపరాదన్నారు. అనాగరిక చర్యలకు స్వస్తిపలికి శాఖాహారులుగా పరిపూర్ణ జీవితం సాగించాలన్నారు. ఈ సందర్భంగా ధ్యానపరులచే భజనలు, ధ్యానం చేయించారు. ఈ సదస్సులో ధ్యాన సంపన్నులు జక్కా రాఘవరావు, జూలూరు పాపయ్య, డాక్టర్ కెవెస్ కృష్ణారెడ్డి ప్రసంగించారు. ధాన్యరత్న పిప్పళ్ళ ప్రసాద్ బృందం ఆధ్యాత్మిక సంగీతం అందించారు.

సమస్యల పరిష్కారానికి యూటీఎఫ్ కృషి

రెడ్డిగూడెం: నిజాయితీగా ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడంలో యూటీఎఫ్ ముందుండి పోరాడుతోందని జిల్లా కార్యదర్శి శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం రెడ్డిగూడెంలో యూటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అధ్యయనం, అధ్యాపనం, సామాజిక స్పృహ ఆశయాలుగా యూటీఎఫ్ పనిచేస్తోందని, మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.

మెస్ చార్జీలు పెంచాలి

ఇబ్రహీంపట్నం: ప్రభుత్వ వసతి గృహ విద్యార్థుల మెస్ చార్జీలు పెంచాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.సోమేశ్వరరావు డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలల సమస్యలు, వసతి గృహ విద్యార్థుల మెస్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మండల పరిధిలో గురువారం పాఠశాలలు బంద్ నిర్వహించారు. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల భవనాలు శిథిలావస్థకు చేరుకున్నా వాటి స్థానంలో నూతన భవన నిర్మాణాలు చేపట్టకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.


బంద్ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు



నిరసన తెలియజేస్తున్న పంచాయతీ కార్మికులు

పంచాయతీ కార్మికుల జీతాలు పెంచాలి

నున్న (విజయవాడ రూరల్) : గ్రామ పంచాయతీ కార్మికులకు జీతాలు పెంచటంతోపాటు బీమా, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని సీఐటీయూ పశ్చిమ కృష్ణా ప్రధాన కార్యదర్శి వై నరసింహారావు డిమాండు చేశారు. ప్రభుత్వం తక్షణమే జీతాలు పెంచి ఈ ఏడాది ఏప్రిల్ నుంచి అమలు చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. నున్న పంచాయతీ కార్యాలయం ఎదుట ఏపీ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో జరుగుతున్న నిరసన ఆందోళనలో రెండో రోజైన గురువారం నరసింహారావు పాల్గొన్నారు. ఆయనతోపాటుగా సీఐటీయూ మండల నాయకుడు మాతంగి ఆంజనేయులు, పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ నాయకుడు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తున్న దాసు

పరిశుభ్రతను ప్రతి ఒక్కరూ పాటించాలి

రెడ్డిగూడెం: భోజనానికి ముందు, భోజనం తరువాత ప్రతి ఒక్కరూ చేతులను శుభ్రపరచుకోవాలని దక్షిణ ఇండియా నాన్ గవర్నమెంటల్ చారిటబుల్ ట్రస్ట్ జాతీయ కార్యదర్శి బొడ్డపాటి దాసు అన్నారు. అంతర్జాతీయ గిరిజన దినోత్సవం సందర్భంగా గురువారం మండలంలోని కొత్త నాగులూరు గిరిజన తండాలో ఎంపీపీ పాఠశాల విద్యార్థులకు పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దాసు పరిశుభ్రతపై, చిన్న పిల్లల ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ సర్వీస్ సొసైటీ అధ్యక్షుడు చాట్ల విజయ్‌కుమార్, ట్రస్టు జిల్లా అధ్యక్షుడు అన్నపురెడ్డి జమలయ్య, పాల్ ఇమ్మానీయేలు, పాఠశాల హెచ్‌ఎం ఝాన్సీ, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణ లబ్ధిదారుల వివరాలు సేకరణ

గొల్లపూడి : రాయనపాడు, పైడూరుపాడు గ్రామాల్లో గురువారం పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ సభలు ఏర్పాటు చేసినట్లు పంచాయతీ కార్యదర్శి ప్రసాద్ తెలిపారు. ఈ రెండు గ్రామాల్లో ఇళ్లు లేని లబ్ధిదారుల వివరాలు సేకరించామని తెలిపారు. హౌసింగ్ ఏఈ నెహ్రూ మాట్లాడుతూ రాయనపాడులో 364 మంది ఇది వరకే సాధికారక సర్వేలో దరఖాస్తులు చేసుకున్నారని అందులో 87 మంది అనర్హులుగా తెలినట్లు తెలిపారు. పైడూరుపాడు లో 284 మంది ఇళ్లు లేని వారిగా గుర్తించామని అందులో 38 మంది అనర్హులుగా గుర్తించామన్నారు. ఈ కార్యక్రమంలో రాయనపాడు ఉపసర్పంచ్ కాటంనేని శివప్రసాద్, శీలంనేని సాంబశివరావు, గ్రామస్థులు పాల్గొన్నారు.

స్థలం కబ్జాపై పోలీసులకు ఫిర్యాదు

కొండపల్లి(ఇబ్రహీంపట్నం): కొండపల్లి గ్రామ పంచాయతీ 20 వార్డు సభ్యుడు తన ఇంటి స్థలం కబ్జా చేశాడంటూ మాజీ వార్డు సభ్యురాలు బాసిన పావని గురువారం పోలీసులకు ఫిర్యాదు చేసింది. భద్రాచలం జాతీయ రహదారి విస్తరణలో భాగంగా పావని ఇంటి స్థలంను ప్రభుత్వం తీసుకుంది.

అదే ప్రాంతంలో ఇంకా కొంత స్థలం ఉంది. దానికి ఆనుకుని ఉన్న అదే ప్రాంత వార్డు సభ్యుడు సోమయ్య ఆ స్థలంను అక్రమించుకుని దౌర్జన్యం చేస్తూ పట్టాలు కట్టి భయభ్రాంతులకు గురి చేస్తున్నట్లు పేర్కొంది. పోలీసులు చర్యలు తీసుకోని న్యాయం చేయాలని కోరింది.

పంట రుణాలను సద్వినియోగం చేసుకోవాలి


రుణాలు పంపిణీ చేస్తున్న లక్ష్మీనర్సమ్మ

రెడ్డిగూడెం: సహకార సొసైటీలద్వారా రైతులకు అందిస్తున్న పంటరుణాలను సద్వినియోగపర్చుకోవాలని శ్రీరాంపురం పీఏసీఎస్ అధ్యక్షురాలు నాదెళ్ల లక్ష్మీనర్సమ్మ అన్నారు. మండల పరిధిలోని శ్రీరాంపురం పీఏసీఎస్‌నందు గురువారం లక్ష్మీనర్సమ్మ రైతులకు ఖరీఫ్ పంటరుణాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఈ ఏడాది ఖరీఫ్ పంట రుణం రూ.60 లక్షలు లక్ష్యంకాగా మొదటి విడతగా ఇప్పటి వరకు 20మంది రైతులకు రూ.28.43 లక్షలను అందజేసినట్లు తెలిపారు. సంఘంలో 443మంది రైతులకుగాను రూ.4,26,31,450 పంట రుణాలు, 38మంది రైతులకు దీర్ఘకాలిక రుణాలు రూ.74,90,000లు పంపిణీ చేశామని, 2015-16, 2016-17 సంవత్సరాలకుగాను వందశాతం వసూళ్లు సాధించి సంఘం ముందంజలో ఉందని, రైతుల సహకారంతో ఈ ఏడాదికూడా వందశాతం వసూలు చేస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు నాదెళ్ల చెన్నకేశవరావు, సొసైటీ కార్యదర్శి దానియేలు, రైతులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మండల టీడీపీ అధ్యక్షుడు నాగేశ్వరరెడ్డి

భూ సమస్యలు పరిష్కరించుకోవాలి

రెడ్డిగూడెం: రైతులు తమ రెవెన్యూ రికార్డులలో ఉన్న తప్పులను సవరించుకోవడానికి ప్రభుత్వం మీ ఇంటికి మీ భూమి గ్రామసభలను నిర్వహిస్తోందని మండల టీడీపీ అధ్యక్షుడు ముప్పిడి నాగేశ్వరరెడ్డి అన్నారు. మండల పరిధిలోని కుదపలో రెవెన్యూ అధికారులు గురువారం మీ ఇంటికి మీ భూమి గ్రామ సభను నిర్వహించారు. ఈ సభలో తమ భూమి సమస్యల పరిష్కారం కోరుతూ 40మంది రైతులు దరఖాస్తు చేసుకున్నట్లు తహసీల్దార్ జి శివకుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామకృష్ణనాయక్ ఈవోపీఆర్డీ బాల వెంకటేశ్వరరావు, వీఆర్వోలు చెన్నారావు, పార్థసారథి, రవీంద్ర పాల్గొన్నారు.

అర్హులకు నివేశనా స్థలాలు కేటాయించాలి


వినతి పత్రం అందజేస్తున్న నేతలు

ఇబ్రహీంపట్నం: మూలపాడులో అర్హులైన ప్రతి ఇక్కరికి నివేశనాస్థలాలు కేటాయించాలని కోరుతూ సీపీఎం అనుబంధ సంఘాల నాయకులు గురువారం తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. కొద్ది రోజుల క్రితం మేరీమాత దేవాలయం సమీపంలోగల గుట్ట పోరంబోకులో 20 మంది దళిత కుటుంబాలు ఆక్రమించుకుని గుడిసెలు వేసుకుంటే కొందరు పెత్తం దారులు అధికారు ధ్వంసం చేయటంతో నిలువు నీడలేక అల్లాడిపోతున్నారని పేర్కొన్నారు. వారందిరికి నివేశనా స్థలాలు చూపించి ఇళ్ల నిర్మాణాలు చేపట్టాలని విన్నవించారు.ఈ కార్యక్రమంలో కుల వివక్షత పోరాట సమితి నాయకులు మాల్యాద్రి, నటరాజన్, సీపీఎం నాయకులు ఆలేటి విఠల్‌రావు పాల్గొన్నారు.

సంక్షేమ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి


మాట్లాడుతున్న సీతారామయ్య

కొండపల్లి(ఇబ్రహీంపట్నం): ప్రభుత్వ చేపట్టిన ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రతి కార్యకర్త ప్రజల్లోకి తీసుకువెళ్లి మద్దతు కూడగట్టాలని టీడీపీ రాష్ట్ర రైతు సంఘం ఉపాధ్యక్షుడు జంపాల సీతారామయ్య అన్నారు. టీడీపీ కొండపల్లి గ్రామ శాఖ సమావేశం గురువారం నెహ్రూ నగర్‌లో అధ్యక్షుడు చుట్టుకుదురు శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిది. ఈ సందర్భంగా సీతారామయ్య మాట్లాడుతూ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు నియోజకవర్గ అభివృద్ధి కోసం చేస్తున్న కృషిని ప్రజలకు వివరించాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. ఈ కార్యక్రమం లో కార్యదర్శి వెంకట్రావు, బాలాజీ, ఎంపీటీసీ సభ్యుడు ఎం.ఎ.హైదర్, గెత్తం కుమారి, వెంకటేశ్వరరావు, సత్యనారాయణ, సోమయ్య, భయ్యా రామోజీ, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

జి.కొండూరు: మండల కేంద్రమైన జి.కొండూరులో జరుగుతున్న అభివృద్ధి పనులతో పాటు ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పలువురు టీడీపీ నేతలు అన్నారు. గురువారం సాయంత్రం స్థానిక పార్టీ కార్యాలయంలో జి.కొండూరు గ్రామ పార్టీ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు టీడీపీ నేతలు మాట్లాడుతూ జి.కొండూరు పంచాయతీ ఆధ్వర్యంలో ఇప్పటి వరకు సుమారు రూ.1 కోటి పైగా అభివృద్ధి పనలు జరిగాయన్నారు. మెట్ట ప్రాంతానికి వరమైన చింతలపూడికి త్వరలో ముఖ్యమంత్రి చంద్రబాబు శంకుస్థాపన చేస్తారన్నారు. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు ఉయ్యూరు నరసింహారావు, కొల్లి నాగేశ్వరరావు, తాడికొండ వెంకట కృష్ణారావు, పటాపంచల నరసింహారావు, మరీదు వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ చందా చిన నాగయ్య, మరీదు నరసింహారావు, పజ్జూరు రవికుమార్, అంకెం సురేష్, పెదగమళ్ల వెంకటేశ్వరరావు, మందాడి కోటేశ్వరరావు, బాధినేని సీతారామరాజు తదితరులున్నారు.

మానవ హక్కులపై విద్యార్థులకు అవగాహన

రెడ్డిగూడెం: గురుకుల పాఠశాల విద్యార్థులకు గురువారం రెడ్డిగూడెం పోలీసులు మానవహక్కుల ఉల్లంఘన, పోలీసులపై మావోయిస్టులు చేసే అరాచకాలపై ఇంటర్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. వారికి డిబెట్ నిర్వహించారు.

రెవెన్యూ సదస్సు నేడు

మైలవరం: మీ భూమి మీ ఇంటికి కార్యక్రమం శుక్రవారం మైలవరం పంచాయతీ కార్యాలయంలో జరుగుతుందని మైలవరం తహసీల్దార్ కెవి శివయ్య తెలిపారు. ఉదయం తొమ్మిది గంటల నుంచి సాయంత్రం నాలుగు వరకు సదస్సు జరుగుతుందన్నారు.



ప్రారంభానికి సిద్ధమైన ఏపీ పోలీసు హెడ్‌క్వార్టర్స్

పోలీస్ బాస్ కార్యాలయం..

అత్యాధునికం

- పూర్తి హంగులతో రూపుదిద్దుకున్న డీజీపీ కార్యాలయం
- ఈ నెల 16న భవన సముదాయ ప్రారంభం
- భవనాన్ని పరిశీలించిన డీజీపీ నండూరి సాంబశివరావు
- ఏర్పాట్లపై పోలీసు ఉన్నతాధికారులతో సమాలోచన

మంగళగిరి: రాజధాని ప్రాంతమైన మంగళగిరి ఏపీఎస్పీ ఆరవ పటాలంలో రాష్ట్ర డీజీపీ కార్యాలయం, పోలీసు హెడ్‌క్వార్టర్స్ భవనం అధునాతన హంగులతో నిర్మాణం పూర్తిచేసుకుని ప్రారంభోత్సవానికి ముస్తాబైంది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈ నెల 16వ తేదీన ఈ భవన సముదాయాన్ని ప్రారంభించనున్నారు. రాష్ట్ర పోలీసు బాస్ నండూరి సాంబశివరావు గురువారం భవనాన్ని పరిశీలించారు. ప్రారంభోత్సవ ఏర్పాట్లపై పోలీసు ఉన్నతాధికారులతో చర్చించారు. గుంటూరు అర్బన్ ఎస్పీ విజయరావు భద్రతా పరమైన ఏర్పాట్లపై సిబ్బందికి పలు సూచనలు చేశారు.

నిరంతర పర్యవేక్షణలో..

సుమారు రూ.40 కోట్ల వ్యయంతో లక్షా పది వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఐదు ఫ్లోర్లతో ఈ భవన సముదాయాన్ని నిర్మించారు. గత ఏడాది అక్టోబరులో హోం మంత్రి నిమ్మకాయల చినరాజప్ప పోలీసు హెడ్‌క్వార్టర్స్ నిర్మాణానికి భూమిపూజ చేశారు. యుద్ధప్రాతిపదికన పనులను జరిపించి కేవలం పది నెలల్లో భవన నిర్మాణాలను పూర్తిచేయడం విశేషం. డీజీపీ నండూరి సాంబశివరావు నిరంతరం పర్యవేక్షిస్తూ నిర్మాణ పనులను దగ్గరుండి జరిపించారు. సీఐడీ విభాగానికి ప్రాధాన్యం ఇస్తూ సుమారు 40 వేల చదరపు అడుగుల నిర్మాణంలో వున్న గ్రౌండ్ ఫ్లోరు, మొదటి అంతస్తులను ఆ విభాగానికి కేటాయించారు. రెండు, మూడు అంతస్తుల్లో పీ అండ్ ఎల్, పోలీసు రిక్రూట్‌మెంట్ బోర్డు, శిక్షణాధిపతి, శాంతి భద్రతల ఏడీజీ, టెక్నికల్ సర్వీసెస్ తదితర ప్రధాన విభాగాలకు చెందిన అధికారుల కార్యాలయాలు వుంటాయి. ఐదో అంతస్తులో డీజీపీ కార్యాలయం, పేషీతోపాటు కాన్ఫరెన్సు హాలు, ఎస్పీలతో మాట్లాడేందుకు సాంకేతిక ఏర్పాట్లు చేస్తున్నారు. భవన నిర్మాణంలో సాంకేతికతకు పెద్దపీట వేశారు. కార్యాలయంలో లిఫ్టు మొదలుకుని ఏ గదిలో ప్రవేశించాలన్నా బయోమెట్రిక్ తప్పనిసరిగా వేయాల్సి వుంటుంది. సిబ్బంది కార్యాలయంలోకి ప్రవేశించాలంటే వేలిముద్ర వేస్తేనే తలుపులు తెరుచుకుంటాయి. ఆఫీసర్ల పేషీల్లో అధికారితోపాటు పేషీ సీసీకి మాత్రమే బయోమెట్రిక్ లాక్ తెరిచే అవకాశం వుంటుంది. అన్నింటి కన్నా పైఅంతస్తులో బుల్లెట్ ప్రూఫ్ అద్దాల గదిలో డీజీపీ కార్యాలయం ఏర్పాటు చేశారు. డీజీపీ పేషీకి ఎదురుగా కాన్ఫరెన్స్ హాలు వుంటుంది. కారిడార్ నుంచి డీజీపీ పేషీ వరకు చక్కటి కొటేషన్లతో పలు డిస్‌ప్లే బోర్డులు అమర్చారు. అలాగే జాతీయ రహదారి నుంచి ప్రధాన ద్వారం లోపల ఎకరం స్థలంలో పార్కింగ్‌కు ఏర్పాట్లు చేస్తున్నారు. బెటాలియన్ కమాండెంట్ కార్యాలయానికి పోలీసు హెడ్‌క్వార్టర్స్‌కు మధ్యలో పూలమొక్కలు, గడ్డితో చక్కని పార్కును తీర్చిదిద్దుతున్నారు. మొత్తంగా రాష్ట్ర డీజీపీ కార్యాలయంలో సకల సదుపాయలతో నిర్మాణం పూర్తిచేసుకుని ప్రారంభోత్సవానికి సిద్ధమైంది. ప్రస్తుతం బీటీ రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయి.



అధికారులతో మాట్లాడుతున్న డీజీపీ సాంబశివరావు




ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న అర్బన్ ఎస్పీ విజయరావు

రాజధాని రైతులకు నేడు విల్లాల కేటాయింపు

తుళ్లూరు: రాజధానికి భూములిచ్చిందుకు ప్రతిగా విల్లాలు కోరిన రైతులకు శుక్రవారం తుళ్లూరు సీఆర్‌డీయే కార్యాలయంలో విల్లా ప్లాట్లను కేటాయిస్తున్నట్లు భూవ్యవహారాల డైరెక్టర్ బీఎల్ చెన్నకేశవరావు ఓ ప్రకటనలో తెలిపారు. లాటరీ ద్వారా విల్లాల కేటాయింపు ఉంటుందని పేర్కొన్నారు. ఉదయం 11 గంటలకు తుళ్లూరు క్లస్టర్ పరిధిలోని పిచుకలపాలెం, దొండపాడు, తుళ్లూరు గ్రామాల రైతులకు 273 విల్లా ప్లాట్లను, మధ్యాహ్నం 2 గంటలకు రాయపూడి క్లస్టర్ పరిధిలో కొండమరాజుపాలెం, బోరుపాలెం, లింగాయపాలెం, వెలగపూడి, రాయపూడి గ్రామాల రైతులకు 315 విల్లా ప్లాట్లు, సాయంత్రం 4 గంటలకు వెంకటపాలెం క్లస్టర్ పరిధి లోని మందడం, కృష్ణాయపాలెం, ఉద్దండ్రాయునిపాలెం, మల్కాపురం, వెంకటపాలెం రైతులకు 390 విల్లా ప్లాట్లను లాటరీ ద్వారా కేటాయింపు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఆయా గ్రామాల రైతులందరూ పాల్గొనాలని సూచించారు.

ఎల్పీఎస్ లేఅవుట్లకు రూ.626.61 కోట్లతో టెండర్లు

ఆంధ్రజ్యోతి, అమరావతి: రాజధాని ప్రాంతంలోని జోన్-3 లో చేరి ఉన్న ఎల్పీఎస్ లేఅవుట్లను అత్యుత్తమ ప్రమాణాలతో అభివృద్ధి పరచేందుకు రూ.626.61 కోట్ల అంచనాలతో ఏపీసీఆర్డీయే టెండర్లను పిలిచింది. ఈ జోన్‌లో కొంత కొంత చేరి ఉన్న నేలపాడు, శాఖమూరు, కొండమరాజుపాలెం, రాయపూడి లేఅవుట్లను నిర్దేశిత ప్రమాణాలతో తీర్చిదిద్దేందుకు ఆసక్తి ఉన్న సంస్థలు వచ్చే నెల 22వ తేదీలోగా తమ బిడ్లను దాఖలు చేయాల్సిందిగా సీఆర్డీయే కోరింది. ఈ నిధులతో పైన పేర్కొన్న ఎల్పీఎస్ లేఅవుట్లలో అత్యాధునిక రహదారులు, మురుగుకాల్వలు, నీటి సరఫరా, ట్రీట్‌మెంట్ ప్లాంట్లు, విద్యుత్తు, ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీ, పునరుపయోగానికి ఉద్దేశించిన నీరు ఇత్యాది వాటికి సంబంధించిన వ్యవస్థలను ఏర్పాటు చేస్తారు. వీటితోపాటు అమరావతి బ్లూ- గ్రీన్ కాన్సెప్ట్ లో భాగంగా జలవనరులు, పచ్చదనం పెంపొందిస్తారు. ఎంపికైన సంస్థలు ఈ పనులను ఈపీసీ విధానంలో చేయడమే కాకుండా ఆయా మౌలిక వసతులను 7 సంవత్సరాలపాటు నిర్వహించాల్సి ఉంటుంది. కాగా.. గత 2 వారాల్లో జోన్-1, జోన్-2 ల అభివృద్ధి కోసం సీఆర్డీయే రూ.1331.11 కోట్ల అంచనా వ్యయంతో టెండర్లను ఆహ్వానించిన సంగతి విదితమే. తాజాగా.. జోన్-3తో కలిపి ఎల్పీఎస్ లేఅవుట్ల అభివృద్ధికి సీఆర్డీయే మొత్తంమీద రూ.1957.72 కోట్ల విలువైన పనులకు టెండర్లను పిలిచినట్లవుతోంది. ఇదే కోవలో.. రాజధానిలోని మిగిలిన జోన్లలో ఉన్న ఎల్పీఎస్ లేఅవుట్ల అభివృద్ధి కోసం కూడా వెంటవెంటనే టెండర్లు పిలిచేందుకు సీఆర్డీయే సిద్ధమవుతోంది.



అమరావతి కేంద్రంగా మెగా శిల్పారామం

- అరకు కేంద్రంగా కళాగ్రామం
- ప్రతి జిల్లాలో శిల్పారామాలు ఏర్పాటు
- పర్యాటక శాఖ సెక్రటరీ ముఖేష్ కుమార్ మీనా

ఆంధ్రజ్యోతి, అమరావతి: అమరావతి వేదికగా ఒక మెగా శిల్పారామం నిర్మించేందుకు సన్నాహాలు చేస్తున్నామని పర్యాటక శాఖ సెక్రటరీ ముఖేష్‌కుమార్ మీనా అన్నారు. విజయవాడలో నూతనంగా ఏర్పాటు చేసిన శిల్పారామం కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇది ఏపీ సాంస్కృతిక వైభవాన్ని ప్రతిబింబించే విధంగా ఉంటుందని తెలిపారు. అరకు కేంద్రంగా కళాగ్రామం ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. చేతి వృత్తులు, కళలు ప్రోత్సహించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని చెప్పారు. రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో పెద్ద ఎత్తున శిల్పారామాల నిర్మాణం జరుగుతుందన్నారు. సీఎం ఆకాంక్ష మేరకు ప్రస్తుతం ఆర్థిక సంవత్సరంలోనే అరకులో క్రాఫ్ట్ విలేజ్ నిర్మాణం జరగనుందన్నారు. చేతి వృత్తుల వారు తమ ఉత్పత్తులను, కళాకృతులను నేరుగా విక్రయించుకోగలిగేలా శిల్పారామం పనిచేస్తుందని తెలిపారు. ప్రతి జిల్లాలోనూ ఒక శిల్పారామం అభివృద్ధి చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని, దానికి అనుగుణంగానే ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో విశాఖ, తిరుపతి, కడప, పులివెందుల, పుట్టపర్తి, అనంతపురంలో ఆరుచోట్ల శిల్పారామాలు పని చేస్తున్నాయన్నారు. మరోవైపు విజయనగరం, గుంటూరు, కాకినాడలలో శిల్పారామాలు నిర్మాణ దశలో ఉన్నాయని చెప్పారు. శ్రీకాకుళంలో శిల్పారామానికి అవసరమయిన స్థల సేకరణ పూర్తి చేసామని, ఏలూరు, ఒంగోలు, కర్నూలులో స్థలాన్వేషణ జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీటీడీసీ ఎండీ హిమాన్షు శుక్లా, ఇతర ఉన్నతాధికారులు తదితరులుపాల్గొన్నారు.

రాజధాని రోడ్ల సాంకేతికతపై వర్క్‌షాప్

ఆంధ్రజ్యోతి, అమరావతి: రాజధాని నిర్మాణంలో భాగంగా వివిధ రకాల నేలలపై వేయాల్సిన రహదారులకు వాడాల్సిన సాంకేతిక పరిజ్ఞానం, సామగ్రిపై సీఆర్డీయే తన ఇంజినీరింగ్ విభాగాధికారులకు సంబంధిత రంగాల నిపుణులతో అవగాహన సదస్సు నిర్వహించింది. విజయవాడలోని ఆ సంస్థ ప్రధాన కార్యాలయంలో గురువారం ఈ వర్క్‌షాపు జరిగింది. టెర్రాజైం ప్రతినిధి ఆప్టిమల్ సాయిల్ స్టెబిలైజేషన్ ప్రక్రియ గురించి తెలియజేశారు. చక్కెర తయారీ ప్రక్రియలో ఉత్పత్తి అయ్యే మొలాసిస్‌తో తయారు చేసే టెర్రాజైం లిక్విడ్‌ను ఉపయోగించి, జాతీయ రహదారులు, గ్రామాలకు వెళ్లే రోడ్లు, అంతర్గత రహదారులు, పారిశ్రామిక ప్రాంతాలు ఇత్యాది ప్రదేశాల్లో రోడ్లను నిర్మించే విధానాలను ఆయన వివరించారు. స్ట్రాటావెట్ జియోసిస్టం విధానంలో హెచ్.డి.పి. పాలిథిన్‌తో తయారు చేసిన వెబ్ జియోసెల్స్‌ను జాలీల మాదిరిగా అమర్చి, వాటిపై మట్టి, కంకర, గ్రావెల్, కాంక్రీట్ లేదా ఫ్లైయాష్‌లలో ఏదో ఒక దానిని నింపి, ఆనక చదును చేస్తే రోడ్లు దృఢంగా ఉంటాయని సంబంధిత సంస్థ ప్రతినిధి తెలిపారు. ఈ సదస్సులో సీఆర్డీయే ప్రొక్యూర్‌మెంట్ విభాగం అదనపు డైరెక్టర్ టి.ఆంజనేయులు, సీఈ కె.రాజేంద్రప్రసాద్, ట్రాఫిక్ అండ్ ట్రాన్స్‌పోర్టేషన్ ప్రిన్సిపల్ ప్లానర్ ఎన్.ఆర్.అరవింద్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రిన్సిపల్ ప్లానర్ ఎన్.వి.ఆర్.కె.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



అబ్బురపడేలా అమరావతి

- అమరావతి ఘన చరిత్రకు రైతులే నాంది
- వారే భూమి ఇవ్వకపోతే ఇన్ని సంస్థలు వచ్చేవి కావు
- హెల్త్ హబ్‌గా రాజధానిని తీర్చిదిద్దుతాం..
- ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు
- బీఆర్‌ఎస్ మెడిసిటీకి శంకుస్థాపన


జ్యోతి వెలిగిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు తదితరులు


సీఎం చంద్రబాబును సత్కరిస్తున్న రాజధాని రైతులు


సీఎం చంద్రబాబును సత్కరిస్తున్న బీఆర్ శెట్టి


నృత్య కళాకారిణులతో సీఎం చంద్రబాబు, బీఆర్ శెట్టి

తుళ్ళూరు: అమరావతి రాజధాని అంతా అబ్బురపడేలా నిర్మితమవుతోందని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పునరుద్ఘాటించారు. ప్రపంచ స్థాయి రాజధానికి నిర్మాణానికి ఇక్కడి రైతులే నాంది పలికారని కొనియాడారు. తుళ్లూరు మండలం దొండపాడులో గురువారం బీఆర్‌ఎస్ మెడిసిటీకి ఆయన శంకుస్థాపన చేశారు. బీఆర్ షెట్టి మెడిసిటీ ఏర్పాటు, 13 మెడికల్ కాలేజీల రాకతో అమరావతి మెడికల్ హబ్‌గా మారుతుందన్నారు. వచ్చే విజయదశమి నాడు ప్రభుత్వ శాశ్వత్వ భవనాలు నిర్మించటానికి శంకుస్థాపన జరుగుతుందని తెలిపారు. ఇదంతా రైతులు భూములివ్వడం వల్లే సాధ్యమవుతోందని సీఎం చెప్పారు. షెట్టీ మెడికల్ సిటీ ఏర్పాటుతో 400 వైద్య సీట్లు వస్తాయన్నారు. రాజదాని అమరావతిలో ఈ నెల 16న యూరప్‌కు చెందిన ఇండో -యుకె వైద్య విశ్వవిద్యాలయానికి శంకుస్థాపన జరుగుతుందన్నారు. ఏడు నెలల్లో తాత్కాలిక సచివాలయ భవనాలను నిర్మించామన్నారు. రాజధానిలో నాలుగు వేల ఇళ్లను కడుతున్నట్లు, అందుకు రూ.2 వేల కోట్లు వెచ్చిస్తున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. మంత్రులు, ఎమ్మెల్యేల క్వార్టర్లు , అధికారుల నివాసాలు ఇందులో ఉంటాయన్నారు. రిటన్‌బుల్ ప్లాట్లలో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. రాజధాని మొదటి పౌరులు రైతులేనన్నారు. నైబర్‌వుడ్ కాన్సెప్ట్‌తో రాజధాని నిర్మాణం జరుగుతుందన్నారు. 27 టౌన్‌షిప్‌లు ఏర్పాటు కాబోతున్నాయన్నారు. ఐదు నుంచి పది నిమిషాల్లో షాపింగ్ మాల్స్, మార్కెట్లకు వెళ్లే విధంగా రోడ్లు ఉంటాయన్నారు. 9 సిటీలను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. మెట్ట ప్రాంతమైన తుళ్లూరు, నెక్కల్లు, అనంతవరంలో మరో రెండు, మూడు సంస్థలు ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నట్లు ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్ చెప్పగా.. ఆ ప్రాంతంలో మీడియా సిటీ వస్తుందని చంద్రబాబు అన్నారు.

సీఎంకు రాజధాని రైతుల సత్కారం

ముఖ్యమంత్రి చంద్రబాబును రాజధాని రైతులు గజమాలతో సత్కరించారు. చంద్రబాబు నాయుడు చేస్తున్న కృషికి తాము అండగా ఉంటామని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో రాజధాని రైతు పరిరక్షణ సమితి అధ్యక్షుడు దామినేని శ్రీనివాసరావు, సభ్యులు పరిటాల రవి, గూడూరు శంకరావు, సరిగల రాములు, బొంతా రామారావు పాల్గొన్నారు. దొండపాడు ఎంపీటీసీ మైనేని గిరిజా సోదరుడు మాజీ సర్పంచ్ నెకుదిటి సుబ్బారావు లక్ష్మీప్రన్న దంపతులు రాజధాని నిర్మాణానికి రూ.లక్ష చెక్కును అందజేశారు. ఉదయం 12గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ముఖ్యమంత్రి కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమం జరిగే ప్రాంతానికి ఆయన రోడ్డు మార్గంలో వచ్చి వెళ్లారు. సంగీత కళాశాల విద్యార్థులు నృత్యాలను ప్రదర్శించగా వారిని ముఖ్యమంత్రి అభినందించారు. ఈ కార్యక్రమంలో మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు, సీఆర్‌డీయే కమిషనర్ చెరుకూరి శ్రీధర్, కలెక్టర్ కోన శశిధర్, జేసీ కృతిక శుక్లా, ల్యాండ్స్ డైరెక్టర్ బీఎల్ చెన్నకేశవులు, మిసెస్ షెట్టీ, మంగళగిరి మున్సిపల్ ఛైర్మన్ గంజి చిరంజీవి, జెడ్పీ ఛైర్‌పర్సన్ జానీమూన్, ఎంపీపీ వడ్లమూడి పద్మలత, జడ్పీటీసీ బెజవాడ నరేంద్రబాబు, దొండపాడు ఎంపీటీసీ మైనేని గిరిజా, సర్పంచ్ శివయ్య రాజధాని రైతులు, నర్సింగ్, ఫార్మసీ విద్యార్థులు పాల్గొన్నారు.

చంద్రబాబు గ్రేట్ లీడర్



ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గ్రేట్ లీడర్. అమరావతి అభివృద్ధికి బీఆర్ శెట్టి గ్రూప్ తోడ్పాటునందిస్తుంది. కాలిఫోర్నియా యూనివర్సిటీ, నాసా వారి మెడికల్ నాలెడ్జి సహకారంతో వందెకరాల్లో మెడిసిటీ నిర్మిస్తాం. మెడి సిటీ ఏర్పాటుతో వెయ్యిమందికి ప్రత్యక్షంగా, మూడు వేల మందికి పరోక్షంగా ఉద్యోగ అవకాశాలు కలుగుతాయి. మొత్తం రూ.12 వేల కోట్ల పెట్టుబడులు పెడుతున్నాం. రూ.600 కోట్లతో వైద్య పరికరాల తయారు చేసే కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నాం. గూగుల్ తరహాలో రూ.150 కోట్లతో క్వాంటమ్ కంప్యూటర్ ప్రవేశపెడుతున్నాం. రాజధాని అమరావతిలో ఇంటర్‌నేషనల్ బిజినెస్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నాం. రూ.250 కోట్లతో నాలెడ్జి అవుట్‌సోర్సింగ్ ఎంప్లాయ్‌మెంట్(కేపీవో)ను ఏర్పాటు చేస్తున్నాం.


- బీఆర్ శెట్టి


సీఎంతో చర్చిస్తున్న శ్రీధర్


సీఎంతో ప్రత్తిపాటి మాటామంతీ


కలెక్టర్ కోనకు సత్కారం


యాంకరింగ్ చేస్తున్న మృదుల


కార్యక్రమంలో పాల్గొన్న నర్సులు

ఏపీ బ్రాండ్.. చంద్రబాబు



నవ్యాంధ్రకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఓ బ్రాండ్. జాతీయ, అంతర్జాతీయ సంస్థలను రాజధానికి తీసుకొస్తున్నారు. రాజధానిలో ఒక్కో గ్రామం ఒక్కో సిటీని తలపిస్తోంది. మెట్ట ప్రాంతమైన తుళ్లూరు, నెక్కల్లు, అనంతవరంలో మరో రెండు, మూడు సంస్థలు ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు.

- తెనాలి శ్రావణ్‌కుమార్, తాడికొండ ఎమ్మెల్యే

మరో ముందడుగు..



రాజధాని అమరావతి అభివృద్ధిలో మరో ముందడుగు పడింది. అంతర్జాతీయ ప్రమాణాలు కలిగిన వైద్య సంస్థ ఏర్పాటు కావటం మంచి పరిణామమన్నారు. జాతీయ, అంర్జాతీయ సంస్థలు అమరావతికి రావడంతో రైతుల భూములకు ధరలు పెరిగి వారికి న్యాయం జరుగుతుంది.

- అజయ్‌జైన్, ప్రిన్సిపల్ సెక్రటరీ



రాజీవ్ సద్భావన జ్యోతి యాత్రను స్వాగతిస్తున్న కాంగ్రెస్ నేతలు

నగరానికి చేరిన రాజీవ్ సద్భావన జ్యోతి యాత్ర

● ఏపీసీసీ కార్యాలయం వద్ద స్వాగతించిన కాంగ్రెస్ నేతలు

విజయవాడ సెంట్రల్ : రాజీవ్ గాంధీ సిద్ధాంతాలను ప్రతి ఒక్కరూ పాటించి ఆదర్శంగా తీసుకోవాలని కర్ణాటక రాష్ట్ర ట్రాన్స్‌పోర్టు చైర్మన్ ఎస్.ఎస్.ప్రకాశం పేర్కొన్నారు. రాజీవ్‌గాంధీ మృతి చెందిన శ్రీపెరంబదూర్ నుంచి ప్రారంభమైన రాజీవ్ సద్భావన జ్యోతి యాత్ర గురువారం ఉదయం నగరానికి చేరుకుంది. గత 26 సంవత్సరాలుగా ఈ యాత్ర సాగుతోంది. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర కార్యాలయం ఆంధ్రరత్న భవన్‌కు జ్యోతి యాత్ర చేరుకోగానే ఏపీసీసీ ప్రధాన కార్యదర్శి మీసాల రాజేశ్వరరావు, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సుంకర పద్మశ్రీ, అధికార ప్రతినిధి కొలనుకొండ శివాజీ, కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి అన్వర్ హుస్సేన్‌లు ఆహ్వానించి యాత్ర నిర్వహిస్తున్న ప్రకాశంను సన్మానించారు. ఈ సందర్భంగా ప్రకాశం మాట్లాడుతూ ఉగ్రవాదానికి వ్యతిరేకంగా యాత్ర ప్రారంభించినట్లు తెలిపారు. అన్ని జిల్లాల్లోనూ నియోజకర్గాల వారిగా యాత్ర సాగుతుందని, ఈ నెల 19న ఢిల్లీ చేరుకుంటుందని పేర్కొన్నారు. మీసాల రాజేశ్వరరావు మాట్లాడుతూ ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ప్రారంభమైన ఈ యాత్రను ప్రజలు అన్ని చోట్ల ఆదరిస్తున్నారని తెలిపారు.

ఎయిర్ ఫోర్స్ రిక్రూట్‌మెంట్ ర్యాలీకి ఏర్పాట్లు

అధికారులకు కలెక్టర్ లక్ష్మీకాంతం సూచనలు

విజయవాడ (సబ్‌కలెక్టరేట్) : భారతీయ వాయు సేనలో ఎయిర్‌మెన్, కమాండర్ ఉద్యోగ నియామకానికి సెప్టెంబర్ 8 నుంచి 13వ తేదీ వరకు నగరంలో నిర్వహించే ఎయిర్‌ఫోర్స్ రిక్రూట్‌మెంట్ ర్యాలీ నిర్వహణకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ బి.లక్ష్మీకాంతం అధికారులను ఆదేశించారు. క్యాంపు కార్యాలయంలో గురువారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ తొమ్మిదిన విశాఖ, విజయనగరం, నెల్లూరు, యానాం నుంచి వచ్చిన అభ్యర్థుల ఎంపిక, 11వ తేదీన కృష్ణ, గుంటూరు, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాల అభ్యర్థుల ఎంపిక నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో జరిగే దేహదారుఢ్య పరీక్షలకు, దండమూడి రాజగోపాలరావు ఇండోర్ స్టేడియంలో జరిగే రాత పరీక్షలకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. అభ్యర్థుల ఎంపిక సమయంలో మౌలిక వసతులు కల్పించాలని ఆదేశించారు. ఎయిర్ ఫోర్స్ వింగ్ కమాండర్ యస్వంత్ సింగ్ పంగాల్, డీసీపీ క్రాంతి రాణాటాటా, డీఆర్వో వేణుగోపాల్ రెడ్డి, ఆర్డీవో ఎస్.హరీష్, డీటీసీ మీరా ప్రసాద్, పలు శాఖల ఉన్నతాధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

గుడివాడలో జైకా బృందం

గుడివాడ టౌన్ : జపాన్‌కు చెందిన జైకా ఇంటర్నేషనల్ కో ఆర్డినేషన్ ఏజెన్సీ ప్రతినిధి, సీఆర్డీఏ ప్రతినిధులు గురువారం పట్టణంలో పర్యటించారు. వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో సీఐ ఎం.వి.దుర్గారావు జైకా ప్రతినిధులకు పట్టణ నైసర్గిక స్వరూపం గురించి వివరించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సీఆర్డీఏ పరిధిలోని మున్సిపాలిటీల్లో ఈ బృందం పర్యటించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్వీ అసోసియేట్స్ అడ్వైజర్ ఎంవి శర్మ, మేనేజర్ జగదీష్, జైకో ప్రతినిధి టెకోవిచ్ హీరో, అర్బన్ ప్లానర్ మోజెస్ తదితరులు పాల్గొన్నారు.



జైకా బృందానికి గుడివాడ మ్యాప్ చూపిస్తున్న సిఐ దుర్గారావు

కలెక్టర్ పల్లెబాట

- నెలకు రెండు కంటే ఎక్కువసార్లు అక్కడే నిద్ర
- పంచాయతీ కార్యాలయం, లేదా పాఠశాలల్లో రాత్రి బస
- ఉదయం గ్రామ ప్రజలతో సమావేశం
- సమస్యలు, సంక్షేమ కార్యక్రమాల అమలుపై అధ్యయనం
- 500 మంది మండల స్థాయి అధికారులు సైతం గ్రామాల బాట
- 50 మంది ప్రత్యేక అధికారులు ప్రతి గురువారం పల్లెనిద్ర
- ప్రతి వారం ప్రత్యేకాధికారులతో..
- పక్షం రోజులకు ఒకసారి జిల్లా అధికారులతో కలెక్టర్ సమావేశం

ఆంధ్రజ్యోతి, విజయవాడ : అనేక అంశాలలో జిల్లాను అగ్రపథాన నిలుపుతున్న కలెక్టర్ లక్ష్మీకాంతం 'పల్లెబాట'ను కూడా ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల కంటే ముందు ఉండాలన్న ఉద్దేశ్యంతో.. జిల్లా వ్యాప్తంగా ఉన్న 970 గ్రామ పంచాయతీల్లో తనతో పాటు అధికారులు కూడా పల్లె బాట పట్టడంతో పాటు, ఆయా గ్రామాలలోని అపరిష్కృత సమస్యల పరిష్కారానికి ప్రణాళికలు రూపొందిస్తున్నారు. నెలలో రెండు సార్లు కలెక్టర్లు పల్లెబాట పట్టాలని నిర్దేశించినప్పటికీ వీలైనన్ని ఎక్కువ రోజులు గ్రామాల బాట పట్టాలని కలెక్టర్ భావిస్తున్నారు. తన పర్యటనలో భాగంగా స్థానిక సమస్యలను గుర్తించటంతో పాటు, స్వల్ప వ్యవధిలోనే వాటికి పరిష్కారం చూపేలా ప్రణాళిక రూపొందించుకున్నారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలుకు సంబంధించి పెన్షన్లు, నిత్యావసరాల పంపిణీ, ఉపాధి హామీ పథకం, రెవెన్యూ సమస్యలు, ఎన్టీఆర్ ఆరోగ్య సేవ, స్వయం సహాయక సంఘాలకు లింకేజీ రుణాలు, గోరుముద్దలు, అన్న అమృత హస్తం ఇలా అన్ని పథకాల అమలు - వాటి ఫలితాల గురించి ఆయా గ్రామాల వారీగా సమీక్ష చేస్తారు. వీటితో పాటు ఆ గ్రామాలలో పాఠశాల, హాస్టల్ , హాస్పిటల్, మౌలిక సదుపాయాల కల్పన ఏ విధంగా ఉన్నదో సమీక్షిస్తారు. గ్రామస్తుల సహకారంతో అభివృద్ధి చేసుకోవాల్సిన అంశాలపై కూడా వారితో చర్చిస్తారు. ఈ నెల నుంచి తక్షణం ప్రత్యేకాధికారులను గ్రామాల బాట పట్టిస్తున్నారు.

జిల్లాలో ప్రతి మండలానికి ఒక ప్రత్యేక అధికారి ఉన్నారు. మొత్తం 50 మంది ప్రత్యేకాధికారులు ఉన్నారు. ప్రతి ప్రత్యేకాధికారి విధిగా గ్రామాలలో ఎలాగూ తిరగాల్సి ఉంటుంది. వారంలో రెండు రోజుల పాటు ఖచ్చితంగా ఎంపిక చేసుకున్న గ్రామాలలో నిద్రించాల్సి ఉంటుంది. ఆ గ్రామ ప్రజలతో సమావేశమై సమస్యలను గుర్తించాల్సి ఉంటుంది. ఈ సమస్యలన్నింటినీ నోట్ చేసుకుని నివేదికలను తయారు చేయాల్సి ఉంటుంది. ప్రత్యేకాధికారులతో ప్రతివారం కలెక్టర్ సమావేశమవుతారు. ఈ సమావేశంలో ముందుగా 50 మంది ప్రత్యేకాధికారుల చేత మాట్లాడించి సమస్యలను నోట్ చేసుకుంటారు. అప్పటికప్పుడు వాటి పరిష్కారం చేపడతారు. కొన్ని ఇతర ప్రభుత్వ రంగ సంస్థలతో సమస్యలు ఉంటే వాటిని జిల్లా స్థాయిలో నిర్వహించే సమావేశాలలో చర్చించి పరిష్కరిస్తారు. ప్రతి మండలంలో సగటున 10 మంది జిల్లా అధికారులు ఉన్నారు. జిల్లా వ్యాప్తంగా 500 మంది జిల్లా స్థాయి అధికారులున్నారు. వీరంతా విధిగా గ్రామాలకు వెళ్ళేందుకు చర్యలు చేపడుతున్నారు. ఒక్కో అధికారి రెండు గ్రామాలలో నిద్రించినా 1000 గ్రామాల బాట పట్టినట్టు అవుతుంది. జిల్లా అధికారుల ఫీడ్‌బ్యాక్‌ను తెలుసుకునేందుకు కలెక్టర్ ప్రతి పదిహేను రోజులకు ఒకసారి అధికారులతో సమావేశమవుతారు. మధ్యాహ్నం రెండు నుంచి రాత్రి 10 గంటల వరకు ఈ సమావేశం కొనసాగుతుంది. ఈ సమావేశంలో ఆయా గ్రామాల్లో గుర్తించిన సమస్యలన్నింటినీ నూటికి నూరు శాతం పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటారు.

ప్రతి గురువారం రాత్రీ బస చేయండి

అధికారులకు కలెక్టర్ సూచన



హాజరైన అధికారులు

మచిలీపట్నం-టౌన్ : జిల్లా అధికారులు వారంలో మూడు రోజులు గ్రామాల్లో పర్యటించాలని, గురువారం రాత్రి ఒక గ్రామంలో బస చేయాలని కలెక్టర్ లక్ష్మీకాంతం సూచించారు. మచిలీపట్నంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో గురువారం జరిగిన జిల్లా అధికారుల సమావేశంలో మాట్లాడుతూ, ప్రభుత్వ జీవో ప్రకారం ప్రతి జిల్లా అధికారి గ్రామాల్లోని పాఠశాలలు, అంగన్‌వాడీలు, వైద్యశాలలు, హాస్టళ్ళు, పశు వైద్యశాలలు, పంచాయతీ కార్యాలయాలు సందర్శించి ప్రభుత్వసంక్షేమ పథకాల అమలుపై ఆరా తీయాలన్నారు. ఎన్టీఆర్ గృహ నిర్మాణాలు, నీరు-ప్రగతి, ఉపాధిహామీ, ఫించన్లు, రేషన్‌షాపులు కార్యక్రమాల అమలుపై గ్రామ సభలు నిర్వహించాలన్నారు. కల్తీలను అరికట్టేందుకు స్పెషల్ డ్రైవ్‌లు చేపట్టాలన్నారు. సెప్టెంబరు ఒకటి నుంచి పలు పథకాల లబ్ధిదారులు రెండు బ్యాంకు అకౌంట్లు ప్రారంభించాలన్నారు. సెప్టెంబరు 16 నుంచి 30 వరకు లబ్ధిదారుల యూనిట్లు గ్రౌండింగ్ చేయించాలన్నారు. దాతలు, ఎన్‌ఆర్‌ఐల సహకారంతో అంగన్‌వాడీ కేంద్రాలకు భవనాలు నిర్మించాలన్నారు. ఈ కార్యక్రమంలో జేసీ-2 మార్కండేయులు, ఇన్‌చార్జి డీఆర్వో ఎం వేణుగోపాలరెడ్డి, డీఎంహెచ్‌వో టివిఎస్ఎన్ శాస్త్రి, ఆర్డీవో సాయిబాబు, జడ్పీ సీఈవో సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

దళిత క్రైస్తవులపై వివక్ష తగదు

● ఆర్‌సీఎం బిషప్ జోసఫ్ రాజారావు

లబ్బీపేట : దళిత క్రైస్తవులను ఎస్సీలుగా పరిగణించకుండా కేంద్ర ప్రభుత్వం వివక్షత చూపుతోందని ఆర్‌సీఎం బిషప్ తెలగతోటి జోసఫ్ రాజారావు అన్నారు. ఆల్ ఇండియా బ్లాక్‌డే కార్యక్రమంలో భాగంగా గురువారం బిషప్ హజరయ్య పాఠశాల నుంచి క్రైస్తవ సంఘాల ఆధ్వర్యంలో దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని కోరుతూ నిరసన ర్యాలీ నిర్వహించారు.

ఈ ర్యాలీని కతోలిక పీఠం బిషప్ తెలగతోటి జోసఫ్ రాజారావు, కృష్ణా, గోదావరి డయాసిస్ సీఎస్ఐ బిషప్ గోవాడ దైవాశీర్వాదం, కేథలిక్ డయాసిస్ ఎస్సీ, ఎస్టీ బీసీ కమిషనర్ డైరెక్టర్ ఫాదర్ పొలిమెట్ల జాక్వియ్‌లు ఈ ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజారావు మాట్లాడుతూ 1950 ఆగస్టు 10వ తేదీన వెలువడిన రాజ్యాంగ ఉత్తర్వులపై నాటి రాష్ట్రపతి సంతకం చేశారని ఆ ఉత్తర్వు పేజీ 3ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు స్పందించి దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయానికి ర్యాలీగా వెళ్లి సబ్ కలెక్టర్ హరీష్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు మత పెద్దలు పాల్గొన్నారు.



ర్యాలీలో పాల్గొన్న బిషప్ జోసఫ్ రాజారావు, గోవాడ దైవాశీర్వాదం తదితరులు

సెమీ ఫైనల్స్‌కు ఆలిండియా ఇంటర్ ఇన్‌స్టిట్యూషనల్ బ్యాడ్మింటన్ పోటీలు

లబ్బీపేట స్పోర్ట్స్ : ఫన్‌టైమ్స్ క్లబ్‌లో జరుగుతున్న ఆలిండియా ఇంటర్ ఇన్‌స్టిట్యూనల్ బ్యాడ్మింటన్ సింగిల్స్, డబుల్స్, మిక్స్‌డ్ డబుల్స్ పోటీలు గురువారం సెమీ ఫైనల్స్‌కు చేరుకున్నాయి.

పురుషుల సింగిల్స్‌లో కౌశిక్ (ఏఏఐ), భాస్కర్ చక్రవర్తి (ఆర్‌బీఐ), ప్రేమ్‌సింగ్ చౌహాన్ (ఎల్‌ఐసి), జశ్వంత్ దండు (ఏఏఐ), మహిళల సింగిల్స్‌లో వరద (ఎల్‌ఐసి), ఆకర్షి కశ్యప్ (ఏఏఐ), రసికరాజ్ (ఆర్‌బీఐ) ఉత్తేజితరావు (ఏఏఐ) సెమిఫైనల్స్‌కు చేరుకున్నారు.

రేపటి నుంచి దుర్గగుడిలో పవిత్రోత్సవాలు

● ఏర్పాట్లు పూర్తి

వన్‌టౌన్ : దుర్గామల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానంలో శనివారం నుంచి ప్రారంభం కానున్న పవిత్రోత్సవాల ఏర్పాట్లు పూర్తయినాయని ఆలయ అధికారులు తెలిపారు. 12వ తేదీ తెల్లవారు జాము మూడు గంటలకు ఆలయ శుద్ధి, అమ్మవారి ప్రధాన, ఉపాలయ మూర్తులకు స్నపనాభిషేకాలు, అలంకారము ప్రాతఃకాల అర్చన జరుగుతుందని, అనంతరం ఎనిమిది గంటలకు భక్తులకు సర్వదర్శనం ప్రారంభమవుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఆ రోజు జరిగే ఖడ్గమాల సేవ నిలుపుదల చేసినట్లు తెలియజేశారు. 13వ తేదీ ఉదయం ఐదు గంటలకు దేవతా మూర్తులకు పవిత్రదారణ జరుగుతుందని పేర్కొన్నారు. 14వ తేదీ 8.30 నుంచి 10.30 గంటల వరకు నిత్య హోమములు, మండప పూజలు ఉదయం 11 గంటలకు పూర్ణాహుతి కలశోద్వాసన కార్యక్రమములు జరుగుతాయని ఆలయ అధికారులు తెలిపారు.

● రవాణా వాహనాలకు నిలిచిన రిజిస్ట్రేషన్స్
● బాడీ బిల్డింగ్ పూర్తి చేసుకుని ఎదురుచూస్తున్న 150 వాహనాలు
● జీఎస్టీ అధికారుల నుంచి అందని ఉత్తర్వులు
● రవాణా శాఖ వివరణ కోరినా స్పందించని జీఎస్టీ అధికారులు

రిజిస్ట్రేషన్లకు..

● జీఎస్టీ ఎఫెక్ట్

నిరీక్షణ



బాడీ నిర్మాణం పూర్తి చేసుకున్న లారీలు

(ఆంధ్రజ్యోతి, విజయవాడ): జీఎస్టీ శాఖ తంటాతో బాడీ బిల్డింగ్ పూర్తి చేసుకున్న వాహనాలకు రిజిస్ట్రేషన్లు కావటం లేదు. ఒక్కటా.. రెండా... ? 150కు పైగా లారీలకు రిజిస్ట్రేషన్లు నిలిచిపోవటంతో నగరంలోని బాడీ బిల్డర్లు బావురు మంటున్నారు. వాహనాల రిజిస్ట్రేషన్స్‌కు సంబంధించి రవాణాశాఖ నిర్దిష్ట మార్గదర్శకాలను పాటిస్తోంది. బాడీ బిల్డింగ్ పూర్తి చేసుకున్న రవాణా వాహనాలకు గతంలో కమర్షియల్ ట్యాక్స్ నుంచి సర్క్యులర్ కాపీని తీసుకున్న తర్వాతే రిజిస్ట్రేషన్ చేసేది. అప్పటి కమర్షియల్ ట్యాక్స్ శాఖ నిబంధనల ప్రకారం బాడీ బిల్డింగ్‌కు అయ్యే వ్యయానికి సంబంధించిన బిల్లును పొందుపరచటంతో పాటు దీనిపై 5శాతం ట్యాక్స్ కూడా చెల్లించాల్సి ఉంటుంది. అప్పుడు కమర్షియల్ ట్యాక్స్ శాఖ రవాణా శాఖకు ఒక సర్క్యులర్‌ను పంపేది. దీని ఆధారంగా రవాణా శాఖ ఆ వాహనాలకు రిజిస్ట్రేషన్ చేసేది. కమర్షియల్ ట్యాక్సెస్ స్థానంలో ఇప్పుడు జీఎస్టీ విభాగం వచ్చింది.

జీఎస్టీ విభాగం వచ్చిన తర్వాత బాడీ బిల్డింగ్ వాహనాలకు సంబంధించి ఏ విధమైన ఉత్తర్వులు ఇవ్వటం లేదు. దీంతో రవాణా శాఖ రిజిస్ట్రేషన్లను చేయటం లేదు. ఆసియాలోనే అతి పెద్ద ఆటోనగర్‌గా పేరుపొందిన జవహర్ ఆటోనగర్ బాడీ బిల్డింగ్‌కు పెట్టింది పేరు. ప్రధానంగా రవాణా వాహనాలకు సంబంధించి బస్సులు, లారీలకు ఇక్కడ బాడీ బిల్డింగ్ జరుగుతుంది. లారీల కేటగిరిలో టిప్పర్లు, భారీ టిప్పర్లు, నేషనల్ పర్మిట్ లారీలు, ఆయిల్ ట్యాంకర్లు వంటి వాటికి బాడీ బిల్డింగ్ జరుగుతుంటుంది. పెద్ద నోట్ల రద్దు ప్రభావం ఆర్థికంగా ప్రభావం చూపించటంతో రవాణా రంగం కొంతకాలం నిస్తేజంగా మారింది. ఈ క్రమంలో వాహన కొనుగోళ్ళు కూడా మందగించాయి. ఈ సమయంలో వాహన కంపెనీల డీలర్లు తెలివిగా బాడీ బిల్డింగ్‌కు కూడా కలిపి ఇన్వాయిస్ ఇస్తుండటంతో ఫైనాన్షియర్ల నుంచి దగ్గర బాడీ బిల్డింగ్‌కు అయ్యే వ్యయం కూడా రుణ రూపంలో పొందుతున్నారు. దీంతో వాహన కొనుగోళ్ళు ఊపందుకున్నాయి. ఇలా కొనుగోలు చేసిన వాటిలో 150కు పైగా వాహన ఛాసిస్‌లు ఆటోనగర్ వచ్చాయి. రెండు నెలలుగా వాటికి బాడీ బిల్డింగ్ రూపుదిద్దుకుంటోంది. ఈ క్రమంలో బాడీ బిల్డర్లు జీఎస్టీ విభాగానికి వెళ్ళి దీనికి సంబంధించి నిర్ణీత పన్ను చెల్లించి సర్క్యులర్ ఇవ్వమని కోరటంతో ఆ శాఖ నుంచి స్పందన రావటం లేదు. పన్నులు చెల్లించుకోవటం లేదు. సర్క్యులర్ ఇవ్వటం లేదు. తీరా చూస్తే పన్నుల చెల్లింపుకు సంబంధించి జీఎస్టీకి సర్క్యులర్ రావాల్సి ఉందని బాడీ బిల్డర్లు గ్రహించి ఆ మేరకు జీఎస్టీ అధికారులపై ఒత్తిడి చేసినా ప్రయోజనం లేకుండా పోయింది. సర్క్యులర్ ఉందని జీఎస్టీ అధికారులు చెబుతున్నా.. బాడీ బిల్డర్లకు దానిని చూపించటం లేదు. దీంతో దీనికి సంబంధించి జీఎస్టీ విభాగంలో గందరగోళం అయితే నెలకొందని తెలుస్తోంది. జీఎస్టీ సర్క్యులర్ ఇవ్వకపోవటం వల్ల దాదాపుగా 150 రవాణా వాహనాలకు రిజిస్ట్రేషన్ నిలిచిపోయింది. ఇంతకు ముందు కమర్షియల్ ట్యాక్స్ పరిధిలో నిర్ణీత ఫీజులు వసూలు చేసేవారు. బాడీ బిల్డింగ్ వ్యయంలో ఇంత శాతం అని నిర్ణయించేది. ఆరు, పది టైర్ల వాహనానికి అయ్యే రూ.1,50,000 వ్యయంలో 5 శాతం, 12 టైర్ల వాహనానికి అయ్యే బాడీ బిల్డింగ్ వ్యయం రూ.1,75,000లో 5 శాతం, 14 టైర్ల వాహనానికి అయ్యే బాడీ బిల్డింగ్ వ్యయంలో రూ.2 లక్షలలో 5 శాతం చొప్పున పన్ను చెల్లించాల్సి ఉంటుంది. కమర్షియల్ ట్యాక్స్ స్థానంలో ప్రస్తుతం జీఎస్టీ వచ్చిన నేపథ్యంలో, నిర్దేశించిన ఫీజులను చెల్లించిన తర్వాతే జీఎస్టీ విభాగం సర్క్యులర్ ఇవ్వాలి. రిజిస్టర్డ్ కాని బాడీ బిల్డింగ్ కంపెనీల విషయంలో జీఎస్టీ విభాగం తాత్సారం చేయటంలో అర్థముంది. రిజిస్టర్డ్ అయిఉండి, జీఎస్టీ నెంబర్ కలిగిన బాడీ బిల్డింగ్ యూనిట్ల విషయంలో కూడా జీఎస్టీ విభాగం చేస్తున్న తాత్సారం వల్ల ఇబ్బందులు ఏర్పడుతున్నాయి.

రవాణా శాఖ ప్రయత్నం నిష్ఫలం

బాడీ బిల్డర్లు ఆందోళన చేస్తున్న నేపథ్యంలో, రవాణా శాఖ రంగంలోకి దిగింది. ఆపరేటర్ల ప్రయోజనాలను దెబ్బతీయకూడదన్న ఉద్దేశ్యంతో జిల్లా రవాణాశాఖ అధికారి (డీటీసీ) ఈ మీరా ప్రసాద్, జీఎస్టీ ఉన్నతాధికారులను సంప్రదించారు. ముందు ఎండార్స్ చేశారు. ఆ తర్వాత లేఖ రాసినట్టు సమాచారం. దీనికి కూడా జీఎస్టీ ఉన్నతాధికారుల నుంచి లేఖ రాలేదు. రవాణాశాఖ ఉన్నతాధికారి లేఖను కూడా జీఎస్టీ ఉన్నతాధికారులు బుట్టదాఖలు చేయటం కనీసం రిప్లై కూడా ఇవ్వకపోవటం చూస్తే అనేక అనుమానాలు తలెత్తుతున్నాయి.

హామీ తీసుకుని రిజిస్ట్రేషన్లు చేస్తాం..

ఈ విషయం నా దృష్టికి వచ్చింది. జీఎస్టీ డిప్యూటీ కమిషనర్‌తో దీనిపై మాట్లాడాను. ఎండార్స్ చేశాను. వారి నుంచి ఎలాంటి రిప్లై రావటం లేదు. ఆపరేటర్లను నేను ఇబ్బంది పెట్టలేను. అందుకని ఏది అయితే అది అవుతుందని ఒక నిర్ణయం తీసుకున్నాను. బాడీబిల్డర్ల నుంచి లిఖిత పూర్వకంగా లేఖలు తీసుకోవాలనుకుంటున్నాం. జీఎస్టీ పన్ను చెల్లించాలని ఆదేశాలు వస్తే... ఆ మొత్తాన్ని తాము తిరిగి చెల్లిస్తామన్న లిఖిత పూర్వక అంగీకార పత్రాన్ని తీసుకుని రిజిస్ట్రేషన్లు చేస్తాం. ఇలాంటి సమస్య ఎదుర్కొంటున్న వారు రవాణా శాఖను నేటి నుంచి సంప్రదించవచ్చు.

- ఈ మీరాప్రసాద్, రవాణా శాఖ అధికారి

బలవంతపు భూసేకరణ అన్యాయం

● సెప్టెంబర్ రెండో వారంలో రైతులతో భారీ సభలు
● రౌండ్ టేబుల్ సమావేశంలో వడ్డే శోభనాద్రీశ్వరరావు


మాట్లాడుతున్న వడ్డే శోభనాద్రీశ్వరరావు, పక్కన విజయ్‌రావు తదితరులు

ఆంధ్రజ్యోతి, విజయవాడ: ఉత్పత్తి వ్యయానికి 50 శాతం కలిపి వ్యవసాయ ఉత్పత్తులకు ధర నిర్ణయించాలని, 2013 భూసేకరణ చట్టం మేరకే భూములను తీసుకోవాలి తప్ప, బలవంత భూసేకరణ పనికిరాదని మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు డిమాండ్ చేశారు. విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో గురువారం రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేయాలని, పార్లమెంట్‌లో చర్చించకుండా స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై సంతకాలు చేయరాదన్న డిమాండ్లతో రైతు సంఘాల ప్రతినిధులు సెప్టెంబర్ మూడో వారంలో రాష్ట్రంలో భారీ సభలను నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగ వ్యతిరేక విధానాలను అమలు చేస్తున్నాయని, బలవంతంగా భూసేకరణ చేస్తున్నారని, రైతులకు పరిహారం విషయంలో, ప్రాజెక్టుల పరిధిలో పరిహారం చెల్లింపులో, పునఃస్థాపన విషయంలో ఎక్కడ చూసినా లబ్ధిదారులకు మేలు జరగడం లేదని తెలిపారు. కార్పొరేట్ శక్తులకు, బడా పారిశ్రామికవేత్తలకు భూములను కట్టబెడుతూ రైతులకు మొండిచేయి చూపిస్తున్నారని ఆరోపించారు. ఇలా పలు అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసు కువచ్చేందుకు పెద్దఎత్తున రైతులతో సభలను నిర్వహించడానికి సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు. మాజీ కేంద్రమంత్రి కేఎల్ రావు కుమారుడు విజయ్‌రావు మాట్లాడుతూ, రైతాంగానికి జరుగుతున్న అన్యాయం కళ్లకు కట్టినట్లు కనిపిస్తున్నా రైతులు సంఘటితం కావడం లేదన్నారు సీపీఎం రైతు సంఘం నాయకుడు కేశవరావు, సీపీఐ రైతు సంఘం నాయకుడు రావుల వెంకయ్యలు మాట్లా డుతూ రహదారుల విస్తరణకు తాము అడ్డుకాదని, రైతుల భూములను లాక్కునే ప్రయత్నాలకే అభ్యంతరం చెపుతున్నామని స్పష్టం చేశారు. భూ బ్యాంక్ పేరిట 15లక్షల ఎకరాలను తీసుకోవాలని చూడడం ఎంత వరకు సమంజసమో అర్థం కావడం లేదన్నారు. బీజేపీ కిసాన్ సంఘం నాయకుడు కుమారస్వామి మాట్లా డుతూ, ఢిల్లీలో ఆందోళన కాదని, ఎక్కడికక్కడ వీధుల్లోకి వచ్చి రైతులు సంఘటితంగా ఆందోళన చేయాలని పిలుపునిచ్చారు.

బీసీ కేటగిరీ సీట్లకు రెండోవిడత కౌన్సెలింగ్

ఆంధ్రజ్యోతి, విజయవాడ: విజయవాడలోని డాక్టర్ ఎన్‌టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వ విద్యాలయంలో శుక్ర, శనివారాలలో బి, సి కేటగిరి మెడికల్ సీట్లభర్తీకి రెండో విడత కౌన్సెలింగ్ జరగనున్నది. 11వ తేదీ ఉదయం 9 నుంచి 1 గంట వరకు 1 నుంచి 1200 మెరిట్ పొజిషన్‌కు, 1 గంట నుంచి 1201 నుంచి 2000 వరకు మెరిట్ పొజిషన్‌కు, 12వతేదీ ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు 2001 నుంచి 3000 వరకు, ఒంటిగంట నుంచి 3001 ఆపైన మెరిట్ పొజిషన్ వరకు కౌన్సెలింగ్ నిర్వహిస్తారు. వెబ్‌సైట్‌లో కౌన్సెలింగ్‌వివరాలను ఉంచారు. మొదటి, రెండో విడత కౌన్సెలింగ్‌లలో సీట్లు పొందిన వారికి కాలేజీలలో చేరేందుకు శుక్రవారం వరకు సమయం ఇచ్చారు.

బస్సు కొనుగోలుకు విరాళం


ఈవో ఏ.సూర్యకుమారికి చెక్కును అందజేస్తున్న కరూర్ వైశ్యాబ్యాంక్ ప్రెసిడెంట్, అధికారులు

వన్‌టౌన్ (విజయవాడ): దుర్గామల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానానికి వచ్చే భక్తుల అవసరాల నిమిత్తం దేవస్థానం బస్సును కొనుగోలు చేయటానికి కరూర్ వైశ్యాబ్యాంక్ ప్రెసిడెంట్ కె.వెంకటేశ్వరరావు, డిసియం సి.రామకృష్ణ, చీఫ్ మేనేజర్ కె.వి.సుబ్బారావు, సీనియర్ మేనేజర్ సిహెచ్ అరవింద్ గణేష్‌లు విరాళంగా ఆలయ ఈవో ఏ.సూర్యకుమారికి రూ.15,58,858 ల చెక్కును గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు వారిని ఆలయ మర్యాదలతో అమ్మవారి దర్శనం చేయించి అమ్మవారి ఆశీస్సులు అందజేశారు. అనంతరం వారికి అమ్మవారి శేషవస్త్రం, అమ్మవారి చిత్రపటం, అమ్మవారి లడ్డూప్రసాదములు బహూకరించారు.

సుజల స్రవంతి ప్రాజెక్ట్‌ను విస్మరిస్తున్న ప్రభుత్వం

● పురుషోత్తపట్నం ప్రాజెక్ట్‌తో ఉత్తరాంధ్రకు ఒరిగేదేమీ లేదు
● లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బీశెట్టి బాజ్జి

విజయవాడ: ఉత్తరాంధ్రలోని మూడు జిల్లాలకు సాగు, తాగునీరు అందించే బాబు జగ్జీవన్‌రామ్ సుజల స్రవంతి ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వం విస్మరిస్తున్నదని లోక్‌సత్తా రాష్ట్ర అధ్యక్షులు బీశెట్టి బాబ్జి ఆరోపించారు. రాష్ట్ర పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టిసీమ ప్రాజెక్ట్‌తో సాగునీరు అందించడం అభినందనీయమని, కానీ వేదికలపై పదే పదే ప్రకటిస్తున్న పురుషోత్తపట్నం ప్రాజెక్టుతో ఉత్తరాంధ్ర ప్రజలకు ఒరిగేదేమి లేదన్నారు. ఉత్తరాంధ్రలోని విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లోని సుమారు 30 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే సుజల స్రవంతి ప్రాజెక్ట్‌ను పూర్తి చేస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న సీఎం ఇప్పుడు నిర్మాణంపై ఎలాంటి ప్రకటన చేయకపోవడం ఉత్తరాంధ్ర ప్రజలను మోసం చేయడమే అవుతుందన్నారు. ఉత్తరాంధ్ర నీరు మళ్ళించేందుకు పోలవరం ఎడమ కాలువపై మూడు ఎత్తిపోతల పథకం ప్రాజెక్టు నిర్మించాల్సిన అంశంపై కూడా ఉదాసీన వైఖరిని అవలంబిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికల హామీ నెరవేర్చడంలో భాగంగా తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి సుజల స్రవంతి ప్రాజెక్టు నిర్మాణంపై స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో పార్టీ నేతలు సాంబశివరావు, సురేష్ పాల్గొన్నారు.

నేటి నుంచి కేఎల్‌యూలో జాతీయ సదస్సు

తాడేపల్లి : తాడేపల్లి మండలం వడ్డేశ్వరంలోని కేఎల్ యూనివర్సిటీలో మెకానికల్ విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం నుంచి రెండు రోజుల పాటు యాంత్రిక - 2017 పేరిట జాతీయ సాంకేతిక ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు యూనివర్సిటీ మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ శ్రీనాథ్ వెల్లడించారు. సదస్సులో భాగంగా మెకానికల్ ఇంజనీరింగ్ రంగంలో వస్తున్న అధునాతన పరిజ్ఞానం, పరిశోధనలు అనే అంశాలపై పేపర్, కోస్టల్ ప్రదర్శనలు, వినూత్న నమూనా పోటీలు ఉంటాయని ఆయన చెప్పారు. ఈ సదస్సులో దేశవ్యాప్తంగా వివిధ కళాశాల, యూనివర్సిటీల నుంచి 1500 మంది విద్యార్థులు పాల్గొంటున్నట్లు ఆయన చెప్పారు. సదస్సు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఉదయం డీజీపీ ఎన్.సాంబశివరావు, ఏపి స్కిల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ ఎండి కేవీ సత్యనారాయణ, ఇస్రో చీఫ్ సిస్టం మేనేజర్ హలెన్ బాసిల్ తదితరులు పాల్గొంటారని శ్రీనాథ్ తెలిపారు.



- ఎలక్ట్రానిక్ పరికరాలకు అతుక్కుపోతున్న చిన్నారులు
- ప్రవర్తనలో ఎన్నో మార్పులు
- చిన్న విషయాలకే ఎంతో కోపం
- తోటి పిల్లలతో నిత్యం గొడవలు
- తగ్గుతున్న వ్యాధి నిరోధకశక్తి

నిద్రకు దూరం

పిల్లల్లో పెరుగుతున్న ఆలస్య నిద్ర



టిఫిన్ చేసేటప్పుడు స్మార్ట్‌ఫోన్‌తో ఆట.. భోజనం చేసేటప్పుడు వీడియో గేమ్స్.. పాఠశాల నుంచి ఇంటికి రాగానే కంప్యూటర్‌లో ఆన్‌లైన్ గేమ్స్.. రాత్రి భోజనమయ్యాక టీవీలో షోలు.. పిల్లలున్న ప్రతి ఇంట్లో కనిపించే దృశ్యాలివి. తల్లిదండ్రులను నిత్యం వేధిస్తున్న సమస్యలూ ఇవే. 'ఈ' యుగం వేగంగా అడుగులు వేయడం మొదలయ్యాక పిల్లల్లో ఎన్నో మార్పులు కనిపిస్తున్నాయి. చాలామంది పిల్లలు గడియారంలో గంటల ముల్లు పన్నెండు దాటిన తర్వాతే నిద్రకు ఉపక్రమిస్తున్నారు. ట్యాబ్‌లు, స్మార్ట్‌ఫోన్లు, టీవీలు, కంప్యూటర్లు వారి నిద్రపై తీవ్రమైన ప్రభావాన్ని చూపిస్తున్నాయి. ఇదంతా పిల్లల మానసిక, శారీర ఎదుగులను దెబ్బ తీస్తోంది. జీవనవిధానంలో వస్తున్న మార్పులతో ప్రతి ఇంట్లోనూ రెండు, మూడు సెల్‌ఫోన్లు ఉంటున్నాయి ఇవి కాకుండా కంప్యూటర్, ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ వాడకం సాధారణమైపోయింది. పాఠశాలల నుంచి వచ్చిన వెంటనే బ్యాగ్‌ను ఓ మూలకు విసిరేసి వీటి ముందు వాలిపోతున్నారు. తల్లిదండ్రులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పలేనంతగా వాటిల్లో నిమగ్నమైపోతున్నారు.



ఆంధ్రజ్యోతి - విజయవాడ సిటీలైఫ్ : తల్లిదండ్రులిద్దరూ ఉద్యోగులైతే, ఆ పిల్లల పరిస్థితి మరీదారుణంగా ఉంటున్నది. పిల్లలు ఎక్కువసేపు మేల్కొని ఉండడం, రాత్రి 12 దాటిన తర్వాత నిద్రపోతుండడంతో ఉదయం పాఠశాలలకు సిద్ధం కాలేని పరిస్థితి. పాఠశాలకు వెళ్లడానికి ఉదయం ఆరు గంటలకే నిద్రలేవడం, తర్వాత మళ్లీ కునుకుపాట్లు పడడం పిల్లల్లో ఇప్పుడు ఎక్కువగా కనిపిస్తోంది.

నిద్రంతా 6 - 7 గంటలే

జ్ఞాపకశక్తిని కోల్పోవడం, చిన్న విషయానికే చికాకు, తోటి పిల్లలతో చిటికిమాటికి గొడవ పడడం... ఇవన్నీ ఇప్పుడు పిల్లల్లో కనిపిస్తున్న లక్షణాలు. దీనికి ప్రధాన కారణం పిల్లలకు సరిపడినంత నిద్ర లేకపోవడమే. వాస్తవానికి పాఠశాలలకు వెళ్లే చిన్నారులకు, కళాశాలలకు వెళ్లే యువకులకు రోజులో ఎనిమిది నుంచి పన్నెండు గంటల నిద్ర ఉండాలి. పెద్ద పిల్లల్లో ఎనిమిది గంటలకు తగ్గకూడదు. మారిన జీవన విధానంలో పిల్లలు ఆరు, ఏడు గంటలకు మించి నిద్రపోవడం లేదు. దీనితో పిల్లల మానసిక ప్రవర్తనలోనే ఎన్నో మార్పులు కనిపిస్తున్నాయి. వారిలో చికాకు, కోపం పెరుగుతున్నాయి. ఏకాగ్రతను కోల్పోతున్నారు. నిద్రలేమి వల్ల వ్యాధినిరోధకశక్తిని కోల్పోయి ఇన్‌ఫెక్షన్లకు లోనవుతున్నారు. రాత్రి సమయాల్లో సెల్‌ఫోన్లు, ట్యాబ్‌లు, వీడియోగేమ్స్ వంటి వాటికి అతుక్కుపోవడం వల్ల మెలటోనిన్ ఉత్పత్తి తగ్గిపోయి నిద్రాభంగం కలుగుతోంది. నిద్ర సక్రమంగా లేకపోతే గుండెజబ్బులు మధుమేహం, మతిమరుపు, రక్తపోటు వచ్చే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. పైగా టీవీలు, స్మార్ట్‌ఫోన్ల నుంచి వెలువడే బ్లూరేస్ కళ్లపై ఒత్తిడి పెంచుతాయి. వీటన్నింటి ప్రభావం వల్ల విద్యార్థులు చదువులో ప్రతిభ కనబరచలేకపోతున్నారన్నది నిపుణుల అభిప్రాయం.

ఈ జాగ్రత్తలు తీసుకుంటే...

- రాత్రి 8.30 - 9 గంటల లోపు నిద్రపోయేలా వాతావరణం ఉంటే పిల్లలు త్వరగా నిద్ర లేస్తారు.
- హోం వర్క్‌ను త్వరగా పూర్తి చేయించి 7.30 - 8 గంటల లోపు రాత్రి భోజనం చేయించాలి.
- అండ్రాయిడ్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలకు వారిని దూరంగా ఉంచాలి.
- పాఠశాల నుంచి రాగానే మంచి పోషకాలు ఉన్న అల్పాహారం పెట్టాలి. శారీరక శ్రమ కోసం కాసేపు ఆటలు ఆడుకునే విధంగా ప్రోత్సహించాలి. తర్వాత గోరు వెచ్చని నీళ్లతో స్నానం చేయించాలి.
- తేలికగ్గా జీర్ణమయ్యే పదార్థాలు రాత్రి భోజనంలో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలి.
- మసాలాలు, అధిక కొవ్వు, పంచదార ఎక్కువగా ఉండే పదార్థాలను పెట్టడం వల్ల జీర్ణం త్వరగా కాక పిల్లలు ఇబ్బంది పడతారు.
- మరీ ఉదయమే కాకుండా 8.30 - 9 గంటల తర్వాత మొదలయ్యే పాఠశాలలను ఎంపిక చేసుకుంటే హడావుడిగా పిల్లలు తయారయ్యే బాధ తప్పుతుంది.

ఇత్తడి అనగానే అందరికీ ముందుగా వెనకటి వంటింటి సామాన్లు, భారీ గంగాళాలు, గుండిగలు, డేగిశాలు.... ఇవే గుర్తుకొస్తాయి. ఏడాదికి ఒకసారైనా వాటిని చింతపండుతో రుద్ది మేలిమి బంగారం మాదిరి మెరిసిపోతున్నాయని మురిసి అటక మీదకు ఎక్కించే సంప్రదాయానికి కాలం చెల్లినా ఇత్తడి వాడకం మాత్రం నేటికీ తరిగిపోలేదు. చూడగానే బంగారమేనా అనిపిస్తుంది. కాదని తెలిసినా బంగారం మాదిరి ఉంది కదా అని ముచ్చట పడుతుంటాం. ఎందుకంటే బంగారం మెరుపంటే మనకు ఎంతో మక్కువ. అందుకే ప్రస్తుతం అంతా ఇంటిని పుత్తడి లాంటి ఇత్తడితో అలంకరించి ఆనందిస్తున్నారు. గృహాలంకరణకు వినియోగించే యాంటిక్ ఫర్నిచర్‌లో భాగంగా ఇత్తడిని వాడటం నగరంలో నానాటికీ పెరుగుతోంది. వంటింట్లో చిమ్నీలు, వార్డ్‌రోబ్ పిట్టింగ్‌లు, కట్లరీ సెట్‌లు, జగ్‌లు, ఇతరత్రా వంటింటి సామాగ్రిలోనూ ఇత్తడి హవా కొనసాగుతూనే ఉంది.

- ఆంధ్రజ్యోతి, విజయవాడ ఫీచర్స్





- గృహాలంకరణలో ఇత్తడి ట్రెండ్
- ఫర్నిచర్ మేకింగ్‌లో పెద్దపీట
- ఆధునికత సంతరించుకున్న సంప్రదాయ ఇత్తడి
- రూపం మార్చుకుని నట్టింట్లోకి వచ్చేసింది

అందంలో కంచు...

ఫర్నిచర్‌కు కొత్తందాలు

నాటి సంప్రదాయ ఇత్తడి ఆధునికతను సంతరించుకుని తలుపులు, కిటికీల నాబ్‌లు, బాత్‌రూమ్ కుళాయిల ఫిట్టింగ్‌ల్లో తళతళలాడుతోంది. బకెట్లు పాతకాలం నాటివే అయినా ఇప్పుడు బాత్‌టబ్‌లు కూడా పుత్తడి లాంటి ఇత్తడితో అలరారుతున్నాయి.

కొత్త ఫర్నిచర్ కూడా ఇత్తడితో మెరుస్తోంది. మంచాలు, సోఫాలు, కార్నర్ స్టాండ్‌లు, టీపాయిలతో పాటు టేకు, రోజ్‌వుడ్... కలప సామగ్రి మీద ఇత్తడి రేకుల్ని అతికించి కొత్తందాలను తీసుకొస్తున్నారు.

గృహాలంకరణకు నవీన సొగసులు

ఇత్తడి రేకులతో చెక్కిన కొమ్మల్నీ ఆకుల్నీ ఎంతో అందంగా చెక్కలో అమర్చి చేసే కళాత్మక తర్‌కాషి ఫర్నిచర్ వాడకం కూడా క్రమంగా పెరుగుతోంది. బాల్కనీలు, లివింగ్‌రూమ్‌ల్లో అలంకరించే మొక్కల కుండీల రూపంలోనూ అందంగా మెరుస్తోంది. నీళ్లు పోసి పూలు అలంకరించే ఇత్తడి ఉర్లిలు సైతం గృహాలంకరణకు కొత్త సొబగుల్ని తీసుకొస్తున్నాయి. క్యాండిల్ హోల్డర్లు, షాండ్లియర్లు, ఫ్లవర్‌వేజ్‌లు, టేబుల్ ల్యాంప్‌లు, అద్దాలు, ఫొటోఫ్రేములు... వంటి అలంకరణ వస్తువులల్లోనూ ఇత్తడి చక్కగా ఒదిగిపోతోంది. కళాత్మక వస్తువులకైతే లెక్కేలేదు. ధ్వనిని పుట్టించే గుణం కారణంగా హారన్‌లు, గంటలతో పాటు కార్నెట్, ట్రంపెట్... వంటి సంగీత పరికరాల తయారీలోనూ ఇత్తడిదే పైచేయి. మన పూజాగదులకూ ఇత్తడి గంటలను అలంకరించే సంప్రదాయం పెరిగింది.

పూజగదిలోనూ ఇత్తడిదే హవా

దేవీదేవతల విగ్రహాల తయారీలో ఇత్తడిని మించిన లోహం లేదనేది తెల్సిందే. అందుకే అలనాటి నుంచి నేటి వరకూ బంగారం, వెండి తరువాత విగ్రహాలను ఎక్కువగా ఇత్తడితోనే తయారుచేస్తుంటారు. దీపపు ప్రమిదలు, పెమ్మెలూ పూజకోసం వాడే పళ్లాలు, కూడా ఎక్కువగా ఇత్తడితోనే తయారుచేస్తారు.

ఇత్తడి కళాఖండాల తయారీలో మనదే అగ్రస్థానం

ఇత్తడి కళాఖండాల తయారీలో ప్రపంచంలో మనదే అగ్రస్థానం. ఉత్తరప్రదేశ్‌లోని వారణాసి, మీర్జాపూర్, మొరాదాబాద్‌లతో పాటు తెలుగు రాష్ట్రాల్లోని పెంబర్తి కూడా ఇత్తడి వస్తువులకు పేరుగాంచింది. లేపాక్షి, వరంగల్లు, రామప్ప గుడుల్లోని కళాఖండాలన్నీ ఇక్కడ తీర్చిదిద్దుకున్నవే. తిరుపతి సైతం ఇత్తడి కళాఖండాలకు పెట్టింది పేరు. దేశంలోకెల్లా ఇత్తడి కళాఖండాలు ఎగుమతి చేయడంలో మొరాదాబాద్‌ను మించింది లేదు. పర్షియా నుంచి వచ్చిన ముస్లిం కుటుంబాలు తమతో పాటు ఈ కళనీ తీసుకురావడంతోనే అక్కడ ఇత్తడి స్థిరపడిపోయింది. అందుకే దీన్ని బ్రాస్ సిటీగా పిలుస్తారు.

తడవకుండా ఉంటే మెరుపు తగ్గదు

ఇత్తడితో చేసే ఏ వస్తువులు ఏవైనా తడవకుండా ఉంటే కేవలం దుస్తులతో తుడిచినా ఎంచక్కా మెరుస్తుంటాయి. ఒకవేళ కాస్త రంగు తగ్గినట్లు అనిపిస్తే బ్రాసోతో పాలిషింగ్ చేస్తే బంగారం మాదిరి తళతళలాడతాయి. వాడుకునే వస్తువులైతే కాస్త చింతపండో నిమ్మకాయో పెట్టి రుద్దితే ఆ మెరుపే వేరు.



మెరుపుకు కారణమిదే..!

రాగి, వెండి, బంగారం.. వంటి లోహాల మాదిరిగా ఇత్తడి ముడి లోహం కాదు. నేరుగా నేలమాళిగల్లో దొరకదు. రాగి, జింక్‌ల సమ్మేళనమే ఇత్తడి. సాధారణంగా వాడే ఇత్తడిలో 70 శాతం కాపర్‌కు, 30 శాతం జింక్. ఒక శాతం టిన్ కూడా కలిపి తయారుచేస్తుంటారు. జింక్‌కు కిలుము పట్టే గుణం ఉండటం వలన వాడే వస్తువుల్ని అనుసరించి జింక్ శాతాన్ని తగ్గించడం పెంచడం చేస్తుంటారు. 75శాతం కాపర్‌కు 25 శాతం మాత్రమే జింక్ కలిపినప్పుడు వచ్చే ఇత్తడి బంగారం మాదిరి మెరుస్తుందట. అందుకే దీన్ని గిల్టు నగల్లో వాడే నకిలీ బంగారంగానూ ప్రిన్సెస్ మెటల్‌గానూ పిలుస్తుంటారు. జింక్ శాతం పెరిగే కొద్దీ ఇత్తడి నాణ్యత, ధర తగ్గుతుంటుంది. మొత్తమ్మీద ఎంత కాలమైనా చెక్కు చెదరకపోవడం ఇత్తడి ప్రత్యేకత.

పాత వాటిని కరిగించి కొత్తవి తయారుచేసుకోగలగడం ఇత్తడితో మరో సౌలభ్యం. అందుకే మరి తరాలు గడిచినా తరగని బంగారం ఇత్తడి సింగారం.









దేవుడా... ఇప్పుడెలా..!

● ఇటు గుడి, అటు జెండా చెట్టు ● మధ్యలో నిలిచిపోయిన అవుట్‌ఫాల్ డ్రెయిన్ నిర్మాణం

పాయకాపురం : కోటిన్నర నిధులతో పాయకాపురం ప్రాంతంలో చేపట్టిన అవుట్‌ఫాల్ డ్రెయిన్ నిర్మాణ పనులు తుదిదశలో ఆగిపోయాయి. శరవేగంగా పనులు మొదలు పెట్టిన అధికారులు ఆఖరికి వచ్చేసరికి ధర్మసంకటంలో పడ్డారు. డ్రెయిన్ నిర్మాణం పూర్తి చేయడం మా వల్లకాదంటూ ఇతర పనుల్లో బిజీ అయిపోయారు. కాల్వకు ఇటు వినాయకుడి గుడి, అటు జెండాచెట్టు ఉండటమే దీనికి కారణంగా తెలుస్తోంది. నూజివీడు రహదారి పక్కన ఏడాదిన్నర క్రితం వీఎంసీ కోటిన్నర నిధులతో డ్రెయిన్ నిర్మాణ పనులు మొదలుపెట్టింది. పైపులరోడ్డు నుంచి కండ్రికకాలనీ ముఖద్వారం వరకు కాల్వను నిర్మించాల్సి ఉంది. సరిగ్గా బర్మాకాలనీ వద్దకు రాగానే నిర్మాణానికి ఒకవైపు వినాయకుడి గుడి, మరోవైపు జెండాచెట్టు అడ్డం వచ్చాయి. వీటిని తొలగించాలని మొదట అధికారులు సిద్ధమయ్యారు. అయితే స్థానికుల వ్యతిరేకత, ప్రజా ప్రతినిధుల ఒత్తిడిపై ఆరు నెలల క్రితం అధికారులు ఆ పనిని విరమించుకున్నారు.

కదలని మురుగు

ప్రకాష్‌నగర్, ఎల్‌బీఎస్‌నగర్, సుందరయ్యనగర్ తదితర ప్రాంతాల నుంచి అంతర్గత కాలువల్లో వచ్చే మురుగునీరు ప్రధాన అవుట్‌ఫాల్ డ్రెయిన్‌లో కలుస్తుంది. ఈ మురుగు మొత్తం ప్రస్తుతం పనులు నిలిచిపోయిన కాలువ ద్వారా కండ్రికకాలనీ పంపింగ్ స్టేషన్ వద్దకు చేరాల్సి ఉంది. అయితే మధ్యలో పనులు ఆగిపోవడంతో ఎక్కడికక్కడ మురుగు ఆగిపోయి కదలని పరిస్థితులు తలెత్తాయి. కోటిన్నరతో పనులు చేపట్టినా ప్రయోజనం లేకుండా పోతోందనిస్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



బర్మాకాలనీ వినాయకుడి గుడివద్ద నిలిచిపోయిన డ్రెయిన్ నిర్మాణం



అదే ప్రాంతంలో డ్రెయిన్‌కు అడ్డంకిగా మారిన జెండాచెట్టు

తొలగింపా... ప్రత్యామ్నాయమా..

ఆక్రమణలను తొలగించాలా లేక వారికి ప్రత్యామ్నాయం చూపించాలా అనే దానిపై అధికారులు ఆలోచనలో పడినట్లు సమాచారం. అయితే అభివృద్ధికి తాము అడ్డంకాదని ఆలయకమిటీ సభ్యులు, జెండాచెట్టు నిర్వాహకులు అధికారులు వద్ద చెప్పేశారు.

తమకు ప్రత్యామ్నాయ స్థలం చూపిస్తే అక్కడకు వెళ్తామని చెప్పడంతో అధికారులు ఆలోచనలో పడ్డారు.

ఆక్రమణలు తొలగించిన వెంటనే నిర్మాణాన్ని పూర్తి చేస్తాం

దీనిపై గతంలో టౌనింగ్ ప్లానింగ్ అధికారులకు చెప్పాం. వీటి నిర్వాహకులకు నోటీసులు ఇచ్చాం. ఈ ఆక్రమణలను తొలగించిన వెంటనే నిర్మాణాన్ని పూర్తి చేస్తాం.

-రామారావు, ఏఈ, వీఎంసీ

త్వరగా పరిష్కరించాలి

ప్రజాప్రతినిధులు, అధికారుల చొరవతో సమస్యను పరిష్కరించాలని పలువురు కోరుతున్నారు. సాధారణ కాల్వలు అయితే సరేగానీ అవుట్‌ఫాల్ డ్రెయిన్ నిర్మాణం నిలిపివేస్తే ఎలా అంటూ ప్రశ్నిస్తున్నారు. త్వరగా ఏదోఒక నిర్ణయం తీసుకుని పనులు పూర్తి చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

పంద్రాగస్టుకు వీఎంసీలో సాంస్కృతిక కార్యక్రమాలు

● విభాగాధికారులకు అవార్డులు అందించేందుకు సన్నాహాలు

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

ఆగస్టు 15ను పురస్కరించుకుని కార్పొరేషన్‌లో పలు కార్యక్రమాలను నిర్వహించనున్నారు. నగర కమిషనర్ జె.నివాస్ ఆదేశాల మేరకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. తొమ్మిది మునిసిపల్ హైస్కూల్స్ నుంచి 160 మంది విద్యార్థులతో పలు కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నారు. మేయర్ కోనేరు శ్రీధర్, కమిషనర్ జె.నివాస్ పతాకావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం ఆ కార్యక్రమాలను నిర్వహిస్తారు. కూచిపూడి నృత్యాలతోపాటు సినీ గీత నృత్యాలు, ఆర్మీ, నేవీ, ఎయిర్‌వింగ్ విద్యార్థులతో పరేడ్ నిర్వహిస్తారు. వాటితో పాటు ఆగస్టు 15ను పురస్కరించుకుని కార్పొరేషన్ అధికారుల పనితీరును గుర్తిస్తూ పలు అవార్డులను అందించేందుకు కమిషనర్ కార్యాచరణ చేస్తున్నారు. ఇప్పటికే వీఎంసీలోని పలు విభాగాల నుంచి అధికారులు, సిబ్బందుల పేర్లను అధికారులు సేకరించగా మరికొన్ని తీసుకోవాల్సి ఉంది. అనంతరం జాబితాను పరిశీలించి కమిషనర్ అవార్డులను ప్రదానం చేస్తారు.



మాట్లాడుతున్న కలెక్టర్ లక్ష్మీకాంతం

బాల కార్మిక రహిత జిల్లాగా కృష్ణా

అధికారులకు సూచించిన కలెక్టర్ లక్ష్మీకాంతం

విజయవాడ(సబ్‌కలెక్టరేట్): జిల్లా వ్యాప్తంగా బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనే లక్ష్యంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ బి.లక్ష్మీకాంతం సంబంధిత అధికారులను ఆదేశించారు. క్యాంపు కార్యాలయంలో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనపై కమిటీ సభ్యులతో గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హోటల్స్, మద్యం దుకాణాలు, క్వారీ రంగాల్లో బాల కార్మికులు పని చేస్తున్నట్లు సమాచారం వస్తే దాడులు చేయాలని తెలిపారు. బాల కార్మికులను ఎన్‌సీఎల్‌పీ ప్రత్యేక శిక్షణా కేంద్రాలకు తరలించాలన్నారు.

జిల్లాలో 17 ప్రత్యేక శిక్షణా కేంద్రాలు ఉండగా 651 మంది పిల్లలు చదువుకుంటున్నట్లు చెప్పారు. ఈ నెల 23లోగా బాల కార్మికులు పని చేస్తున్న కేంద్రాలను గుర్తించి దాడులు చేసి జిల్లాను బాలకార్మిక రహిత జిల్లాగా చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో ఎన్‌సీఎల్‌పీ పీడీ ఆంజనేయరెడ్డి, పీడీడీ ఆర్‌డీఏ చంద్రశేఖర్ రాజు, సంబదిత అధికారులు పాల్గొన్నారు.

విపత్తు నివారణలో 'ప్రైవేటు' భాగస్వామ్యం అవసరం

నగర కమిషనర్ జె.నివాస్



మాట్లాడుతున్న నగర కమిషనర్ జె. నివాస్

కార్పొరేషన్: నగరంలో ప్రకృతి విపత్తులు జరుగుతూ ప్రాణనష్టం, ఆస్తినష్టం కలుగుతున్నాయని, విపత్తు నివారణలో కార్పొరేట్, ఇండస్ట్రీస్, ప్రైవేట్ సంస్థల భాగస్వామ్యం చాలా అవసరమని నగర కమిషనర్ జె.నివాస్ అన్నారు. విపత్తు నివారణలో భాగంగా గురువారం నగర కమిషనర్ జె.నివాస్ అధ్యక్షతన డివి మానర్ హోటల్లో కార్పొరేట్, ఇండస్ట్రీస్, ప్రైవేటు సంస్థల ప్రతినిధులతో సదస్సు జరిగింది. ఈ సందర్భంలో ఆయన మాట్లాడుతూ సదస్సు ముఖ్య ఉద్దేశ్యం కార్పొరేట్, ఇండస్ట్రీస్, ప్రైవేటు ప్రతినిధులకు విపత్తులపై అవగాహన కల్పించటం, నగర విపత్తుల నిర్వహణలో నగరపాలక సంస్థతో కలిసి భాగస్వామ్య అంశాలపై చర్చించారు. వరదలు, హూద్ హూద్ సైక్లోన్ సమయంలో ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలకు జరిగిన నష్టాన్ని ఈ సందర్భంలో ప్రొజెక్టర్‌పై వివరించారు. ఈ సందర్భంగా నగరపాలకసంస్థ అదనపు కమిషనర్ (ప్రాజెక్ట్స్) కె.నరసింహమూర్తి మాట్లాడుతూ నగరంలో పొంచి ఉన్న విపత్తులు, యుఎన్‌డీపీ ప్రాజెక్ట్ అమలు తీరు తెన్నులను వివరించారు. ప్రైవేటు భాగస్వామ్యంతో విపత్తుల నివారణ, నిర్వహణ చాలా అవసరమని చెప్పారు. ఇలాంటి సదస్సులలో జరిగే చర్చలు, నగర విపత్తు నిర్వహణకు చాలా ఉపయోగపడుతుందన్నారు. ఈ సదస్సులో యుఎన్‌డీపీ సంస్థ ప్రతినిధులు జి. పద్మనాభన్, బియాని మాట్లాడగా డిస్ట్రిక్ ఫైర్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి, ఫైర్ ఆఫీసర్ నీరంజన్ రెడ్డి, ప్రైవేటు సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.



థాయ్‌లాండ్‌లోని చియాంగ్ మాయ్ పట్టణానికి సమీపంలో ఉన్న అడవుల్లో ఓ ఏనుగుల సంరక్షణ కేంద్రం ఉంది. దాని పేరు 'మేసా ఎలిఫెంట్ క్యాంప్'. అక్కడ చూస్తే.. ఓ వైపు ఏనుగులు.. ఫుట్‌బాల్‌తో బిజీగా ఆడుకుంటుంటాయి. ఇంకో వైపు గొప్ప కళాకారులకి మల్లే.. కాన్వాస్‌పై అందంగా బొమ్మలేస్తుంటాయి. మరోవైపు సందర్శకులను అంబారీపై కూర్చొపెట్టుకుని అరణ్య సోయగాల్ని చూపిస్తుంటాయి. జలకాలాడుతూ ఆనందించేవి కొన్నయితే.. భారీ దుంగలు మోస్తూ శ్రమించేవి ఇంకొన్ని.

ఎలిఫెంటాస్టిక్ ఆర్ట్

థాయ్‌లాండ్‌కు, ఏనుగులకు మధ్య ఎన్నో ఏళ్ల అనుబంధం! అందుకే థాయ్‌లాండ్ వాసులకు ఏనుగులంటే అమితమైన ప్రేమ. థాయ్‌లాండ్‌లో ఏనుగుల సంఖ్య కూడా ఎక్కువే. వాటి సంరక్షణ కోసం చియాంగ్ మాయ్‌లో 'మేసా ఎలిఫెంట్ క్యాంప్' అనే ఓ సంరక్షణ కేంద్రం ఉంది. అందులో ఏనుగుల బాగోగులు చూడటంతో పాటు, వాటికి రకరకాల విద్యలు నేర్పిస్తారు. మేసా క్యాంప్‌లోని ఏనుగులు ఫుట్‌బాల్ ఆడతాయి, రన్నింగ్ రేసులో పాల్గొంటాయి. ముఖ్యంగా అందంగా బొమ్మలేస్తాయి. సందర్శకులను ప్రేమతో ఆశీర్వదిస్తాయి.



ఒకప్పటితో పోల్చితే థాయ్‌లాండ్‌లో ఏనుగులు సంఖ్య చాలా తగ్గిపోయింది. వాటి సంఖ్యను పెంచాలనే ఉద్దేశంతోనే 'మేసా ఎలిఫెంట్ క్యాంప్' ప్రారంభమైంది. అంతేకాదు వయసు అయిపోయిన, గాయపడిన ఏనుగులకు రక్షణ కల్పించాలన్నది కూడా ఈ క్యాంప్ ఉద్దేశం. ఎన్నో స్వచ్ఛంద సంస్థలు ఈ సంరక్షణ కేంద్రానికి తమ వంతు సాయాన్ని అందిస్తున్నాయి. 'చూచార్ట్ కల్మపిజిత్' అనే పర్యావరణవేత్త 'మేసా ఎలిఫెంట్ క్యాంప్'ను స్థాపించాడు.



'మావటి' కోర్సు

సింహాలను కూడా భయపెట్టే ఏనుగులను.. చిన్న చిన్న సైగలతోనే కంట్రోల్ చేయడమంటే మాటలా? అది 'మావటి'కి మాత్రమే సాధ్యం. ఏనుగులను ఎలా అదుపులో పెట్టుకోవాలి? ఏనుగులకు ఏ వేళల్లో ఆహారం తినిపించాలి? ఎంత వరకు తినిపించాలి? వాటితో ఎలా కమ్యూనికేట్ కావాలి? ఏనుగులను ఎలా చూసుకోవాలి? మొదలైన ఎన్నో అంశాలు తెలుసుకోవాలంటే 'మేసా క్యాంప్'లో నేర్పించే 'బేసిక్ మాహౌట్ కోర్సు'లో చేరాల్సిందే.

- మేసా క్యాంప్‌లో ఉండే దాదాపు ఓ పది ఏనుగులు బొమ్మలు వేయడంలో మంచి పట్టు సాధించాయి. కాన్వాసులపై అవి చకచకా బొమ్మలు గీసేస్తుంటాయ్.
- కళాకారులు వాటికి బొమ్మలు వేయడంతో శిక్షణ ఇస్తారు. వారి సూచనల ఆధారంగా కాన్వాసులపై అందమైన బొమ్మలు వేస్తుంటాయి. కొన్ని ఏనుగులు రంగుల్ని తొండంలో నింపుకుని కాన్వాస్‌పై చిమ్మేస్తాయి. అంతే ఓ 'ఆర్ట్' రెడీ అయిపోతుంది.
- అవి వేసిన చిత్రాలు దాదాపు 17 వేలు మొదలుకొని లక్ష రూపాయల వరకు ధర పలుకుతున్నాయి.
- ఏనుగులు వేసిన చిత్రాలతో అక్కడ 'ద ఎలిఫెంట్ ఆర్ట్ గ్యాలరీ'ని ఏర్పాటు చేశారు. దేశ, విదేశీ సందర్శకులను ఇవి ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. సందర్శకులు వారికి నచ్చిన పెయింటింగ్‌లు వీటితో వేయించుకునే సదుపాయం కూడా ఉంది.
- పెయింటింగ్స్ అమ్మగా వచ్చిన డబ్బులను, ఏనుగుల సంరక్షణ కోసమే వినియోగిస్తారు.
- ప్రకృతి సిద్ధమైన రంగులను ఉపయోగిస్తారు.
- ఏనుగులకు సౌకర్యవంతంగా ఉండే బ్రష్‌లను ప్రత్యేకంగా తయారు చేశారు.
- తొమ్మిది సంవత్సరాల క్రితం చైనాకు చెందిన కళాకారుడు మొదటగా వీటికి శిక్షణ ఇచ్చారు.

జంతర్‌మంతర్

1. శఆయం ▶ ....
2. రుబవు ▶ ....
3. రువుత ▶ ....

జంబ్లింగ్ వర్డ్స్

1.BWLO ▶ ....
2. HROE ▶ ....
3. SWET ▶ ....

రంగులు వేయండి



మీకు తెలుసా?

ప్రపంచవ్యాప్తంగా ఎవరి ఫేస్‌బుక్ అకౌంట్ అయినా బ్లాక్ చేయచ్చు... కానీ మార్క్ జుకర్ బర్గ్ ఖాతా మాత్రం ఎవరూ బ్లాక్ చేయలేరు. కావాలంటే ప్రయత్నించి చూడండి.




ఔనా!

మన కనురెప్పలు కంటిగుడ్డుపై సులువుగా కదలాడేందుకు రోజూ కనీసం 5 నుంచి 10 ఔన్సుల ప్రత్యేకమైన ద్రవం ఉత్పత్తి అవుతుంది.



దారి కనుక్కోండి



పదాలు గుర్తించండి



Peter Pan
Captain Hook
Never Land
Shadow
Fairy
Tinkerbell
Flying
Magic

L	Y	N	Y	L	G	H	R	T	V	Z
J	U	U	K	Q	N	Q	T	I	P	Z
C	W	V	O	W	I	H	D	N	J	R
K	A	O	F	A	Y	H	J	K	H	Z
X	W	P	D	Q	L	N	U	E	Y	O
W	A	W	T	A	F	J	Y	R	V	L
C	U	D	K	A	H	R	T	B	N	M
J	D	M	O	J	I	S	Q	E	R	D
S	T	E	M	A	G	N	V	L	M	D
H	V	W	F	V	X	E	H	L	I	W
M	A	G	I	C	R	T	U	O	X	M
A	Q	N	K	L	D	D	U	M	O	Q
O	U	N	A	P	R	E	T	E	P	K
V	N	N	E	O	B	K	C	M	P	G
L	D	A	M	H	O	X	F	E	T	E

చుక్కలు కలపండి



నవ్వుల్ నవ్వుల్



యాచకుడు : అమ్మా! కాస్త అన్నం ఉంటే పెట్టండి తల్లీ!
అక్షిత : వంట పూర్తి కాలేదు. తరువాత రా!
యాచకుడు : తల్లీ! నా మొబైల్ నెంబర్ నోట్ చేసుకో! వంట పూర్తి కాగానే ఒక్క మిస్డ్ కాల్ ఇవ్వమ్మా! క్షణాల్లో వచ్చేస్తాను.
అక్షిత : !!!!!!!!!!!!!!

జవాబులు

జంతర్‌మంతర్ : 1. ఆశయం 2. బరువు 3. తరువు
జంబ్లింగ్ వర్డ్స్ : 1. BLOW 2. HERO 3. WEST




బూస్టర్ ప్రాంతంలో మెరక చేయకముందు, మెరక చేసిన తరువాత




పైపుల డమ్మీలు, ట్యాంకుల మూతలు, పైపుల మీద నెట్‌లు రెడీ చేస్తున్న సిబ్బంది

అధికారులు భేష్

- జక్కంపూడివాసుల ప్రశంసలు
- నాలుగు రోజులుగా పనుల పర్యవేక్షణలో బిజీ
- వరుస కథనాలతో కదిలిన యంత్రాంగం

చిట్టినగర్: 'అధికారులంటే వీళ్లే, సమస్య వస్తే.. ఏదో వచ్చామా! అధికారులకు ఆదేశాలిచ్చామా! వెళ్లామా! అన్నట్లు కాకుండా నాలుగు రోజులుగా కాలనీ నుంచి జ్వరాలను, మలేరియాను పారదోలడమే పనిగా పెట్టుకుని పనిచేస్తున్నారు. నిజంగా భేష్.. పత్రికలు పనిచేసి చూపిస్తే అధికార యంత్రాంగాల పనితీరు ఎలా ఉంటుందో ఆంధ్రజ్యోతి మరోసారి రుజువు చేసింది. జ్వరాలపై యుద్ధం చేసి అధికారుల్ని నిజంగా పరుగులు పెట్టించారు.' అంటూ జక్కంపూడి వాసులు కాలనీలో జరుగుతున్న పనితీరుకు ఫుల్ ఖుష్ అవుతున్నారు. కలెక్టర్ బి.లక్ష్మీకాంతం, నగర కమిషనర్ జె.నివాస్ పనితీరు పట్ల ప్రశంసలు కురిపిస్తున్నారు. ప్రతిరోజూ కాలనీలో తిరుగుతూ అధికారులను అప్రమత్తం చేస్తున్నారంటూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా యంత్రాంగాన్ని పరుగులు పెట్టించి జ్వరాలను రూపుమాపడంలో కీలక పాత్ర పోషించిన 'ఆంధ్రజ్యోతి'ని కాలనీ వాసులు ప్రశంసిస్తున్నారు. ముఖ్యంగా కాలనీ మహిళలు తమ పిల్లల ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టినందుకు కృతజ్ఞతలు చెబుతున్నారు.



మంచినీటిని పరిశీలిస్తున్న నగర కమిషనర్ నివాస్

పత్రికలో వచ్చిన వరుస కథనాలతో జిల్లా యంత్రాంగం కదిలి వచ్చిందని సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

ఇక మురుగు కష్టాలు తొలగినట్లే...!

జక్కంపూడి హౌసింగ్ కాలనీలో మురుగు సమస్య లేకుండా నగరపాలక సంస్థ చర్యలు చేపట్టింది. బ్లాక్‌ల మధ్య చెత్త, వ్యర్థాలను తొలగించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. వాటర్ పైపులైన్ లీకులను గుర్తించి వాటికి మరమ్మతులు చేస్తున్నారు. ఫలితంగా కాలనీలోని 50 శాతం మురుగు సమస్య పరిష్కారం అయినట్లేనని స్థానికులు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు.

మరమ్మతులకు యాక్షన్ ప్లాన్..

కాలనీలో ప్రతి బ్లాక్‌లో సమస్యలు తెలుసుకొని వెంటనే వాటిని పరిష్కరించేలా నగర కమిషనర్ సుమారు 20 మంది ఏఈలు, నలుగురు డీఈలు, నలుగురు ఈఈలతో యాక్షన్ ప్లాన్ సిద్ధం చేశారు. 20 బృందాలను ఏర్పాటు చేసి ఒక్కొక్కరికి సుమారు 20 బ్లాక్‌లు అప్పగించి సమస్యలను పూర్తి స్థాయిలో పరిష్కరించేలా రంగం సిద్ధం చేశారు. బృంద సభ్యులు గురువారం నుంచి పనులను ప్రారంభించారు.

ప్రజల వద్దకే వైద్య పరీక్షలు

కలెక్టర్ బి.లక్ష్మీకాంతం ఆదేశాల మేరకు కదలిన జిల్లా వైద్యా శాఖ అధికారులు కాలనీలోని ప్రతీ బ్లాక్‌లో జ్వరబాధితులను గుర్తించిపరీక్షలు చేయడంతోపాటు జ్వరాలపై అవగాహన కల్పిస్తున్నారు. ఇద్దరిద్దరు చొప్పున ఏర్పడ్డ 50 బృందాలు కాలనీ వాసులకు వైద్య పరీక్షలు అందిస్తున్నాయి.

కాలనీలో యాంటీలార్వా ఆపరేషన్లు

కాలనీలో ప్రతి బ్లాక్‌లో పైరత్రం స్ప్రేయింగ్‌తోపాటు, కాలనీ చుట్టు పక్కల మురుగునిల్వ ఉన్న ప్రాంతాల్లో ఆయిల్ బాల్స్ వేస్తున్నారు. బ్లాక్‌పై ఉన్న ప్రధాన వాటర్ ట్యాంకుల్లో ఎబెట్ మందు చల్లి దోమల నివారణకు ఉపక్రమిస్తున్నారు. పలు ప్రదేశాలను ఎర్రమట్టితో మెరక వేయించి చదును చేయిస్తున్నారు. అలాగే బ్లాకులకు నలువైపులా నీరు నిల్వ లేకుండా స్థలాలను చదును చేస్తున్నారు.



ఇంజనీరింగ్ అధికారులతో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న నగర కమిషనర్ జె.నివాస్

విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే చర్యలు

నగర కమిషనర్ జె.నివాస్

చిట్టినగర్: విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని నగర కమిషనర్ జె.నివాస్ ప్రజారోగ్య విభాగాధి కారులను హెచ్చరించారు. విధుల్లో అలసత్వం వహించిన శానిటరీ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వరరావుకు మోమో జారీ చేయాలని సంబంధిత ప్రజారోగ్య విభాగాధికారులను ఆదేశించారు. గురువారం జక్కంపూడి హౌసింగ్ కాలనీలో జరుగుతున్న పారిశుధ్య పనులను కమిషనర్ ఇంజనీరింగ్, ప్రజారోగ్య విభాగాధికారులతో కలిసి పరిశీలించారు. తొలుత కాలనీ కమ్యూనిటీ హాలులో మూడు సర్కిల్స్‌కు చెందిన ఇంజనీరింగ్ విభాగాధికారులతో సమావేశంనిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులను కాలనీ స్థితిగతులు, ఎంతమంది జ్వరబాధితులు ఉన్నారు, ఆయా ప్రాంతాల్లో ఏఏ చర్యలు చేపట్టింది అధికారులను అడిగి తెలుసుకున్నారు. కాలనీలో సాధారణ పరిస్థితులు నెలకొనే వరకు మెరుగైన పారిశుధ్య నిర్వహణ విధానాన్ని అమలు చేయాలన్నారు. ఇంజనీరింగ్ విభాగాధికారులు 14 టీమ్‌లుగా మొత్తం 246 బ్లాక్‌ల్లో వర్షంనీరు, పైపులైన్ లీక్‌లు, పాడైన పైపులు తొలగింపు, యూజీడీ, మంచినీటి, వాటర్ ట్యాంక్‌లకు మూతలు తదితర సమస్యలను పూర్తి స్థాయిలో చేపట్టాలని ఆదేశించారు. సాయంత్రంలోగా బ్లాక్‌ల మధ్య చెత్త వ్యర్థాలను తొలగించి పరిశుభ్రంగా ఉండేలా చూడాలని ప్రజారోగ్య అధికారులకు సూచించారు. అనంతరం కమిషనర్ స్థానికులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. బ్లాక్ మధ్య చెత్త వ్యర్థాలు వేయకుండా నగరపాలక సంస్థ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు ఇంజనీరింగ్ అధికారులు, ప్రజారోగ్య అధికారులు తదితరులు పాల్గొన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు

జ్వరబాధితులను పరామర్శించిన మంత్రి ఉమా

గొల్లపూడి: జక్కంపూడి కాలనీలో గురువారం రాత్రి మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక కాలనీ వాసులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి పట్టణ ఆరోగ్య కేంద్రంలో వైద్యం పొందుతున్న వారిని మంత్రి పరామర్శించారు. వాతావరణ పరిస్థితులు మారుతున్న దృష్ట్యా ప్రజలు ఆరోగ్య సంబంధమైన విషయాలలో జాగ్రత్తతో ఉండాలని, అధికారులు కూడా ముందస్తు చర్యల్లో భాగంగా ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. జక్కంపూడి కాలనీలో రోడ్లను, పారిశుధ్యాన్ని మంత్రి స్వయంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

జిల్లా ఫ్లోర్‌బాల్ అసోసియేషన్ చైర్మన్‌గా శేషయ్య



శేషయ్యను సన్మానిస్తున్న అసోసియేషన్ సభ్యులు

లబ్బీపేట స్పోర్ట్స్: జిల్లా ఫ్లోర్‌బాల్ అసోసియేషన్ చైర్మన్‌గా పివిఎస్ లేబొరేటరీస్ అధినేత శేషయ్య ఎన్నికయ్యారు. ఫ్లోర్ బాల్ అసోసియేషన్ జిల్లా కార్యవర్గ సమావేశం నగరంలో గురువారం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్‌తో పాటు అధ్యక్షునిగా ఫియాన్ బోస్, కార్యదర్శిగా వడ్డాది గణేష్‌లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్‌గా ఎన్నికైన శేషయ్యను అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఆయన మాట్లాడుతూ జిల్లా ఫ్లోర్ బాల్ క్రీడను అభివృద్ధి చేయడంతో పాటు క్రీడాకారులకు తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. అసోసియేషన్ ఉపాధ్యక్షులుగా అబ్దుల్ కరీమ్, కార్యదర్శిగా వడ్డాది గణేష్, సహాయ కార్యదర్శులుగా అరవపల్లి రూపావాణి, సత్యవాడ సంతోష్‌కుమార్, కోశాధికారిగా కలపాల మణిబాబు, కార్యవర్గ సభ్యులుగా భూపతి సురేంద్రబాబు, ముత్యాల మల్లేశ్వరి, మహ్మద్ నసీమా సుల్తానా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

శ్రీనిధి క్రెడిట్ కో-ఆపరేటివ్ ఎండీగా రాంబాబు



విజయవాడ రూరల్: శ్రీనిధి క్రెడిట్ కో-ఆపరేటివ్ ఫెడరేషన్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా ఆంధ్రా బ్యాంకు మచిలీపట్నం చీఫ్ మేనేజర్ ఈదర రాంబాబు నియమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం జీవో నంబర్ 548ని గురువారం జారీ చేసింది. గతంలో నున్న, పామర్రు ఆంధ్రా బ్యాంకుల్లో రాంబాబు మేనేజర్‌గా పనిచేశారు. ఏడాది పాటు డైరెక్టర్‌గా విధులు నిర్వహించనున్నట్లు జీవోలో పేర్కొన్నారు.

రైతుబజార్ ధరలు



(నిన్నటివి)

టమాటో 29-00, వంకాయ (గులాబీ) 21-00,వంకాయ(గుండ్రం) 18-00, బెండకాయలు12-00, పచ్చిమిర్చి-సన్నం 26-00, కాకరకాయలు 14-00, బీర నాటు 12-00, క్యాబేజీ 16-00, క్యారెట్ 48-00, దొండకాయలు 12-00, బంగాళా దుంపలు 12-00/10-00, ఉల్లిపాయలు 28-00, గోరుచిక్కుళ్ళు 18-00, దోస 14-00, సొరపెద్ద/చిన్న 5-00/4-00, పొట్ల 10-00 /8-00, అరటి1కి 8-00/7-00, చిక్కుళ్లు నాటు 36-00, చిక్కుళ్లు హైబ్రిడ్ 24-00, చామదుంప 26-00, మునగ పెద్దది/ చిన్నది 6-00/5-00, ఆకుకూరలు 2-00, కంద కేజీ 25-00, బీట్‌రూట్ 24-00, కాప్సికం 47-00, కీరదోస 18-00, ఫ్రెంచ్ బీన్స్ 48-00, ఆ కాకర-105, పెండలం- 20, నిమ్మకాయలు డజను 12-00/10-00, బొప్పాయి 22-00, కొత్తిమీర కట్ట 10-00/5-00, పొదీన 3-00/ 7-00, ముల్లంగిదుంప (ఒకటికి)8-00

గరుడ, ఇంద్ర బస్సు రిజర్వేషన్



విజయవాడ పండిట్ నెహ్రూ బస్ స్టేషన్ నుంచి దూర ప్రాంతాలకు వెళ్లు ఆర్టీసీ సర్వీసులు

సర్వీసు	సమయం	బస్సు	11	12	13	14
35105	ఉ.04.30	(మియాపూర్,గ)	36	32	49	49
3565	ఉ.05.30	(మియాపూర్,గ)	38	33	13	48
3567	ఉ.06.30	(మియాపూర్,గ+)	27	41	44	47
3581	ఉ.07.30	(బీహెచ్ఈఎల్,గ)	40	25	42	43
3657	ఉ.10.30	(మియాపూర్,గ)	31	36	33	35
3858	ఉ.11.30	(ఆర్‌జీఐఎ-గరుడ)	31	34	30	37
3559	మ.13.00	(ఏఎస్‌రావు,గ)	18	37	39	38
3571	మ.13.30	(బీహెచ్ఈఎల్)	11	30	37	46
35117	మ.14.15	(ఆర్‌జీఐఏ,గ)	21	25	30	38
3583	మ.14.30	(మియాపూర్,గ+)	22	40	40	46
3886	మ.15.00	(ఆర్‌జీఐఏపి,గ)	04	24	07	36
3573	మ.15.30	(మియాపూర్,గ+)	28	27	34	47
3585	సా.4.30	(మియాపూర్,గ)	10	38	37	48
35133	సా.5.00	(మియాపూర్,గ)	20	43	43	49
35135	సా.05.30	(మియాపూర్,గ)	23	40	44	43
35085	సా.06.30	(మియాపూర్,గ)	31	44	44	46
35189	రా.9.00	(ఆర్‌జీఐ,గ)	20	16	32	42
35155	రా.10.00	(మియాపూర్,గ)	19	21	13	24
35179	రా.10.00	(ఆర్‌జీఐ, ఏపీ,వె)	03	02	17	21
3938	రా.10.00	(మధురవాడ,గ)	08	14	28	35
9377	రా.11.15	(మియాపూర్,గ)	24	26	22	35
3575	రా.10.15	(మియాపూర్,ఏసీ)	19	29	37	41
3599	రా.10.45	(మియాపూర్,గ)	32	47	35	42
3633	రా.10.30	(మియాపూర్,గ+)	23	34	34	44
3579	రా.10.45	(ఏఎస్‌రావు, గ)	15	31	34	27
3838	రా.11.00	(మియాపూర్,గ+)	34	46	43	43
3569	రా.11.15	(మియాపూర్,గ)	16	23	14	39
3545	రా.11.30	(బీహెచ్ఈఎల్)	27	23	26	40
3872	సా.5.00	(బెంగళూర్, గ)	06	25	09	10
3874	సా.6.00	(బెంగళూర్, గ)	09	09	12	06
35115	రా.8.30	(వీజేఏ-సీఎన్ఐ,గ)	22	31	19	30
3918	రా.9.30	(వీజేఏ-సీఎన్ఐ, గ)	13	25	12	18
3876	రా.8.00	(కుప్పం, గ)	18	15	31	34
47140	రా.10.00	(తిరుపతి,ఏసీ)	27	45	32	49
47138	రా.10.30	(తిరుపతి,ఏసీ)	18	32	44	43
35103	రా.10.30	(విశాఖ, ఇంద్ర)	33	21	35	40
6058	రా.9.45	(కడప ఇంద్ర)	06	21	36	38
6727	రా.6.15	(విజయ-ఏటీపీ)	07	17	35	36

వివరాలకు ఫోన్ : 0866- 2523928లో సంప్రదించవచ్చు

What is 'BHARAT 22' ?

BANKING KNOWLEDGE / FINANCIAL AWARENESS

1. A 'PCR' can potentially help banks in credit assessment and pricing of credit as well as in making risk-based, dynamic and countercyclical provisioning. What is PCR?
a) Computer
b) Public Credit Registry (PCR)
c) Video Game d) Public Telephone
e) None of these

2. Consequent to the change in the Repo rate, the Marginal Standing Facility (MSF) rate stands adjusted to what per cent (August,2017) ?
a) 6.25 b) 3 c) 4 d) 9 e) 10

3. Consequent to the change in the Repo rate, the Reverse Repo rate under the LAF stands adjusted to _____ percent (August, 2017).
a) 5.75 b) 12 c) 14 d) 18 e) None of these

4. Repo rate under the Liquidity Adjustment Facility (LAF) is reduced by 25 basis points from 6.25 per cent to _____ per cent (August, 2017).
a) 3.5 b) 6.0 c) 9 d) 12 e) None of these

5. Cash Management Bills will have the generic character of which of the following ?
a) Cheques b) Treasury Bills
c) DDs d) Cash Certificates
e) Gift Cheques

6. The Reserve Bank of India, in consultati on with the Government of India, has iss ued eight tranches of Sovereign Gold Bo nds for a total value of how much till date?
a) Rs. 5400 crore b) Rs.1000 Crores
c) Rs.500 Crores d) Rs.100 Crores
e) None of these

7. It is recognised that declaration of a natural calamity is in the domain of the 'Sovereign'. Here 'sovereign' means what ?
a) Central / State Governments b) NGOs
c) Family Trusts d) Private Companies
e) None of these

8. Which banks names have been excluded from the Second Schedule to the Re serve Bank of India Act, 1934 recently?
a) State Bank of Bikaner and Jaipur, State Bank of Hyderabad,
b) State Bank of Mysore, State Bank of Patiala,
c) State Bank of Travancore
d) BharatiyaMahila Bank
e) All the above six banks

9. Bank Rate stands adjusted by 25 basis points from 6.50 percent to 6.25 percent with effect from which date ?
a) August 02, 2017 b) 15.8.2017
c) 24.7.17 d) 1.7.2017
e) None of these

10. Which categories come under 'priority sector' in banks?
a) Agriculture ; Micro, Small and Medium Enterprises (MSMEs)
b) Export Credit ; Education
c) Housing ; Social Infrastructure
d) Renewable Energy e) All the above

11. What is 'BHARAT 22' ? Give details ?
a) It is a new Exchange Traded Fund (ETF)
b) Bharat 22 consists of 22 stocks of CPSE's, PSB's & strategic holding of SUUTI
c) Bharat 22 is a well diversified portfolio with 6 sectors (Basic Materials, Energy, Finance, FMCG, Industrials & Utilities).
d) All the above e) None of these

12. What is the target under priority sector lending for Small and Marginal Farmers etc.?
a) 8% b) 12% c) 4% d) 15%
e) None of these

13. During the first financial year of operation, how much Export Credit will be sanctioned as loan per borrower to units having turnover of up to Rs. 100 crore for classification as priority sector?
a) Subject to a limit of up to Rs. 25 crore
b) Rs.50 Crores c) Rs.75 Crores
d) Rs.40 Crores e) None of these

14. Upto which amount, the Educational loans sanctioned to individualswill be eligible for priority sector lending?
a) upto Rs.10 lakh irrespective of the sanctioned amount
b) Rs.50 Lakhs c) Rs.40 Lakhs
d) Rs.25 Lakhs e) None of these

15. Government had decided to open six new DRTs at which places ?
a) Ernakulam (Kerala),
b) Bengaluru (Karnataka),
c) Hyderabad (Telangana),
d) Dehradun (Uttarakhand), Chandigarh (UT) and Siliguri (West Bengal).
e) All the above

BANK PO/ CLERKS EXAM SPECIAL

16. Bank loans up to a limit of Rs. 15 crore can be sanctioned to borrowers for which purposes?
a) Solar based power generators,
b) Biomass based power generators
c) Wind mills, micro-hydel plants and
d) For nonconventional energy based public utilities viz. street lighting systems, and remote village electrification.
e) All the above

17. Priority sector loans given to which of the following borrowers will be considered under Weaker Sections category?
a) Small and Marginal Farmers
b) Artisans, village and cottage industries where individual credit limits do not exceed? 1 lakh
c) Scheduled Castes and Scheduled Tribes
d) Distressed farmers indebted to non-institutional lenders
e) All the above

18. The term "all-inclusive interest" includes which of the following?
a) Interest (effective annual interest)
b) Processing fees c) Service charges
d) All the above e) None of these

19. What is currency of South African?
a) Pound Sterling b) Yuan
c) Rand d) Shilling e) Yen

20. Banks are allowed, at the time of sancti on of project loans, to sanction a 'stand-by credit facility' to fund unforseen pro ject cost overruns, if needed. Such 'stand by credit facilities' are sanctioned at the time of initial financial closure, but disbursed only when?
a) When there is a cost overrun.
b) When there are floods
c) When there is cyclone
d) When there is earthquake
e) None of these

21. At present in RBI, how many Dy. Governors are working?
a) N.S.Vishwanathan
b) Dr. Viral V. Acharya
c) Shri B.P.Kanungo
d) All the above three e) None of these

22. Hathkargha Samvardhan Sahayata Scheme under which Government of India assists whom?
a) Textile mill owners
b) Weavers by bearing 90% of the cost of new looms
c) Steel factories d) Zinc miners
e) Coal mines

23. Under MUDRA scheme, weavers can avail how much loan with no requirement for any security whatsoever?
a) Rs.20 Lakhs
b) Ranging from Rs. 50,000/- to Rs. 10 lakh
c) Rs.30 Lakhs d) Rs.40 lakhs
e) None of these

24. What is the prime objective of holding National Handloom Day (2017) in Guwahati?
a) Environment protection
b) To empower women and girls
c) Girls marriage d) Road transport
e) None of these

25. Weavers' Service Centres (WSCs) will henceforth serve as a one-stop centre for weavers, providing which services?
a) Banking, passport,
b) Insurance, PAN card, c) Voter ID
d) AADHAAR e) All the above

26. How many 28 WSCs are there under the Office of Development Commissioner (Handlooms), Ministry of Textiles, functioning in various parts of the country ?
a) 50 b) 28 c) 100 d) 75
e) None of these

27. Accepting the request of Dr. Arvind Pa nagaria to relieve him from the post of Vice-Chairperson, NITI Aayog w.e.f. 31. 08.2017, who is appointed in that post?
a) Rajiv Gauba b) Dr. Rajiv Kumar
c) DurgaShanker Mishra d) NK Sinha
e) Aruna Sundararajan

28. What is the current grading pattern of NAAC for accreditation?
a) A++, A+, A, grades
b) B++, B+, B, grades
c) C grade d) D grade e) All the above

29. As per Reserve Bank of India (RBI), there were 11517 Non Banking Finan cial Companies (NBFCs) (as of March, 2017) registered with them. What are the different types of NBFCs?
a) Deposit accepting NBFCs (NBFC-D)
b) Systemically Important Non Deposit accepting NBFCs (NBFC-ND-SI)
c) State run NBFCs d) All the above
e) None of these

30. Under the 'Indradhanush Plan', the Government of India proposed to make available how much, out of budgetary allocations for four years (upto Fina ncial Year 2018-19)?
a) Rs.70,000 crores b) Rs.1 Lakh crores
c) Rs.2 Lakh crores d) Rs.3 Lakh cores
e) None of these

31. 1.71 crore assets of MGNREGS have be en geo-tagged so far and are in the public domain. 5.5 crore workers are alrea dy on the ABPS and the Aadhaar numbers of 9.23 crore workers have been see ded so far in NREGA Soft MIS. What is ABPS?
a) Income - Tax
b) Aadhaar-based Payment System
c) GST d) Passport e) None of these

Praturi Potayya Sarma

ANSWERS					
		9) a	15) e	21) d	27) b
		10) e	16) e	22) b	28) e
1) b	5) b	11) d	17) e	23) b	29) d
2) a	6) a	12) a	18) d	24) b	30) a
3) a	7) a	13) a	19) c	25) e	31) b
4) b	8) e	14) a	20) a	26) b	

JOBS ఉద్యోగాలు

ఎన్ఐఎ

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆయుర్వేద(ఎన్ఐఎ)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
పోస్టులు: లెక్చరర్స్(ద్రవ్యగుణ, ప్రసూతి తంత్ర & స్త్రీ రోగ, శరీర్ క్రియ& శరీర్ రచన, పంచకర్మ వైద్య), పాథాలజిస్ట్, మెడికల్ లేబొరేటరీ టెక్నాలజిస్ట్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్
వయసు: పోస్టును అనుసరించి 35 నుంచి 40 ఏళ్ల మధ్య ఉండాలి
అర్హత: పోస్టును అనుసరించి (పీజీ/ఎండి)(ఆయుర్వేద/పంచకర్మ/ పాథాలజీ)/ డిగ్రీ(మెడికల్ లేబొరేటరీ) పూర్తిచేసి ఉండాలి.
దరఖాస్తు ఫీజు: రూ.2000(ఎస్సీ/ ఎస్టీలకు రూ.1000)
దరఖాస్తు పంపాల్సిన చిరునామా: Director, National Institute of Ayurveda, Jorawar singh Gate, Amer Road, Jaipur- 302002
వెబ్‌సైట్: www.nia.nic.in

ఐఐఎం(కోజికోడ్)

కోజికోడ్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం) - కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **ఖాళీలు: 13**
పోస్టులు: జూనియర్ ఇంజనీర్(సివిల్ 2, ఎలక్ట్రికల్ 1), అసిస్టెంట్ 5, అకౌంటెంట్ 2, చీఫ్ పర్చేజ్ మేనేజర్ 1, చీఫ్ మేనేజర్(హెచ్ఆర్ 1), ఇఆర్‌పి అడ్వైజర్ 1
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 8
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 25
చిరునామా: Senior Administrative Officer(HR), Indian Institute of Management Kozhikode, IIM Kozhikode Campus PO, Kunnamangalam Kozhikode, Kerala - 673570
వెబ్‌సైట్: www.iimk.ac.in

ఎన్‌సిడిసి

నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్(ఎన్‌సిడిసి)- కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **ఖాళీలు: 13**
పోస్టులు: రీసెర్చ్ అసోసియేట్ 1, మెడికల్ సోషల్ వర్కర్ 6, ల్యాబ్ టెక్నీషియన్ 3, ఫీల్డ్ వర్కర్ 3
అర్హత: పోస్టును అనుసరించి పిహెచ్‌డి(లైఫ్ సైన్స్/ స్టాటిస్టిక్స్/ ఎపిడిమియాలజీ/ పబ్లిక్ హెల్త్)/ డిగ్రీ(సోషల్ వర్క్/ సోషియాలజీ/ ఆంత్రోపాలజీ/ బయోలాజికల్ సైన్స్)/ పీజీ(సోషల్ వర్క్/సోషియాలజీ/ ఆంత్రోపాలజీ/ బయోలాజికల్ సైన్స్)/ ఇంటర్ + డిప్లొమా(మెడికల్ లేబరేటరీ టెక్నీషియన్)/డిఎంఎల్‌టి పూర్తిచేసి ఉండాలి.
వయసు: 28 నుంచి 40 ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపిక: స్కిల్ టెస్ట్/ ఇంటర్వ్యూ ద్వారా
అభ్యర్థులు రిజిస్టర్ చేసుకొనే తేదీ: ఆగస్టు 23
చిరునామా: Central Seminar Hall, NCDC, 22- Sham Nath Marg, Civil Lines, Delhi - 54
వెబ్‌సైట్: www.ncdc.gov.in

ఒఎన్‌జిసి

ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఒఎన్‌జిసి), సదరన్ సెక్టర్‌లో పలు పోస్టుల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.
భర్తీ చేసే పోస్టులు: టెక్నికల్ అసిస్టెంట్ గ్రేడ్-3 (కెమిస్ట్రీ), జూనియర్ అసిస్టెంట్ టెక్నీషియన్ (డీజిల్), జూనియర్ అసిస్టెంట్ (మెటీరియల్ మేనేజ్‌మెంట్), జూనియర్ మోటార్ వెహికిల్ డ్రైవర్, జూనియర్ ఫైర్‌మ్యాన్, అసిస్టెంట్ గ్రేడ్-3 (మెటీరియల్ మేనేజ్‌మెంట్), జూనియర్ అసిస్టెంట్ (మెటీరియల్ మేనేజ్‌మెంట్).
ఎంపిక: రాత పరీక్ష ఆధారంగా
రాత పరీక్ష తేదీ: సెప్టెంబర్ 17, 2017
దరఖాస్తు: ఆన్‌లైన్ ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబర్ 1, 2017
వెబ్‌సైట్: http://www.ongcindia.com/

మిరపకాయల్లో ఘాటుకు కారణమయ్యే రసాయనం?

రసాయన పదార్థాలు

1. ఏ రసాయన పానీయాన్ని సేవిస్తే అంధత్వం వస్తుంది?
ఎ) మిథైల్ ఆల్కహాల్ బి) ఈథైల్ ఆల్కహాల్
సి) క్లోరోఫామ్ డి) ఏదీకాదు
2. కాగితం మీద పాత వేలి ముద్రలను అభివృద్ధి పరచేది?
ఎ) బెనెడిక్ట్ ద్రావణం బి) నిన్ హైడ్రిన్ ద్రావణం
సి) టోలెన్స్ ద్రావణం డి) అన్నీ
3. మానవ దేహం తట్టుకొనే గరిష్ఠ ఆల్కహాల్ గాఢత?
ఎ) 20% బి) 10% సి) 0.9% డి) 5%
4. రిసర్పిన్ ఔషధాన్ని దేనికి ఉపయోగిస్తారు?
ఎ) నిద్ర రావడానికి
బి) అధిక రక్తపోటును తగ్గించేందుకు
సి) శరీర ఉష్ణోగ్రతను తగ్గించేందుకు
డి) మత్తు కోసం
5. గాయాలు తగిలినపుడు రక్తస్రావాన్ని ఆపేందుకు దేనిని ఉపయోగిస్తారు?
ఎ) పొటాష్ ఆలం బి) వెనిగర్
సి) రిసర్పిన్ డి) నిన్ హైడ్రిన్ ద్రావణం
6. జిప్సం రసాయన నామం?
ఎ) కాల్షియం క్లోరైడ్ బి) కాల్షియం ఆక్సైడ్
సి) కాల్షియం కార్బొనేట్ డి) కాల్షియం సల్ఫేట్
7. హైపో రసాయన నామం?
ఎ) క్లోరోఫాం బి) సోడియం క్లోరైడ్
సి) సోడియం థయో సల్ఫేట్ డి) ఏదీకాదు
8. కోల్‌తారు, పెట్రోలియం శుద్ధిచేసేందుకు దేనిని వాడతారు?
ఎ) హైడ్రోక్లోరికామ్లం బి) నత్రికామ్లం
సి) ఎసిటికామ్లం డి) సల్ఫ్యూరికామ్లం
9. గ్యాస్ ఆయిల్, దేనికి సమానం?
ఎ) పెట్రోల్ బి) ఇంజనాయిల్
సి) డీజిల్ డి) వంటగ్యాస్
10. ఏ వస్త్రానికి ఎఫ్‌బిఐను అద్దకంగా ఉపయోగిస్తారు?
ఎ) ఉన్ని బి) నూలు సి) నైలాన్ డి) టెర్లిన్
11. అంటు వ్యాధుల నివారిణిగా ఏ ఔషధాన్ని వాడతారు?
ఎ) ఆస్పరిన్ బి) రిసర్పిన్
సి) ఇన్సులిన్ డి) సల్ఫాథయాజోల్
12. మధుమేహ రోగుల మూత్రంలో ఏ పదార్థం ఉంటుంది?
ఎ) లాక్టోజ్ బి) మాల్టోజ్ సి) గ్లూకోజ్ డి) సుక్రోజ్
13. రసాయనికంగా తెల్ల స్పిరిట్ ఒక -----
ఎ) స్వచ్ఛమైన ఈథైల్ ఆల్కహాల్
బి) శుద్ధి చేసిన ఈథనోల్
సి) పెట్రోలియం హైడ్రో కార్బన్ల మిశ్రమం
డి) ఏదీకాదు
14. -273.2°C వద్ద పదార్థ రూపం?
ఎ) ద్రవ బి) ఘన సి) వాయు డి) పైవన్నీ
15. గన్ పౌడర్ తయారీలో ఉపయోగించని పదార్థం?
ఎ) చార్‌కోల్ బి) సల్ఫర్
సి) పొటాషియం నైట్రేట్ డి) టిఎన్‌టి
16. ఆహార పదార్థాలను నిల్వ ఉంచేందుకు వాడే రసాయనం?
ఎ) బెంజోయికామ్లం బి) టార్టారికామ్లం
సి) సోడియం కార్బొనేట్
డి) సోడియం మెటా బై సల్ఫేట్
17. వెల్లుల్లి వాసనకు కారణం?
ఎ) ఎసిటికామ్లం బి) సల్ఫర్ సమ్మేళనం
సి) క్లోరో సమ్మేళనం డి) ఫ్లోరిన్ సమ్మేళనం
18. పెట్రోలియం దొరికే ప్రాంతం?
ఎ) బురద నేల బి) అవక్షేప శిలలు
సి) అగ్ని శిలలు డి) రూపాంతర శిలలు
19. గాసోలిన్ అంటే?
ఎ) పెట్రోల్ బి) ముడి చమురు
సి) సహజవాయువు డి) డీజిల్
20. చక్కెర ద్రావణం కిణ్వ ప్రక్రియలో వెలువడే వాయువు?
ఎ) మీథేన్
బి) సల్ఫర్ డై ఆక్సైడ్
సి) కార్బన్ డై ఆక్సైడ్
డి) కార్బన్ మోనాక్సైడ్
21. మూత్రంలో చక్కెరను కనుగొనడానికి ఉపయోగించే ద్రావణం?
ఎ) ఫెహ్లింగ్ బి) టోలెన్స్
సి) బెనెడిక్ట్ డి) ఏదీకాదు
22. నిద్ర మాత్రలుగా ఉపయోగించే రసాయన నామం?
ఎ) పొటాషియం సల్ఫేట్
బి) పొటాషియం బ్రోమైడ్
సి) సిల్వర్ బ్రోమైడ్ డి) సిల్వర్ అయొడైడ్
23. పెయింట్స్‌ను కరిగించే నూనె ఏది?
ఎ) పెట్రోల్ బి) కిరోసిన్ సి) టర్పెంటైన్ డి) డీజిల్
24. కాంతి పడినపుడు మెరిసే పెయింట్‌లో ఏ రసాయనాన్ని వాడతారు?
ఎ) బేరియం క్లోరైడ్ బి) కాల్షియం క్లోరైడ్
సి) బేరియం సల్ఫేట్ డి) కాల్షియం సల్ఫేట్
25. ఇత్తడి పాత్రలకు పట్టే చిలుము రసాయన నామం?
ఎ) బేరియం క్లోరైడ్ బి) ఫెర్రిక్ క్లోరైడ్
సి) కాపర్ సల్ఫేట్ డి) కాపర్ నైట్రేట్

జనరల్ స్టడీస్ - కెమిస్ట్రీ

26. ఏ రసాయనాన్ని వాడి వస్త్రాలపై సిరా, తుప్పు మరకలను తొలగిస్తారు?
ఎ) ఎసిటికామ్లం బి) బెంజోయికామ్లం
సి) బోరికామ్లం డి) ఆక్జాలికామ్లం
27. టెలిఫోన్ పెట్టెల తయారీలో వాడే రసాయనం?
ఎ) ఫినోల్ - ఫార్మాల్డిహైడ్ బి) ఎసిటాల్డిహైడ్
సి) కార్బోలిక్ ఆమ్లం డి) బెంజాల్డిహైడ్
28. హెయిర్ సాల్ట్ రసాయన నామం?
ఎ) బేరియం క్లోరైడ్ బి) అమ్మోనియం సల్ఫేట్
సి) అల్యూమినియం సల్ఫేట్
డి) అమ్మోనియం క్లోరైడ్
29. ఏ రసాయన పదార్థాన్ని వాడి పొలాల్లో ఆమ్లత్వాన్ని తగ్గిస్తారు?
ఎ) సున్నం బి) అల్యూమినియం
సి) మెగ్నీషియం డి) ఏదీ కాదు
30. ఎక్కువ వేగంతో తిరిగే యంత్ర భాగాలను తయారు చేసేందుకు వినియోగించే ఉక్కు?
ఎ) ఇనుము బి) స్టెయిన్‌లెస్ స్టీలు
సి) టంగ్‌స్టన్ స్టీలు డి) డ్యూరాల్యుమినాన్
31. మైలతుత్తం రసాయన నామం?
ఎ) కాపర్ నైట్రేట్ బి) కాపర్ సల్ఫేట్
సి) కాపర్ క్లోరైడ్ డి) కాపర్ ఆక్సైడ్
32. ముత్యపు చిప్పలు, గవ్వల్లో ఉండే రసాయన పదార్థం?
ఎ) కాల్షియం కార్బొనేట్ బి) కాల్షియం ఆక్సైడ్
సి) కాల్షియం క్లోరైడ్ డి) కాల్షియం నైట్రేట్
33. యూరియా రసాయన నామం?
ఎ) కార్బమైడ్ బి) సోడామైడ్
సి) బెంజమైడ్ డి) ఏదీకాదు
34. LSD అంటే?
ఎ) Lyrergic Acid di ethylamide
బి) Lithium - Sodium devices
సి) Lanthamide Series diatoms
డి) Low Starch drugs
35. Taxol అనే రసాయనం ఒక
ఎ) యాంటి వైరటిక్ బి) యాంటి బయాటిక్
సి) యాంటి కేన్సర్ ఏజెంట్ డి) ఎనాలజిక్
36. యాంటిఫ్రీజ్‌లో ఉపయోగించే రసాయన సమ్మేళనం
ఎ) నీరు బి) ఈథైల్ ఆల్కహాల్
సి) గ్లైకాల్ డి) మిథనాల్
37. సబ్బుల తయారీలో ఉపయోగించే ఆల్కహాల్ ఏది?
ఎ) మిథైల్ ఆల్కహాల్ బి) ఈథైల్ ఆల్కహాల్
సి) డేకనాల్ డి) ఎథైల్ ఆల్కహాల్



వేముల అశోక్
సీనియర్ ఫ్యాకల్టీ

38. గ్యాసోల్ తయారీకి గ్యాసోలిన్, ------- మిశ్రమాన్ని వాడతారు
ఎ) మిథైల్ ఆల్కహాల్
బి) టెట్రా ఈథైల్ లెడ్
సి) ఈథైల్ ఆల్కహాల్ డి) బ్యుటేన్
39. సిల్వర్ హాలైడ్‌లను ఫొటోగ్రఫిక్ ప్లేట్లలో ఉపయోగించడానికి కారణం?
ఎ) గాలిలో ఆక్సీకరణం చెందుతాయి
బి) వర్ణరహితం
సి) కాంతితో సులువుగా క్షయకరణం జరుగుతుంది
డి) హైపో ద్రావణంలో సులువుగా కరుగుతుంది
40. లెడ్ సంబంధిత విషపూరితానికి విరుగుడు?
ఎ) నికెల్ బి) సిస్ - ప్లాటిన్
సి) గుడ్డులోని తెల్లసొన
డి) ఈథైల్ డైమైన్ టెట్రా ఎసిటేట్
41. కింది వాక్యాల్లో ఏది సరైనది?
ఎ) ద్రవ రూప సోడియాన్ని న్యూక్లియర్ రియాక్టర్‌లో మితకారిగా వాడతారు
బి) టూత్ పేస్ట్‌ల తయారీలో కాల్షియం కార్బొనేట్‌ను ఉపయోగిస్తారు
సి) బోరిడాక్స్ మిశ్రమంలో సోడియం సల్ఫేట్, లైన్లు ఉంటాయి.
డి) జింక్ ఆమ్లాలను పళ్లలో ఏర్పడిన ఖాళీలను పూరించేందుకు వినియోగిస్తారు.
42. కింది మూలకాల్లో వేటి లవణాలు, టపాకాయలకు రంగునిస్తాయి?
ఎ) జింక్, సల్ఫర్
బి) పొటాషియం - పాదరసం
సి) స్ట్రాన్షియం - బేరియం డి) క్రోమియం - నికెల్
43. కింది రసాయనాలను పరిశీలించండి
1. బెంజీన్ 2. కార్బన్ టెట్రా క్లోరైడ్
3. సోడియం కార్బొనేట్ 4. ట్రై క్లోరో ఈథిలీన్
పై వాటిలో డ్రై క్లీనింగ్ రసాయనాలుగా ఉపయోగపడేవి ఏవి?
ఎ) 1 మాత్రమే బి) 2 మాత్రమే
సి) 1, 2, 4 మాత్రమే డి) పైవన్నీ
44. ఆర్డీఎక్స్‌కు మరో పేరు?
ఎ) సయనోహైడ్రిన్ బి) డెక్స్ ట్రాఫ్
సి) సైక్లో హెక్సేన్ డి) సైక్లొనైట్
45. మానవ శరీరంలో, రక్తంలో కాల్షియం, ఫాస్ఫేట్స్‌ను క్రమబద్ధం చేసే హార్మోన్?
ఎ) గ్లూకోజన్ బి) వృద్ధి హార్మోన్
సి) పారా థైరాయిడ్ హార్మోన్ డి) థైరాక్సిన్
46. కింది వానిలో ఫార్మా రసాయన ఉత్పత్తుల పరిశ్రమ కానిది?
ఎ) చెడ్రాన్ బి) నికోలస్ పిరమిడల్
సి) ఫైజర్ డి) జెడూస్ కాడిలా
47. కింది వానిలో పేలుడు పదార్థంగా ఉపయోగించేది
ఎ) ఫాస్ఫరస్ ట్రై క్లోరైడ్ బి) మెర్క్యురిక్ ఆక్సైడ్
సి) గ్రాఫైట్ డి) నైట్రో గ్లిసరిన్
48. మిరపకాయల్లో ఘాటుకు కారణమయ్యే రసాయన పదార్థం?
ఎ) అమైడ్‌లు బి) కాప్సిసిన్
సి) సల్ఫర్ డి) ఏదీకాదు
49. అయొడిన్‌లను ఎందుకు ఉపయోగిస్తారు?
ఎ) యాంటి డాండ్రఫ్ బి) బ్లీచింగ్ ఏజెంట్
సి) యాంటి సెప్టిక్ డి) నొప్పిని తగ్గించడానికి
50. ఇథనాల్‌ను వేటి తయారీలో ఉపయోగిస్తారు?
ఎ) తేమకారిణి బి) సువాసనలు
సి) పొంపూ డి) డిటర్జెంట్స్

సమాధానాలు

		15) డి	24) ఎ	33) ఎ	42) సి
		16) ఎ	25) సి	34) ఎ	43) డి
1) ఎ	8) డి	17) సి	26) డి	35) సి	44) డి
2) బి	9) సి	18) సి	27) ఎ	36) సి	45) సి
3) సి	10) బి	19) డి	28) సి	37) డి	46) ఎ
4) బి	11) సి	20) సి	29) ఎ	38) సి	47) డి
5) ఎ	12) సి	21) ఎ	30) సి	39) ఎ	48) సి
6) డి	13) సి	22) బి	31) బి	40) డి	49) సి
7) సి	14) బి	23) సి	32) ఎ	41) ఎ	50) సి

JOBS ఉద్యోగాలు

ఎస్‌జిఎంహెచ్

సంజయ్‌గాంధీ మెమోరియల్ హాస్పిటల్ (ఎస్‌జిఎంహెచ్)- **సీనియర్ రెసిడెంట్** పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.
మొత్తం ఖాళీలు: 79
విభాగాలవారీ ఖాళీలు: సర్జరీ 7, స్కిన్ 1, ఆర్థోపెడిక్స్ 8, పాథాలజీ 2, ఐ 3, అనెస్తీషియా 14, ఫోరెన్సిక్ మెడిసిన్ 1, రేడియాలజీ 4, మెడిసిన్ 7, పీడియాట్రిక్స్ 13, అబ్‌స్టెట్రిక్స్ & గైనకాలజీ 19
అర్హత: ఎంబీబీఎస్ ఉత్తీర్ణతతోపాటు పీజీ డిగ్రీ / డిప్లొమా/ డిఎన్‌బి గానీ రెండేళ్ల అనుభవం కానీ ఉండాలి.
వయసు: ఆగస్టు 21 నాటికి పీజీ డిగ్రీ , డిప్లొమా హోల్డర్స్‌కు 33 ఏళ్లు, పోస్ట్ డాక్టోరల్ డిగ్రీ హోల్డర్స్‌కు 35 ఏళ్లు ఉండాలి.
వేతనం: నెలకు రూ.67,700
ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్లో ఇచ్చిన దరఖాస్తు ఫారాన్ని నింపి కింది చిరునామాకు పంపుకోవాలి.
విభాగాలవారీ ఇంటర్వ్యూలు: ఆర్థోపెడిక్, పాథాలజీ, ఐ విభాగాలకు ఆగస్టు 29న; మెడిసిన్, సర్జరీ, స్కిన్ విభాగాలకు ఆగస్టు 30న; పీడియాట్రిక్స్, అబ్‌స్టెట్రిక్స్ & గైనకాలజీ విభాగాలకు ఆగస్టు 31న; అనెస్తీషియా, ఫోరెన్సిక్ మెడిసిన్, రేడియాలజీ విభాగాలకు సెప్టెంబరు 1న
దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 21
చిరునామా: Medical Superintendent, Sanjay Gandhi Memorial Hospital, MangolPuri, Delhi - 110083
వెబ్‌సైట్: www.health.delhigovt.nic.in

ఐఎస్‌ఐ

ఇండియన్ స్టాటిస్టికల్ ఇన్‌స్టిట్యూట్ (ఐఎస్‌ఐ)- ఫుల్‌టైమ్ పర్మినెంట్ ఫ్యాకల్టీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
పోస్టులు: అసిస్టెంట్ / అసోసియేట్ ప్రొఫెసర్
క్యాంపస్: ఆర్.సి. బోస్ సెంటర్ ఫర్ క్రిప్టాలజీ అండ్ సెక్యూరిటీ ఆఫ్ ద ఇన్‌స్టిట్యూట్, కోల్‌కతా
అర్హత: క్రిప్టాలజీ & సెక్యూరిటీ విభాగంలో నైపుణ్యం ఉండాలి. పిహెచ్‌డీ(కంప్యూటర్ సైన్స్) పూర్తిచేసి ఉండాలి. అసిస్టెంట్ ప్రొఫెసర్‌కు మూడేళ్లు, అసోసియేట్ ప్రొఫెసర్‌కు ఆరేళ్ల అనుభవం ఉండాలి.
వయసు: 35 ఏళ్లు మించరాదు
ఆసక్తిగలవారు తమ దరఖాస్తును "Head, R.C.Bose Centre for Cryptology and Security, Indian Statistical Institute" at rcbose@isical.ac.in కు పిడిఎఫ్ ఫైల్ రూపంలో పంపుకోవాలి.
వెబ్‌సైట్: www.isical.ac.in/jobs.php

ఎన్‌హెచ్‌డిసి

ఎన్‌హెచ్‌డిసి లిమిటెడ్- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 12
పోస్టులు: మెడికల్ ఆఫీసర్ 2, ట్రైనీ ఆఫీసర్(లా 2, కంపెనీ సెక్రటరీ 1, హెచ్ఆర్ 3, ఫైనాన్స్ 3), సూపర్‌వైజర్ (సేఫ్టీ) 1
అర్హత: పోస్టును అనుసరించి ఎంబిబిఎస్/ డిగ్రీ(లా)/గ్రాడ్యుయేషన్ ఇన్ కంపెనీ సెక్రటరీ/ (పీజీ/ పీజీ డిప్లొమా)(మేనేజ్‌మెంట్) / ఎంబిఏ/ పీజీ(సోషల్ వర్క్ - పర్సనల్ మేనేజ్‌మెంట్ & ఇండస్ట్రియల్ రిలేషన్స్ / హ్యూమన్ రిసోర్స్ & ఆర్గనైజేషనల్ డెవలప్‌మెంట్)/ సీఏ/ డిప్లొమా(సివిల్/ ఎలక్ట్రికల్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్/ పవర్ సిస్టమ్స్ & హై ఓల్టేజ్/ పవర్ ఇంజనీరింగ్/ మెకానికల్/ ఇండస్ట్రియల్ సేఫ్టీ) పూర్తిచేసి ఉండాలి.
వయసు: జూలై 31 నాటికి 30 నుంచి 33 ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
రాత పరీక్ష కేంద్రాలు: భోపాల్, ఢిల్లీ
రిజిస్ట్రేషన్ ఫీజు: రూ.500
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 22
వెబ్‌సైట్: www.nhdcindia.com

మొక్క బతుకునిస్తుంది

● పేదల జీవితాల్లో వెలుగు రేఖలు ● జిల్లాలో 970 కిలో మీటర్ల నిడివిలో రోడ్ల వెంట మొక్కలు నాటే కార్యక్రమం (ఎన్‌రే) ● మొక్కలు నాటిన మహిళకు నెలకు రూ 7 వేల ఆదాయం

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

మొక్క బతికితే ఒక పేద కుటుంబానికి బతుకు నిస్తుంది. అది చెట్టై ఫలాలిస్తే ఆ కుటుంబం బతుకు పండుతుంది. జీవనాధారం దొరుకుతుంది. ఇంటి వద్దే వుండి రెండు కిలో మీటర్ల నిడివిలో మొక్కలు నాటిన వారికి ప్రభుత్వం నెలకు ఏడు వేల రూపాయల ఆదాయం ఇచ్చే పథకం "ఎన్ రే" అమలు చేస్తోంది. ఇదే పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్), వెలుగు ప్రాజెక్టుల సంయుక్త ఆధ్వర్యంలో అమలు జరుగుతోంది. ఈ పథకాన్ని గ్రామీణ నీటి యాజమాన్య సంస్థ నిర్వహించేది. ఇప్పుడు వెలుగు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు.

పేదల కోసం ..

పంచాయతీల్లో రోడ్లకిరువైపులా మొక్కలు నాటడం ఈ పథకం లక్ష్యం. పేద కుటుంబాలకే వర్తిస్తుంది. వారికి నెలకు ఇంత చొప్పున ఆదాయం వచ్చే విధంగా చేయడమే దీని లక్ష్యం. పేదరిక నిర్మూలన సంస్థ, వెలుగు ప్రాజెక్టులు దీనిని అమలు చేస్తున్నాయి. ఈ పథకాన్ని "ఎన్ రే" (రేడియేషన్ నిరోధకత) గా పిలుస్తున్నారు.

లబ్ధిదారుల ఎంపిక

గ్రామాల్లో స్వయం సహాయక గ్రూపుల్లో నిరుపేద కుటుంబాల్లోని మహిళలను ఎంపిక చేస్తారు. వారికి జాతీయ రహదారులు, పంచాయతీ రహదారుల వెంట మొక్కలు నాటే కార్యక్రమాన్ని అప్పగిస్తారు. కిలో మీటరు రహదారిలో రెండువైపులా అటు, ఇటు కనీసం 400 మొక్కలు నాటాలి.

మొక్కలు పెరిగి రెట్టింపయ్యాక

మొక్కలు నాటిన మహిళలు వాటిని పరిరక్షించాలి. పాదు లు చేయడం, కలుపు తీయడం, మొక్కలు ఒక తీరులో ఎదగడానికి కావాల్సిన సదుపాయాలు కల్పించడం, నీరు పోయడం వంటివి చేస్తుండాలి. మొక్కల్లో ఫలసాయం వచ్చేవి ఉంటాయి. ఆ మొక్కలను కాపాడుకుంటే వాటిని నాటిన కుటుంబానికి ఆదాయం వస్తుంది.



పాత చిత్రం

ఎలా అంటే ఉదాహరణకు జామ మొక్కలు నాటితే అవి పెరిగాక కాయలు కాస్తాయి ఈ కాయలను అక్కడికక్కడైనా, లేదా సమీపంలోని మార్కెట్‌కు తీసుకువచ్చి విక్రయించుకోవచ్చు. దీనికి గాను వెలుగు ప్రాజెక్టు అధికారులు పలు సూచనలు చేస్తారు.

మొక్కలు నాటి పోషించినందుకు మొదటి సంవత్సరంలో ఎనిమిది నెలల పాటు, రెండో సంవత్సరంలో 12 నెలల పాటు మూడో సంవత్సరంలో 12 నెలల పాటు మొత్తం 32 నెలలకు నెలకు రూ 7025 చెల్లిస్తారు.

చెట్టు హక్కు ఆమెకే

మొక్కలు నాటిన మహిళకు చెట్టు పట్టా ఇస్తారు. దీంతో ఆమెకే చెట్టు పై హక్కు ఉంటుంది. పండిన పండ్లను ఆమె విక్రయించుకోవచ్చు. ఆదాయాన్ని సమకూర్చుకోవచ్చు. మొక్కల్లో 70 శాతం వరకు పండ్లు, కాయలు కాచేవి, 30 శాతం నీడనిచ్చేవి నాటాల్సి ఉంటుంది

970 కిలో మీటర్ల నిడివిలో

జిల్లాలో అన్ని పంచాయతీల్లో కలిపి ఈ పథకం కింద మొత్తం 970 కిలో మీటర్ల నిడివిలో మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. చెట్లు పెరగడం వల్ల పర్యావరణ సమతుల్యత కాపాడడంతో పాటు పేద కుటుంబాల మహిళలకు ఆదాయ వనరుగా మారుతుందని ప్రభుత్వం భావించి ఈ పథకాన్ని అమలు చేస్తోంది.

ఇది మంచి కార్యక్రమం



ఇది మంచి కార్యక్రమం గ్రామీణ నిరుపేద మహిళల చేత మొక్కలు నాటించడం, అవి పెరిగిన తరువాత వారికే ఫలసాయం చెందడం ఎంతో బృహత్తర ప్రణాళిక, ముఖ్యంగా రహదారుల వెంట మొక్కలు నాటడం ఆషామాషీ కాదు. ఇది చాలా బృహత్తర కార్యక్రమం. పేద మహిళలు శ్రద్ధ చూపిస్తే వారికి ఉపాధి సమకూరుతుంది.

రాజగోపాలరావు
(డ్వామా పీడీ)

చక చకా సమస్యల పరిష్కారం

● నూజివీడులో కలెక్టర్ లక్ష్మీకాంతం పర్యటన

నూజివీడు : కలెక్టర్ లక్ష్మీకాంతం గురువారం నూజివీడులో చకచక పర్యటించి పలు సమస్యలకు పరిష్కారం చూపారు. అలాగే ప్రజా సమస్యలపై ఆయన స్పందించిన తీరుపై స్థానికులు సంతృప్తి వ్యక్తం చేశారు. ముసునూరు మండలంలో టిష్యూ అరటిలో జరిగిన అవకతవకల పై ఆయన ఫోన్‌లో నూజివీడు నుంచే ఉద్యాన శాఖ అధికారితో మాట్లాడి విచారణకు ఆదేశించారు. అలాగే ముసునూరు, నూజివీడు మండలాల్లో అటవీభూముల ఆక్రమణలపై జిల్లా అటవీశాఖాధికారి బెనర్జీతో ఆక్రమణలపై చర్యలు తీసుకుని నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. అలాగే మీర్జాపురం వెంకన్న చెరువు ఆక్రమణలపై, మీర్జాపురం హైస్కూల్ భూమిని ఆక్రమించి నివాస గృహాలు నిర్మించిన వారిపై చర్యలు తీసుకుని ప్రభుత్వ భూమిని పరిరక్షించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. నూజివీడులో పౌరసరఫరాల గిడ్డంగిని తనిఖీ చేస్తుండగా అక్కడ హమాలీలు గిడ్డంగి వద్ద వీధి దీపాలు లేకపోవడంతో తరచూ పాము కాట్లకు గురవుతున్నామని కలెక్టర్ దృష్టికి తెచ్చారు. వెంటనే ఆయన స్పందించి నూజివీడు పురపాలక కమిషనర్ మల్లికార్జున్‌రావును సాయంత్రంలోగా వీధి దీపాలు ఏర్పాటు చేయాల్సిందిగా ఆదేశించారు. టెలిగ్రామ్ యాప్‌లో సదరు వీధి దీపాల ఫొటోలను పంపాలన్నారు. అలాగే హమాలీలు గిడ్డంగిలోకి వెళ్లటానికి ఇనుప నిచ్చనలు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.



పౌర సరఫరాల గిడ్డంగిలోని హమాలీలతో మాట్లాడుతున్న కలెక్టర్ లక్ష్మీకాంతం

పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ


●16 నుంచి ప్రారంభం

● ఎంబీవీకేలో తరగతులు

పటమట : రాఘవయ్య పార్కు వద్ద ఉన్న మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం (ఎంబీవీకే) లో ఈనెల 16 నుంచి అన్ని పోటీ పరీక్షల్లో పాల్గొనే విద్యార్థులకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు ఎంబీవీకే కార్యదర్శి పి. మురళీకృష్ణ తెలిపారు. పటమటలంక లోని కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ మ్యాథ్స్ (అర్థమెటిక్, రీజనింగ్), ఇంగ్లీషు స్కిల్స్ శిక్షణలో 25 సంవత్సరాల అనుభవం వున్న అధ్యాపకులు ఎస్. లెనిన్ బాబు, ఎస్ఎన్ రావు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు.

16 నుంచి వచ్చే నెల 20వ తేదీ వరకు తరగతులు వుంటాయని పేర్కొన్నారు. వివరాలకు 9963620308 ఫోన్ నెంబరులో సంప్రదించాలని సూచించారు. సమావేశంలో ఎంబీవీకే ఇన్‌చార్జి బి.ఆర్. తులసీరావు, ఆఫీస్ కార్యదర్శి కె.శ్రీనివాస్, ఆర్గనైజర్ ఉదయ్ కుమార్‌లు పాల్గొన్నారు.

ఫోన్ కొట్టు మందు పట్టు



● గ్రామాల్లో బెల్ట్ షాపుల రద్దుతో ఫోన్ చేస్తే ఇంటికే మద్యం

● అదనంగా రూ. 10 నుంచి రూ. 20 వసూలు

● లక్ష్యాన్ని నీరుగారుస్తున్న అక్రమార్కులు

పేరుకు మాత్రం గ్రామాల్లో బెల్టుషాపులు నడవడం లేదు. కానీ ఫోన్ కొడితే మద్యం ఇంటివద్దకు చేరుతోంది. ఇలా సరఫరా చేసినందుకు సీసాకు పది నుంచి ఇరవై రూపాయల వరకు ఎక్కువ తీసుకుంటున్నారు. నామ్‌కే వాస్తేగా బెల్ట్‌షాపులు రద్దు చేశామని చెప్పుకుంటున్నారు కానీ పక్కదారిలో మద్యం సరఫరా జరుగుతోంది. దీనివల్ల ప్రభుత్వ లక్ష్యం నీరుగారుతోంది.

కంచికచర్ల : జిల్లాలో పలు గ్రామాల్లో వాస్తవానికి బెల్టు షాపులు నడవటం లేదు. సీఎం ఆదేశాలతో ఎక్సైజ్ అధికారులు బెల్టు షాపులపై ఉక్కుపాదం మోపుతున్నారు. నిర్వాహకులను ముందుగానే తహసీల్దార్ల ఎదుట బైండోవర్ చేయించారు. గతంలో గ్రామాల్లో పుట్టగొడుగుల్లా బెల్టు షాపులుండేవి. మందుతో పాటు గ్లాసులు, నీళ్లు, చిప్స్ ఉండటం వల్ల మందు బాబులు అక్కడే కూర్చొని తాగేవారు. దీనివల్ల పేదల కుటుంబాలు ఛిద్రమవుతున్నాయి. మహిళల విజ్ఞప్తి మేరకు బెల్టు షాపులను ఎత్తివేయాలన్న ప్రభుత్వ ఆదేశాలు నూరు శాతం పకడ్బందీగా అమలవుతున్నాయి. ఏ గ్రామంలో కూడా బెల్టు షాపులు నడవటం లేదు. కానీ కొంతమంది అడ్డదారిని ఎంచుకుని మద్యం బాటిళ్లను ఇంటికే సరఫరా చేస్తున్నారు. దీనివల్ల మద్యం అమ్మకాల జోరు ఏమాత్రం తగ్గలేదు. బెల్ట్‌షాపులు రద్దు చేయడంతో అమ్మకాలు తగ్గుతాయని భయపడిన దుకాణాల లైసెన్సుదారులే ఆశ్చర్యపోతున్నారు. కొంత మంది బెల్టు షాపుల నిర్వాహకులు తమ పంథా మార్చారు. ఫోన్ చేస్తే చాలు క్షణాల్లో కావల్సిన మందు అందిస్తున్నారు. ఎంఆర్‌పీకి మంచి పది నుంచి 20 రూపాయలు అదనంగా తీసుకుంటున్నారు. బెల్టు షాపుల నిర్వాహకులకు మద్యం విక్రయిస్తే దుకాణాలను సీజ్ చేస్తామని, లైసెన్సులు రద్దు చేస్తామని ప్రభుత్వం హెచ్చరించటంతో లైసెన్సుదారులు, గతంలో మాదిరిగా అమ్మటం లేదు. ఒకటి రెండు సీసాలు తప్పితే ఎక్కువ ఇవ్వటం లేదు. గ్రామాల్లో అమ్ముకునే వాళ్లు, ముఖ్యంగా ఎక్కువ దుకాణాలు ఉన్న నందిగామ, జగ్గయ్యపేట, కంచికచర్ల పట్టణాలకు వచ్చి మద్యం కొంటున్నారు. వెంటనే మద్యం సీసాలపై ఉండే లేబుల్స్‌ను తొలగిస్తున్నారు. తెలంగాణ సరిహద్దు గ్రామాలకు చెందిన కొంత మంది ఖమ్మం, నల్లగొండ జిల్లాల నుంచి మద్యం తెప్పించుకుంటున్నారు.

కాపు సారా ప్రవేశం?

గ్రామాల్లో బెల్ట్‌షాపులు రద్దు చేయడంతో కాపు సారా వచ్చే పరిస్థితి ఏర్పడుతోందని ఎక్సైజ్ అధికారులు అభిప్రాయపడుతున్నారు. నవోదయం పేరుతో ఎక్సైజ్ అధికారులు సారాను ఎక్కువ భాగం కట్టడి చేశారు. తెలంగాణ జిల్లాల నుంచి సారా సరఫరా కాకుండా చర్యలు తీసుకున్నారు. పలు గ్రామాలను సారా రహిత గ్రామాలుగా తీర్చిదిద్దారు. ప్రస్తుతం మందు దొరకకుండా కట్టడి చేయటం వల్ల మరలా గ్రామాల్లో కాపు సారా రంగ ప్రవేశం చేసే ప్రమాదం లేకపోలేదని ఒక అధికారి అభిప్రాయం వ్యక్తం చేశారు.

అటల్ టింకరింగ్ ల్యాబ్స్‌కు ప్రతిపాదనలు పంపండి

ఇంటర్మీడియెట్ విద్యా మండలి కమిషనర్ ఉదయలక్ష్మి

ఆంధ్రజ్యోతి, విజయవాడ: అటల్ టింకరింగ్ ల్యాబ్స్ కోసం రాష్ట్రంలోని ప్రధానోపాధ్యాయులందరూ ప్రతిపాదనలు పంపాలని ఇంటర్మీడియెట్ విద్యా మండలి కమిషనర్ బి.ఉదయలక్ష్మి అన్నారు. విజయవాడలోని సిద్ధార్థ మహిళా కళాశాలలో జూనియర్ కళాశాలల ప్రధానోపాధ్యాయులకు ఏర్పాటు చేసిన శిక్షణ శిబిరాన్ని ఆమె గురువారం ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ ఇప్పటివరకు రాష్ట్రంలో 33 హైస్కూళ్లు మాత్రమే ఈ ల్యాబ్స్‌కు ఎంపికయ్యాయని, మిగిలిన వాటి నుంచి కూడా త్వరలో ప్రతిపాదనలు పంపితే ఎంపికయ్యే అవ కాశం ఉంటుందన్నారు. ఈ ల్యాబ్ నిర్వహిణకు ఎంపికయిన పాఠశాలలకు, కళాశాలలకు రూ.పది లక్షల చొప్పున ఐదు సంవత్సరాల పాటు కేంద్ర ప్రభుత్వం అందిస్తుందని చెప్పారు. ల్యాబ్ ప్రతిపాదనలకు జూలై 31తో గడువు పూర్తయినా, కేంద్రం ఆగస్టు 15వరకు పొడిగించిందని, ఈ అవకాశాన్ని అందరూ ఉపయోగించుకోవాలని కోరారు.

నీతి ఆయోగ్ వెబ్ సైట్‌లె ల్యాబ్‌కు సంబంధించిన పూర్తి వివరాలు వుంటాయని తెలిపారు. అలాగే ప్రిన్సిపాల్స్ అందరూ వీలైనంత త్వరగా విద్యార్థుల స్కాలర్‌షిప్స్ నమోదు చేయించాలన్నారు. ప్రధానోపాధ్యాయుల శిక్షణ కార్యక్రమాన్ని అందరూ ఉపయోగించుకుని, కళాశాలలను ఆదర్శంగా తీర్చిదిద్దాలని కోరారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 2, 6

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): పిల్లల విద్యా విషయాల్లో శుభపరిణామాలు సంభవం. విదేశీ ప్రయాణాల కోసం చే సే ప్రయత్నాలు ఫలిస్తాయి. ప్రియతముల నుంచి ముఖ్యమైన సమాచారం అందుకుంటారు.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): గృహరుణాలు మంజూరవుతాయి. సమావేశాలు, శుభకార్యాలకు ఏర్పాట్లు చేస్తారు. బంధుమిత్రుల కలయికతో ఇల్లు సందడిగా వుంటుంది. ఆర్థిక విషయాల్లో కుటుంబ సభ్యుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.

మిథునరాశి: (మే21-జూన్21): ప్రభుత్వ ఉద్యోగులు, రాజకీయ రంగానికి చెందిన వారికి ముఖ్య సమాచారం అందుతుంది. ప్రముఖుల సహకారంతో విద్యా సంస్థల్లో ప్రవేశం అందుకుంటారు. ఇంటర్వ్యూలలో నిరాశ తప్పకపోవచ్చు.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ప్రణాళిక లోపించడం వల్ల ఆర్థిక విషయాల్లో అంచనాలు తప్పుతాయి. విద్య, కళలు, న్యాయ, బోధన, రక్షణ రంగాల వారికి కొంత వరకు ఆర్థికంగా ప్రోత్సాహకరం. చర్చలు, ప్రయాణాలకు అనుకూలం.

సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): ఆస్పత్రి ఖర్చులు అంచనాలు మించుతాయి. బీమా, గ్రాట్యుటీ, పింఛన్, మ్యూచువల్ ఫండ్ వ్యవహారాలపై దృష్టి సారిస్తారు. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. గతం నెమరవేసుకుంటారు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సమావేశాలు, వేడుకల్లో ప్రముఖులను కలుసుకుంటారు. శ్రీవారు, శ్రీమతితో ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. ప్రత్యర్థులపై ఒక కన్నేసి ఉంచాలి. భాగస్వామి వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): ఆస్పత్రులు, హోటల్, కేటరింగ్ రంగాలకు చెందిన వారు ఆర్థిక విషయల్లో నిదానం పాటించాలి. సహోద్యోగులో ఆర్థిక విషయాలో చర్చకు వస్తాయి. వృత్తిపరమైన సమావేశాలు, శిక్షణా కార్యక్రమాల్లో పాల్గొంటారు.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): వృత్తి విద్యా కోర్సుల్లో చేరేందుకు పెద్దల సహకారం అందుకుంటారు. ఆర్థిక విషయాల్లో లక్ష్యాలు సాధిస్తారు. సృజనాత్మక ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. చిన్నారులు, ప్రియతముల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): కుటుంబ వ్యవహారాల్లో అంచనాలు తప్పే అవకాశం వుంది. బదిలీలు, మార్పుల కోసం చేసే ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురవుతాయి. కుటుంబ సభ్యుల వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది. సమావేశాలు ఫలిస్తాయి.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): విలువైన పత్రాలు అందుకుంటారు. నిధుల సర్దుబాటుకు సంబంధించిన చర్చలు, ప్రయాణాలు ఫలిస్తాయి.ఆర్థిక విషయాల్లో సోదరీసోదరుల సహకారం అందుకుంటారు. సన్నిహితుల ఆరోగ్యం కలవరపెడుతుంది.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): పందాలు, పోటీలు, స్పెక్యులేషన్లలో ఆచితూచి వ్యవహరించాలి. శ్రీవారు, శ్రీమతి కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. బంధుమిత్రుల సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): ఆస్పత్రులు, పరిశ్రమలు, వ్యవసాయ రంగాల వారు లక్ష్య సాధన కోసం అధికంగా శ్రమించాలి. ఆహార నియమాలు పాటిస్తారు. వృత్తి, వ్యాపారాల్లో లక్ష్య సాధనపై దృష్టి కేంద్రీకరిస్తారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

సినిమా గైడ్

అలంకార్	నేనేరాజు నేనేమంత్రి
అన్నపూర్ణ	నేనేరాజు నేనేమంత్రి
అప్సర	జయ జానకి నాయక
శ్రీదుర్గాకళామందిర్	శ్రీనివాస కల్యాణం
జయరామ్	జయ జానకి నాయక
కళ్యాణచక్రవర్తి	లంక
కపర్థి	ఫిదా
నవరంగ్	లై
నీలిమ	నేనే రాజు నేనే మంత్రి
రాజ్	జయ జానకి నాయక/నేనేరాజు నేనేమంత్రి/లై/ఫిదా
రామ్‌గోపాల్	నేనేరాజు నేనేమంత్రి
రాజకుమారి	లై
రాఘవేంద్ర	లై
స్వర్ణప్యాలెస్	జయ జానకి నాయక
శకుంతల	లై
శైలజ	లై
శ్రీనివాసమహల్	నేనేరాజు నేనేమంత్రి
స్వాతి	లై
సౌమ్య	జయ జానకి నాయక
వెంకటేశ్వరప్యాలెస్	గౌతమ్‌నంద
వెంకటస్వర్ణప్యాలెస్	నేనేరాజు నేనేమంత్రి
యువరాజ్	జయ జానకి నాయక/ నేనేరాజు నేనే మంత్రి/లై/ఫిదా
పాయకాపురం	
రవీంద్ర సినిమాస్	జయ జానకి నాయక/నేనేరాజు నేనేమంత్రి/లై
స్వర్ణలక్ష్మి	జయ జానకి నాయక
శ్రీవెంకటేశ్వరడీలక్స్	జయ జానకి నాయక
పటమట	
దుర్గామహల్	నేనేరాజు నేనేమంత్రి
రామకృష్ణ	ఫిదా
వినాయక్	లై
విజయలక్ష్మి (కానూరు)	లై
పోరంకి	
బాలాజీ సినీవిల్లా	లై
వెంకటకృష్ణ	నేనేరాజు నేనేమంత్రి
శ్రీనివాస	జయ జానకి నాయక
కంకిపాడు	
శ్రీవిజయలక్ష్మి	లై
శ్రీచంద్ర	జయ జానకి నాయక
శ్రీరామచంద్ర	నేనేరాజు నేనేమంత్రి
గన్నవరం	
శాంతి	లై
శ్రీవెంకటేశ్వర	నేనేరాజు నేనేమంత్రి
ఇబ్రహీంపట్నం	
బాలాజీ	లై
శ్రీవెంకటేశ్వరడీలక్స్	నేనేరాజు నేనేమంత్రి
శివకృష్ణ(కొండపల్లి)	జయ జానకి నాయక

ఊర్వశి ఐనాక్స్: జయ జానకి నాయక, నేనేరాజు నేనేమంత్రి, లై, టాయ్‌లెట్
మీరజ్ సినిమాస్: జయ జానకి నాయక, నేనేరాజు నేనేమంత్రి, లై
వైస్క్రీన్స్: జయ జానకి నాయక, నేనేరాజు నేనేమంత్రి, లై
పీవీఆర్ సినిమాస్:జయ జానకి నాయక, నేనేరాజు నేనేమంత్రి, లై, టాయ్‌లెట్, ఫిదా
క్యాపిటల్ సినిమాస్:జయ జానకి నాయక, నేనేరాజు నేనేమంత్రి, లై, టాయ్‌లెట్, ఫిదా, ఎమోజిమూవీ
ఎల్ఈపీఎల్ఐనాక్స్:జయ జానకి నాయక, నేనేరాజు నేనేమంత్రి, లై, టాయ్‌లెట్, ఫిదా

బ్రాయిలర్ ధరలు

అమరావతి (రూపాయల్లో)	
బ్రాయిలర్ బర్డ్	84, 91, 101
చికెన్ విత్ స్కిన్	162
చికెన్ స్కిన్‌లెస్	172

వెన్‌కాబ్ (రూపాయల్లో)	
ఫారం ధర	79
రిటైల్ ధర	93
చికెన్ విత్ స్కిన్	130
చికెన్ స్కిన్‌లెస్	153

నెక్ కోడిగుడ్ల ధర

విజయవాడ జోన్ రైతు ధర
రూ. 3.46

బులియన్

బిస్కెట్ (100 గ్రా)	రూ.2,98,000
బిస్కెట్ బంగారం22 క్యారెట్లు(10గ్రా)	రూ.27,700
వెండి (కిలో)	రూ.40,300
వెండి (10 గ్రా)	రూ.403

విస్తరణ నుంచి పవిత్ర స్థలాలను మినహాయించండి

ముస్లిం యునైటెడ్ ఫ్రంట్ డిమాండ్

విజయవాడ సెంట్రల్: రాష్ట్ర ప్రభుత్వం, అధికారులు ముస్లిం మైనారిటీల మనోభావాలను గౌరవించాలని, మతపరమైన పవిత్ర స్థలాలను రోడ్డు విస్తరణ నుంచి మినహాయింపు ఇవ్వాలని ముస్లిం యునైటెడ్ ఫ్రంట్ నేతలు డిమాండ్ చేశారు. గురువారం గవర్నర్‌పేటలోని స్వర్ణ హోటల్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఫ్రంట్ అధ్యక్షుడు హబీబుర్ రెహ్మాన్, ఫ్రంట్ నేతలు అబ్దుల్ మతీన్, డాక్టర్ ఎం.ఏ. రహమాన్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మసీదులు, దర్గాలు, ఖబరస్తాన్‌లు, చర్చిలు, దేవాలయాలను రోడ్డు విస్తరణ నుంచి మినహాయింపు ఇవ్వాలన్నారు. విజయవాడ-బందరు రోడ్డు విస్తరణ పనుల్లో బాగంగా ఈడుపుగల్లు వద్ద మసీదును కూల్చివేయడాన్ని ఫ్రంట్ నేతలు తీవ్రంగా ఖండించారు. అధికారులు చేస్తున్న తప్పిదాల వల్ల ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి చెడ్డపేరు వస్తోందని, ఈ విషయంలో చంద్రబాబు జోక్యం చేసుకుని కూల్చివేసిన చోటనే మసీదులు పునర్ నిర్మించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈడుపుగల్లులోని మసీదును కూల్చిన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రోడ్డు విస్తరణ నుంచి పవిత్ర స్థలాలను మినహాయింపు ఇవ్వాలని అధికారులకు ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ముస్లిం యునైటెడ్ ఫ్రంట్ నేతలు ఎండీ దావూద్, ఎండీ ముక్తర్‌ఆలీ, వజీద్, షబీర్, మస్తాన్ షరీఫ్, ఫజులుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

సిటీ డైరీ

ఫెస్టివల్

విషయం:స్పార్క్ల్స్ టాలెంట్ ఫెస్టివల్
సమయం: ఉదయం 10 గంటలకు
వేదిక: హోటల్ మెట్రోపాలిటన్, స్టెల్లా కాలేజీ వద్ద

సదస్సు

విషయం: ఫార్మోరియా ఫార్మసీ రంగ విద్యార్థులు, వ్యాపారుల మూడు రోజుల సదస్సులు
సమయం:ఉదయం10.30 గంటలకు
వేదిక:నిమ్రా కళాశాల, ఇబ్రహీంపట్నం

దీక్ష

విషయం: ఆదివాసి సంఘాల జాయింట్ వర్కింగ్ కమిటి ఆధ్వర్యంలో నిరసన దీక్ష
సమయం:ఉదయం10.30 గంటలకు
వేదిక: ధర్నా చౌక్

ఉత్సవాలు

విషయం: గురజాడ కన్యాశుల్కం 125 ఏళ్ల జాతీయ ఉత్సవాలు
సమయం:సాయంత్రం 6 గంటలకు
వేదిక: సంగీత కళాశాల



విద్యా సంస్థల బంద్ సందర్భంగా శారద కళాశాల నుంచి ర్యాలీగా వెళుతున్న విద్యార్థులు

విద్యాసంస్థల బంద్ ప్రశాంతం

ముందస్తుగానే సెలవు ప్రకటించిన ప్రైవేట్ స్కూళ్లు

విజయవాడ సెంట్రల్: విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ, పీడీఎస్‌యు, ఏఐఎస్ఎఫ్, పీడీఎస్‌వో విద్యార్థి సంఘాల ఐక్య కార్యచరణ కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు గురువారం నగరంలో అన్ని విద్యా సంస్థలు మూతపడ్డాయి. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ హాస్టళ్ల మూసివేతను ఆపాలని, ధరలకు అనుగుణంగా మెస్‌చార్జీలను, స్కాలర్ షిప్‌లను పెంచాలని సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. బంద్ సందర్భంగా విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో గాంధీనగర్‌లోని శారద కళాశాల దగ్గర నుంచి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు వై. రాము, పీడీఎస్‌యు రాష్ట్ర అధ్యక్షుడు ఏ. రవిచంద్రలు మాట్లాడుతూ ప్రభుత్వ, ఎయిడెడ్, మున్సిపల్ పాఠశాలలను, సంక్షేమ హాస్టల్స్‌ను ప్రభుత్వం రద్దుల జాబితాలో చేర్చిందన్నారు. మున్సిపల్ స్కూళ్లలో అర్థంతరంగా తెలుగు మీడియం ఎత్తివేసి పిల్లల్ని బలవంతంగా ఇంగ్లీషు మీడియం తరగతులకు తరలించడం దారుణమన్నారు. అందరికీ విద్య, వైద్యం, ఉపాధి హక్కుల సాధనకే విద్యార్థి లోకం సంఘటితంగా ఉద్యమించాలనివిజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌వో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్‌కె బాజీ సైదా, పీడీఎస్‌యు రాష్ట్ర అధ్యక్షుడు ఎం. రామకృష్ణ, ఏఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు చరణ్, తేజ, ఎస్ఎఫ్ఐ నేతలు కోటి, సుమంత్, దివ్య, ఎన్. అవినాష్, అరవింద్, రాజేష్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి టెన్నిస్‌లో సుహృద్‌కు ద్వితీయ స్థానం



లబ్బీపేట స్పోర్ట్స్ : గుంటూరులో ఈ నెల 6, 7 తేదీల్లో జరిగిన రాష్ట్రస్థాయి టెన్నిస్ టోర్నమెంట్‌లో నగరానికి చెందిన క్రీడాకారుడు కె.సుహృద్ అద్రుమ ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్నాడు. ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో కోచ్ శివరామకృష్ణ వద్ద శిక్షణ తీసుకుంటున్న సుహృద్‌ను ఈ సందర్భంగా డీఎస్‌డీవో బి.శ్రీనివాసరావు అభినందించారు.

బేస్‌బాల్ జిల్లా జట్ల ఎంపికలు నేడు

లబ్బీపేట స్పోర్ట్స్: జిల్లా బేస్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సబ్ జూనియర్ జిల్లా జట్ల ఎంపికలు శుక్రవారం నిర్వహించనున్నట్లు జిల్లా సంఘం కార్యదర్శి ఎం.వి.సత్యప్రసాద్ తెలిపారు. నిడమానూరు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఉదయం 11 గంటల నుంచి జరుగుతాయని, ఆసక్తిగల క్రీడాకారులు ఆధార్ కార్డు, వయస్సు ధ్రువీకరణ పత్రంతో హాజరుకావాలని తెలిపారు. ఎంపికైన జట్లు ఈ నెల 18 నుంచి 20 వరకు కడప జిల్లాలోని జమ్మలమడుగులో జరగనున్న రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ బేస్‌బాల్ చాంపియన్ షిప్‌లో పాల్గొంటాయని తెలిపారు.

నేటి నుంచి వాలీబాల్ టోర్నమెంట్

లబ్బీపేట స్పోర్ట్స్: రైల్వే స్టేడియంలో ఈ నెల 11 నుంచి 15 వరకు జరగనున్న 12వ డీఆర్ఎం కప్ వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు చీఫ్ స్టాఫ్ అండ్ వెల్ఫేర్ ఇన్‌స్పెక్టర్ (స్పోర్ట్స్) ఎన్.అర్జునరావు తెలిపారు. విజయవాడ డివిజనల్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగే ఈ చాంపియన్ షిప్‌లో 14 జట్లు పాల్గొననున్నాయని, ఆయా జట్లలో జాతీయ స్థాయి క్రీడాకారులు ప్రాతినిధ్యం వహిస్తున్నారని తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని నిర్వహించే ఈ చాంపియన్‌షిప్ ప్రారంభోత్సవ, ముగింపు వేడుకల్లో రైల్వేశాఖ ఉన్నత స్థాయి అధికారులు పాల్గొంటారని ఆయన తెలిపారు.

చిత్రలేఖనం, పాటల పోటీలు 24న

సత్యనారాయణపురం: శ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్‌స్వామివారి షష్ట్యబ్ది వికాస తరంగిణి రజతోత్సవ వేడుకల సందర్భంగా శ్రీభగవద్గీత 7వ అధ్యాయం శ్రీరామనుజ చరిత్రకు సంబంధించి చిత్రలేఖనం, పాటల పోటీలను స్కూల్ మండల,జిల్లా స్థాయిలో నిర్వహిస్తున్నామని వికాసతరంగణి సభ్యురాలు వెంకట్రావమ్మ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఈనెల 24వ తేదీన ఉదయం 9గంటలకు స్కూల్ స్థాయి పోటీలు, 28న మండల స్థాయి పోటీలు, వచ్చే నెల 1వ తేదీన జిల్లాస్థాయి పాటల పోటీలు జరుగుతాయన్నారు. నగర, జిల్లాస్థాయి పోటీలు ముత్యాలంపాడులోని శ్రీకోదండరామాలయంలో, మండల స్థాయి పోటీలు మండల ముఖ్య కేంద్రాల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు. స్కూల్ స్థాయి పోటీల్లో విజేతలు మండలస్థాయి పోటీలకు, అందులో విజేతలు జిల్లా స్థాయి పోటీలకు అర్హత పొందుతారని తెలిపారు. వివరాలకు 9908922721, 7893905388 నంబర్లలో సంప్రదించాలన్నారు.



విద్యార్థులకు జామెట్రీ బాక్స్‌లను అందజేస్తున్న తేజ్, పాఠశాల హెచ్‌ఎం ఎ.జానకిరాణి

బాలనటుడు రామ్‌చరణ్ ఔదార్యం

విద్యాధరపురం: బాలనటుడిగా టీవి, చలన చిత్రాలలో నటిస్తున్న పులిపాటి రామ్‌చరణ్ తేజ్ తన తొలిసంపాదన నుంచి కొంతమొత్తంతో విద్యాధరపురంలోని డీఎస్ ఎంసీ హైస్కూల్‌లో 10వ తరగతి విద్యార్థులకు గురువారం జామెట్రీ బాక్స్‌లను అందచేశారు. భవానీపురానికి చెందిన వ్యాపారవేత్త పులిపాటి హరివెంకట సత్యనారాయణ, విశాలాక్ష్మి దంపతుల కుమారుడు రామ్‌చరణ్ తేజ్ (8) తొలిపారితోషికం నుంచి సేవా కార్యక్రమం చేయాలని తండ్రి ఆలోచనతో పేద విద్యార్థులకు సహాయం చేశాడు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్‌ఎం ఎ.జానకిరాణి మాట్లాడుతూ రామ్‌చరణ్‌తేజ్ మరింత చక్కటి భవిష్యత్తు పొందాలని, అతని కుటుంబ సభ్యుల ఔదార్యాన్ని విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. అనంతరం తేజ్ కొన్ని సినిమా సన్నివేశాలను ప్రదర్శించాడు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు డి.వి.మురళీప్రసాద్, జె.భానుప్రకాష్, ఎం.నాగలనసూయ, కె.జ్యోతిర్మయి, డి.కిరణ్‌కుమారి, సిఆర్‌పి విజయ్, చిన్నారి శృతి తదితరులు పాల్గొన్నారు.

లంకమ్మకు చద్ది నైవేద్యాలు

అవనిగడ్డ: విశ్వ శ్రేయస్సుకు లంకమ్మ దేవాలయంలో మూడు పర్యాయాలు అమ్మవారికి చద్ది నైవేద్యాల కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ఆలయ ఈవో కె.వి. గోపాలరావు, చైర్మన్ శ్రీరాములు తెలిపారు. దీనిలో భాగంగా గురువారం అమ్మకు భక్తులు నైవేద్యాలను సమర్పించారు.

● నగరం.. రాత్రి సోయగం



వైభవంగా శనైశ్చరుని తెప్పోత్సవం



శనైశ్చరస్వామి ఆలయంలో జరిగిన పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఆలయ ఈవో ఎ.సూర్యకుమారి

వన్‌టౌన్ : శనైశ్చరస్వామి వారి తెప్పోత్సవం గురువారం దుర్గాఘాట్‌లో అత్యంత వైభవంగా జరిగింది. స్వామి వారి దీక్షా మహోత్సవాల్లో భాగంగా దుర్గామల్లేశ్వరస్వామి వార్ల దత్తత దేవాలయం నుంచి జ్యేష్టాదేవి సమేత శనైశ్చరస్వామి వారి ఉత్సవ మూర్తులను ప్రత్యేకంగా అలంకరించి పల్లకిలో దుర్గాఘాట్‌కు ఊరేగింపుగా తీసుకువెళ్లి, తెప్పోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి ఎ.సూర్యకుమారి, దత్తత ఆలయాల సహాయక కార్యనిర్వహణాధికారి ఎస్.అచ్యుతరామయ్య పర్యవేక్షకులు సుబ్బారావు, ఆలయ ప్రధాన అర్చకులు శ్రీమన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

31న వక్ఫ్‌బోర్డు సభ్యుల ఎన్నిక

విజయవాడ : వక్ఫ్‌బోర్డు ఏర్పాటుకుగాను సభ్యుల ఎన్నికకు గురువారం ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. ఉమ్మడిరాష్ట్రం నుంచి నవ్యాంధ్ర ఏర్పడిన కారణంగా ప్రత్యేకంగా ఏపీకి వక్ఫ్‌బోర్డును నియమించాల్సి వచ్చింది. తాజాగా కేటగిరి-2లో శాసనసభ నుంచి ఒక ముస్లిం సభ్యుడిని, కేటగిరి-4లో వార్షికంగా ఒక లక్ష రూపాయలు పైన ఆదాయం ఉన్న వక్ఫ్‌సంస్థ నుంచి ముతావలిల మేనేజింగ్ కమిటీల మెంబర్ల నుంచి కొంతమందిని ఎన్నుకునేందుకు నోటిఫికేషన్ జారీ చేశారు. దీనికి గాను ఈ నెల 11వ తేదీన ఓటర్ల జాబితాను ప్రచురిస్తారు. 21వ తేదీ వరకు అభ్యంతరాలు స్వీకరిస్తారు. 23న తుది జాబితా విడుదల చేస్తారు. పాతబస్తీలోని ఇందాద్‌ఘర్‌లో 24న నామినేషన్ల స్వీకరణ, 28న పరిశీలన ఉంటుంది. నామినేషన్ల ఉపసంహారణకు 29వ తేదీ మూడు గంటల వరకు గడువు విధించారు. అదేరోజు సాయంత్రం ఐదు గంటలకు సక్రమంగా ఉన్న నామినేషన్ల జాబితాను ప్రదర్శిస్తారు. 31న చిట్టినగర్‌లోని మోతీమాస్క్ షాదీఖానాలో ఎన్నిక జరుగుతుంది. అదేరోజు సాయంత్రం 5 గంటలకు ఫలితాలను ప్రకటిస్తారు.

కలెక్టరేట్ ఉద్యోగులకు ఉచిత వైద్యశిబిరం

మచిలీపట్నం : కలెక్టరేట్‌లో గురువారం జిల్లా అధికారులకు ఆంధ్రా ఆసుపత్రి ద్వారా ఉచిత వైద్యపరీక్షలు నిర్వహించారు. ఆంధ్రా ఆసుపత్రి వైద్యులు అచ్యుత్‌బాబు సహకారంతో జిల్లా అధికారులకు, కలెక్టరేట్ ఉద్యోగులకు బీపీ, షుగర్, రక్తపరీక్షలు, ఈసీజీ, ఎకో, లివర్, కిడ్నీ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఉద్యోగులు శారీరకంగా, మానసికంగా, ఆరోగ్యంగా ఉన్నప్పుడు చక్కగా పనులు చేయగలుగుతారన్నారు. పోషకాహారాలు తీసుకోవాలని, మంచి అలవాట్లతో జీవనశైలిని మలచుకోవాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఉద్యోగులకు ఆరోగ్య సూత్రాలను వివరించారు.

నవ రస సమ్మిళితం నాటకం

● ప్రజానటుడు కర్నాటి లక్ష్మీనరసయ్య

విజయవాడ కల్చరల్ : సర్వజనామోదమైనది నాటక కళ అని ప్రజానటుడు కర్నాటి లక్ష్మీనరసయ్య అన్నారు. ఆంధ్ర నాటక కళాసమితి ఆధ్వర్యంలో గురువారం శ్రీకృష్ణతులాభారం పద్యనాటకం ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ అన్ని రసాలు కలగలిపితే నాటకమవుతోందని, నాటకం తెలుగుభాషా వికాసానికి తోడ్పడుతోందన్నారు. పద్యనాటకాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ప్రభుత్వానికి ఉందన్నారు. అనంతరం ప్రముఖ రంగస్థల నటులు ఎ.కోటేశ్వరరావుకు ఆత్మీయ సత్కారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నన్నపనేని నాగేశ్వరరావు, పాలపర్తి శ్యామలానందప్రసాద్, డాక్టర్ కోనాడ అశోక్‌సూర్య, తటవర్తి సూర్యనారాయణ, పరుచూరి వై.ఎన్.రావు, అజయ్ కుమార్, సుంకర శ్రీధర్, చంద్రశేఖరరావు తదితరులు పాల్గొన్నారు.

రక్తికట్టిన కృష్ణతులాభారం....

తెనాలికి చెందిన వెంకటలక్ష్మి దుర్గానాట్య మండలి, బృందం ప్రదర్శించిన 'శ్రీకృష్ణ తులాభారం' పౌరాణిక నాటకం రక్తికట్టింది. ఎ.కోటేశ్వరరావు శ్రీకృష్ణునిగా ఎ.ఆదినారాయణరావు - నారదునిగా, రత్నశ్రీ సత్యభామగా, జె.ప్రసాద్‌బాబు వసంతకగా జయమాధురి - రుక్మిణిగా, పద్మజ - నళినిగా చక్కని నటనాభినయంతో తులాభార సన్నివేశాన్ని కళ్లకుకట్టారు.



శ్రీ కృష్ణ తులాభారం నాటకంలో ఒక సన్నివేశం

ఉద్యోగుల శ్రేయస్సు కోసమే తపించిన సుధాకర్

● జయంతి సభలో ఏపీజేఏసీ అమరావతి అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు



సుధాకర్ ప్రసాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఏపీ అమరావతి జేఏసీ బొప్పరాజు వెంకటేశ్వర్లు తదితరులు

గొల్లపూడి : ఉద్యోగుల శ్రేయస్సు కోసమే అనుక్షణం తపించిన నేత టి.సుధాకర్ ప్రసాద్ అని ఏపీ అమరావతి జేఏసీ అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు అన్నారు. గొల్లపూడిలోని సీసీఎల్ఏ ప్రధాన కార్యాలయంలో గురువారం మాజీ ఏపీ ఎన్జీవోస్ జనరల్ సెక్రటరి టి.సుధాకర్ ప్రసాద్ జయంతి సభను ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బొప్పరాజు మాట్లాడుతూ ఉద్యోగుల శ్రేయస్సు కోసం పాటుపడుతూ చనిపోయిన ఏకైక నాయకుడు సుధాకర్ ప్రసాద్ అని అన్నారు. ఉద్యోగస్తులు అంటే ఆయనకు ప్రాణం. ఏ సమస్య ఉన్నా వెంటనే పరిష్కరించేవారని గుర్తు చేశారు. ఇంటికి పెద్దలా ఉద్యోగస్తులందరికీ ముందుండి తోడుగా ఉన్నారని తెలిపారు. ఆయనది అల్లూరి సీతారామరాజు ఉద్యమ స్ఫూర్తి అని కొనియాడారు. ఈ నెల 27వ తేదీన ఆయన వర్ధంతిని అమరావతి జేఏసీ పక్షాన అన్ని జిల్లాల్లో నిర్వహించనున్నట్టు తెలిపారు. ఉద్యోగులు అందరూ ఆయన ఆశయాలను కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీ రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎం.అంజిప్రసాద్, ఏపీఆర్ఎస్ఏ కోశాధికారి కేశవనాయుడు, సీసీఎల్ యూనిట్ ప్రెసిడెంట్ పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

రైతుల ఆదాయం పెంపుదలకు చర్యలు

● అగ్రి వర్సిటీ వీసీ డాక్టర్ దామోదరనాయుడు

ఆంధ్రజ్యోతి, అమరావతి : రైతుల ఆదాయాన్ని పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం వీసీ డాక్టర్ వల్లభనేని దామోదరనాయుడు అన్నారు. కేంద్ర ప్రణాళిక సంఘం మాజీ సలహాదారు, వ్యవసాయ విస్తరణ వ్యూహాల బృంద సభ్యుడు డాక్టర్ వి.వి.సదామతే గురువారం లాంలోని అగ్రి వర్సిటీలో వీసీ, ఇతర అధికారులతో భేటీ అయ్యారు. రైతుల ఆదాయం పెంచేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ఈసందర్భంగా వీసీ డాక్టర్ దామోదరనాయుడు మాట్లాడుతూ వ్యవసాయం లాభసాటిగా ఉండేందుకు పెట్టుబడులు తగ్గించే విధంగా రైతులకు నూతన సాగు పద్ధతులపై అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. యాంత్రీకరణ, నీటి యాజమాన్యం, సమగ్ర సస్యరక్షణ చర్యలతో పాటు పంట కోత అనంతర పరిజ్ఞానం, పంట నిల్వకు గోదాముల నిర్మాణం, మార్కెటింగ్ సౌకర్యం, ధరల పట్టికలతో రైతులకు అవగాహన కల్పించి, నికరాదాయం వచ్చేలా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.

వృద్ధులకు సహాయపడటం ప్రతి ఒక్కరి బాధ్యత

గన్నవరం : వృద్ధులకు సహాయపడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని ప్రిన్సిపాల్ శ్రావణ్‌కుమార్ తివారి అన్నారు. స్థానిక నారాయణ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు గురువారం వృద్ధుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. వృద్ధులను దుశ్శాలువా, పూల బొకేలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే వృద్ధుల పట్ల గౌరవం, సేవాభావం కలిగి ఉండటం మంచిదన్నారు. అనంతరం విద్యార్థులు సేకరించిన పండ్లు, కూరగాయలు అందజేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ బాలకుమారి, ప్రోగ్రాం ఇన్‌చార్జి లియోనీ, డీన్ సుధాకర్‌రెడ్డి, బాలకృష్ణ, లక్ష్మి, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

పట్టిసీమతో సాగు కళ

- పోలవరం కాల్వ నుంచి మోటార్లతో నీళ్లు లిఫ్టింగ్
- రెండు వేల ఎకరాల్లో వరి సాగు
- చెరువు ఆయకట్టు రైతుల హర్షం
- పార్టీలకు అతీతంగా ఎమ్మెల్యే వంశీకి అభినందన


రూరల్ మండలంలో చెరువు ఆయకట్టులో నాట్లు వేస్తున్న కూలీలు

విజయవాడ రూరల్: వర్షం పడితేగానీ పంటలు వేయలేని పరిస్థితి. ఒకవేళ వర్షం కురిసినా చెరువుల్లో నీరు రాకపోతే వేసిన పంటలు ఎండిపోయే దుర్భర స్థితి. ఒకటి కాదు రెండు కాదు కొన్నేళ్ల నుంచి ఈ సమస్య చెరువు కింద ఆయకట్టుదారులను వెంటాడుతోంది. పోలవరం కుడి ప్రధాన కాల్వ నిర్మాణంతో కొండ ప్రాంతాల నుంచి వచ్చే వాగులూ మూసుకుపోవటంతో ఇక చెరువు ఆయకట్టు కథ కంచికి చేరిందనే నిర్ణయానికి రైతులు వచ్చేశారు. పట్టిసీమ ఎత్తిపోతల పథకం నుంచి గోదావరి నీరు పోలవరం కాల్వ ద్వారా కృష్ణాలోకి వెళుతోంది. కళ్లెదుటే గోదారమ్మ పరుగులు పెడుతున్నా, ఆ నీటిని మళ్లించుకునే మార్గం లేక దైన్యంగా చూస్తూ ఉండిపోయారు రైతులు. సరిగ్గా అదే సమయంలో గన్నవరం ఎమ్మెల్యే వల్లభనేని వంశీ రైతులకు నేను అండగా ఉన్నానంటూ ముందుకు వచ్చారు. నియోజకవర్గంలోని విజయవాడ రూరల్, గన్నవరం, బాపులపాడు మండలాల్లోని పలు గ్రామాలకు మోటార్లను అందజేశారు. పోలవరం కాల్వ పక్కనే వీటిని ఏర్పాటు చేసి, విద్యుత్ కనెక్షన్ ఇప్పించారు. అనంతరం మోటార్లతో నీటిని తోడి చెరువుల్లోకి వెళ్లే వాగులోకి నీటిని లిఫ్ట్ చేశారు. దీంతో రెండేళ్ల నుంచి నియోజకవర్గ రైతులు రెండు పంటలను పండిస్తున్నారు. కృష్ణాడెల్టా ఆయకట్టు చివరి భూములు తీవ్ర నీటి ఎద్దడిని ఎదుర్కొంటున్నా, విజయవాడ రూరల్, గన్నవరం, బాపులపాడు మండలాల్లో రైతులు వ్యవసాయ పనులలో నిమగ్నమయ్యారు. రూరల్ మండలంలోని నున్న, పాతపాడు, కుందావారి కండ్రిక (విజయవాడ సెంట్రల్), మంగళాపురం, పి నైనవరం, అంబాపురం గ్రామాల్లో సుమారు రెండు వేల ఎకరాల్లో చెరువు ఆయకట్టులో రెండేళ్ల నుంచి ఖరీఫ్, రబీ పంటలను రైతులు సాగు చేసుకుంటున్నారు. ఏటా ఖరీఫ్, రబీ సీజన్‌లలో మోటార్లతో పోలవరం కాల్వలోకి వచ్చే గోదావరి నీటిని లిఫ్ట్ చేసి చెరువులను నింపుతున్నారు.

నున్న జంగమవాని చెరువు, ఎర్ర చెరువు, పుల్లయ్య చెరువు, బూర్గుల చెరువు కింద వెయ్యి ఎకరాలు, పాతపాడు, కుందావారి కండ్రిక, పి నైనవరం, అంబాపురంలో మరో వెయ్యి ఎకరాల ఆయకట్టు పట్టిసీమ ఎత్తిపోతల పథకం ద్వారా సాగుకానుంది.


నిండుకున్న నున్న ఎర్ర చెరువు


మోటార్లను ఆన్ చేసిన వంశీ (ఫైల్)


నిరసన తెలియజేస్తున్న పంచాయతీ కార్మికులు

పంచాయతీ కార్మికుల జీతాలు పెంచాలి

నున్న (విజయవాడ రూరల్) : గ్రామ పంచాయతీ కార్మికులకు జీతాలు పెంచటంతోపాటు బీమా, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని సీఐటీయూ పశ్చిమ కృష్ణా ప్రధాన కార్యదర్శి వై నరసింహారావు డిమాండు చేశారు. ప్రభుత్వం తక్షణమే జీతాలు పెంచి ఈ ఏడాది ఏప్రి ల్ నుంచి అమలు చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. నున్న పంచాయతీ కార్యాలయం ఎదుట ఏపీ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయి స్ యూనియన్ ఆధ్వర్యంలో జరుగుతున్న నిరసన ఆందోళనలో రెండో రోజైన గురువారం నరసింహారావు పాల్గొన్నారు.

సంపూర్ణ పారిశుధ్య మండలమే లక్ష్యం

ఉంగుటూరు: సంపూర్ణ పారిశుధ్య మండలంగా తీర్చిదిద్దే లక్ష్యంతో 50 రోజుల ప్రణాళిక రూపొందించినట్లు ఎంపీడీవో ప్రసాద్ తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల ఏడు నుంచి సెప్టెంబర్ 30వతేదీ వరకు గ్రామాల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు.


మంజూరు పత్రాన్ని అందజేస్తున్న శ్రీధర్,వెంకటేశ్వరరావు

సీఎం సహాయనిధి మంజూరు పత్రం అందజేత

పెద్దఅవుటపల్లి(ఉంగుటూరు): పెద్ద అవుటపల్లికి చెందిన షేక్ కరిముల్లాకు సీఎం సహాయనిధి రూ. 90 వేలు మంజూరు పత్రాన్ని గురువారం గ్రామ పార్టీ అధ్యక్షుడు మరీదు శ్రీధర్, నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు కొండేటి వెంకటేశ్వరరావులు అందజేశారు. కరిముల్లా భార్య షేక్ రజియాబేగం నెలలు నిండకుండానే శిశువుకు జన్మనిచ్చింది. దీంతో శిశువుకు వైద్యం చేయించేందుకు ఆర్థికంగా ఇబ్బంది పడుతూ స్థానిక నాయకుల సహాయంతో గన్నవరం ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మోహన్‌ను ఆశ్రయించాడు.
స్పందించిన ఎమ్మెల్యే సీఎం సహాయ నిధి నుంచి రూ. 90వేలు మంజూరు చేయించారు.

వనం-మనంలో పదివేల మొక్కలు నాటుతాం

ఉంగుటూరు: వనం-మనం కార్యక్రమంలో భాగంగా వెలుగు ఆధ్వర్యంలో గ్రామాల్లో పదివేల మొక్కలు నాటుతున్నట్లు ఐకేపీ ఏపీఎం విజయ కుమారి తెలిపారు. గురువారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ప్రతి గ్రామానికి 400 మొక్కలు పంపిణీ చేశామన్నారు. రహదారికి ఇరువైపుల మొక్కలను నాటి వాటి సంరక్షణకు ఒకరిని నియమిస్తున్నట్లు పేర్కొన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

పోరంకి (పెనమలూరు): సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను పోరంకి ఎమ్మెల్యే కార్యాలయంలో బాధితులకు ఎంపీపీ బొర్రా కనకదుర్గ గురువారం అందజేశారు. యనమలకుదురుకు చెందిన ఎం.సుజాతకు రూ.30 వేలు, కానూరుకు చెందిన కొమ్మినేని దుర్గజ్యోతికి రూ.2.50 లక్షలు, కానూరుకు చెందిన అబ్దుల్ మజిదేవికి రూ.1.8 లక్షలు, తాడిగడపకు చెందిన షేక్ షబ్బీర్‌కు రూ.1.76 లక్షలు చొప్పున చెక్కులు అందజేశారు.

అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి

పురుషోత్తపట్నం(గన్నవరం): రహదారి అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలని ఆర్అండ్‌బీ ఎస్ఈ శేషుకుమార్ సూచించారు. గురువారం గన్నవరం నుంచి సూరంపల్లి వరకూ రూ.15కోట్లతో జరిగే అభివృద్ధి పనులను పురుషోత్తపట్నం చీమలవాగు దగ్గర ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చీమలవాగుపై వంతెన నిర్మించే క్రమంలో రాకపోకలకు ఇబ్బంది కలుగకుండా చూడాలన్నారు. పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. మూడు గ్రామాల్లో సిమెంట్ రోడ్లు నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. ఆయన వెంట ఆర్అండ్‌బీ డీఈ రాధాకృష్ణ, ఏఈ శివ శంకరరావు, కాంట్రాక్టర్ కృష్ణమూర్తి, కార్తీక్ ఉన్నారు.

భూ సమస్యలు పరిష్కరించుకోండి

కొండపావులూరు(గన్నవరం) : రైతులు తమ భూ సమస్యలు పరిష్కరించుకునేందుకు ప్రభుత్వం మీ ఇంటికి మీ భూమిని మూడవ విడత కొనసాగిస్తుందని ఆర్ఐ సునీల్ అన్నారు. మండల పరిధిలోని కొండపావులూరు పంచాయతీ కార్యాలయంలో గురువారం మీ ఇంటికి మీ భూమి గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా సునీల్ మాట్లాడుతూ భూ యజమానులు తమ పేర్లు తప్పుబడిన, సర్వే నెంబర్‌లు సరిలేకున్నా దరఖాస్తు అందిస్తే త్వరితగతిన పరిష్కరించటం జరుగుతుందన్నారు. మండల సర్వేయర్ విజయవర్మ, సర్పంచ్ ఏగి సరోజిని, వీఆర్వోలు కె. ప్రవీణ్‌కుమార్, మురళీ , సుజన్ , వీఆర్ఏలు కొండా, సుపర్ణ, నగీనా తదితరులు పాల్గొన్నారు.

గోపవరపుగూడెంలో గ్రామసభ నిర్వహించి రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. సర్పంచ్ నల్లూరి సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

చంద్రన్న బీమాతో పేదలకు మేలు


బీమా అందజేస్తున్న గొంది నరేంద్ర

దావాజీగూడెం(గన్నవరం) : చంద్రన్న బీమాతో పేదలకు మేలు జరుగుతుందని టీడీపీ నాయకులు, పాలకేంద్రం అధ్యక్షుడు గొంది నరేంద్ర అన్నారు. మండలంలోని దావాజీగూడెం పామర్తి నగర్ కాలనీకి చెందిన అనగాని నాగమణి మృతి చెందడంతో చంద్రన్న బీమా రూ.30వేలు మంజూరైంది. గురువారం ముందుగా రూ.ఐదువేలు ఖర్చులకు అందజేశారు. ఈ సందర్భంగా నరేంద్ర మాట్లాడుతూ ప్రజలకు అండగా చంద్రన్న బీమాను అమలు చేయటం జరిగిందన్నారు. కార్యక్రమంలో మండల సమైఖ్య కార్యదర్శి గొంది రాణి, బొప్పిడి ప్రవీణ్ కుమార్, బి. ప్రసన్నలత, బీమా మిత్ర తులసీ పాల్గొన్నారు.

పారిశుధ్యానికి అధిక ప్రాధాన్యం

గోపవరపుగూడెం(గన్నవరం) : గ్రామంలో పారిశుధ్యానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు సర్పంచ్ నల్లూరి సత్యవతి పేర్కొన్నారు.
గురువారం మండల పరిధిలోని గోపవరపుగూడెంలో చెత్త సంహారిణి మందును పిచికారి చేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ వర్షాలకు పిచ్చి మొక్కలు, ఖాళీ ప్రదేశాల్లో గడ్డి పెరగటం వలన దోమలు వృద్ధి చెందుతున్నాయన్నారు. దోమలు, చెత్త నివారణకు మందు పిచికారి చేయటం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఎన్.వెంకటరత్నం, నాని పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు.


చెత్త మందు పిచికారి చేయిస్తున్న సర్పంచ్

మీసేవా కేంద్రం ప్రారంభం

వివిఎన్‌పురం కాలనీ(గన్నవరం): ప్రజల అవసరాలకు అందుబాటులో ఉండే విధంగా మీ సేవా కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని ఇన్‌చార్జి ఎంపీడీవో వివిఎస్ జాన్సన్ అన్నారు. మండల పరిధిలోని కేసరపల్లి శివారు వివిఎన్‌పురం కాలనీకి మంజూరైన మీ సేవా కేంద్రాన్ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల సౌకర్యార్థం ప్రతి గ్రామంలో మీసేవా కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సాతులూరి శివ నాగ రాజకుమారి, ఎంపీటీసీ సభ్యుడు నెరుసు శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి ఆర్ శ్రీనివాసరావు నిర్వాహకులు కె.విజయ కమల, ఎం.చైతన్య పాల్గొన్నారు.

ఫుట్‌పాత్‌లు ఆక్రమిస్తే చర్యలు

త్రీ ట్రాఫిక్ సీఐ సురేష్ బాబు



ఫుట్‌పాత్‌పై దుకాణాలు ఖాళీ చేయిస్తున్న పోలీసులు

గుణదల: ఫుట్‌పాత్‌లు ఆక్రమించి వ్యాపారాలు చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్లు త్రీ ట్రాఫిక్ సీఐ సురేష్ బాబు హాకర్లను హెచ్చరించారు. రామవరప్పాడు పంచాయతీ పరిధిలోని ఫుట్‌పాత్‌లపై కూరగాయాలు, పూలు,పళ్ల సమోసా,కిళ్లీ స్టాల్స్ వంటి దుకాణాలు ఏర్పాటు చేసుకున్నారు. వీటి వల్ల ఫుట్ పాత్‌లపై పాదచారులు నడిచి వెళ్లేందుకు అవకాశం లేకుండా పోయింది. దీంతో పాదచారులు రోడ్డుపైనే నడక సాగిస్తున్నారు. ఫలితంగా ట్రాఫిక్‌కు ఇబ్బందిగా మారడంతో పాటు రోడ్డు ప్రమాదాలు తరచూ చోటు చేసుకుంటున్నాయి. రామవరప్పాడు వంతెన సెంటర్ వద్ద రోడ్డుకు ఇరువైపులా వ్యాపారాలు నిర్వహించే వారిపై చర్యలు చేపట్టారు. కొన్ని దుకాణాలను ఖాళీ చేయించారు. అనంతరం వాహన తనిఖీలు నిర్వహించారు. ట్రాఫిక్ ఎస్సైలు శ్రీనివాసరావు,పురుషోత్తం, పటమట ఎస్సై సుధాకర్‌లు పాల్గొన్నారు.



ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న టీడీపీ నాయకులు

అర్హులైన పేదలందరికీ నివేశనా స్థలాలు

గన్నవరం : నియోజకవర్గంలో అర్హులైన పేద వారందరికీ నివేశనా స్థలాలు అందజేసేందుకు ఎమ్మెల్యే వంశీ తగిన చర్యలు చేపట్టారని టీడీపీ మండల అధ్యక్షుడు పడమట సురేష్ అన్నారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో పట్టణ కమిటీ విస్తృత సమావేశం అధ్యక్షుడు పాలడుగు నాని అధ్యక్షతన గురువారం జరిగింది. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ సీఎం సహాయనిధి, చంద్రన్న బీమా, దుల్హాన్ పథకం అందించడంలో రాష్ట్రంలోనే నియోజకవర్గం ప్రథమస్థానంలో ఉందన్నారు. వీటిపై ప్రజలకు విస్తృత ప్రచారం చేయాలని సూచించారు. రానున్న సార్వత్రిక ఎన్నికలకు అన్ని గ్రామాల్లో బూత్ కమిటీలు నియమించాలని చెప్పారు. పట్టణంలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుకు, ఊరచెరువు అభివృద్ధికి రూ.కోటి మంజూరు చేయించినందుకు పట్టణ కమిటీ కృతజ్ఞతలు తెలిపింది. ఎంపీపీ పత్రా కవిత మాట్లాడుతూ ఎమ్మెల్యే వంశీ సహకారంతో జరిగే అభివృద్ధిని ప్రజలకు వివరించాలన్నారు. కార్య క్రమంలో నాయకులు ఎస్‌కె ఎంఎం అబ్దుల్ కలాం, టౌన్ పార్టీ కార్యదర్శి పివిఎస్సార్ కృష్ణా, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మన్నే సుందరరావు, నాయకులు అగ్నిపద్ అంబేద్కర్, నిడమర్తి బుజ్జారావు, నాగబాబు కనపర్తి వాసు పాల్గొన్నారు.

వ్యక్తిగత మరుగు దొడ్లు వినియోగించుకోవాలి

హనుమాన్‌జంక్షన్: బహిరంగ మల విసర్జన (ఓడీఎఫ్) నిరోధ వారోత్సవాల్లో భాగంగా బాపులపాడులో గురువారం ప్రదర్శన నిర్వహించారు. సర్పంచ్ కాకాని అరుణ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యాలయం నుంచి ప్రారంభమైన ప్రదర్శన జంక్షన్ పురవీధుల గుండా సాగింది. ఈ సందర్భంగా చెట్లు నాటండి, పర్యావరణాన్ని రక్షించండి, బహిరంగ మలవిసర్జన వద్దంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో కాకాని అరుణ మాట్లాడుతూ బహిరంగ మల విసర్జన సాంఘిక దురాచారమన్నారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత మరుగుదొడ్లను వినియోగించాలని కోరారు.



బాపులపాడులో స్వచ్ఛ ప్రదర్శన



పాస్‌పుస్తకాలు అందజేస్తున్న తహసీల్దార్, చలసాని

పట్టాదార్ పాస్‌పుస్తకాలు అందజేత

హనుమాన్‌జంక్షన్ రూరల్: బాపులపాడు మండలం కాకులపాడు, రామన్నగూడెం గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు.

గురువారం కాకులపాడు పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులో పట్టాదార్ పాస్‌పుస్తకాలను అందించారు. జిల్లా తెలుగు రైతు సంఘం అధ్యక్షుడు చలసాని ఆంజనేయులు ఆధ్వర్యంలో జరిగిన సదస్సులో 15 పాస్‌పుస్తకాలు అందించగా 33 రెవెన్యూ అర్జీలు అందినట్లు తహసీల్దార్ కలగర గోపాలకృష్ణ తెలిపారు. రామన్నగూడెంలో 15అర్జీలు అందినట్లు అధికారులు వివరించారు. ప్రధానంగా గ్రామాల్లో ఇన్‌పుట్ సబ్సిడీ అందించాలని రైతులు విజ్ఞప్తి చేశారు. దీంతో చలసాని, తహసీల్దార్‌లు ఉన్నతాధికారులతో చర్చించారు. వీలైనంత త్వరలో ఇన్‌పుట్ సబ్సిడీ అందిస్తామని హామీ ఇచ్చారు. 700మంది రైతులకు రూ.83లక్షలు ఇన్‌పుట్ సబ్సిడీ అందాల్సి ఉన్నట్లు అధికారులు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, స్థానిక నాయకులు, రైతులు పాల్గొన్నారు.



బంద్‌లో ఎస్‌ఎఫ్ఐ నాయకులు, విద్యార్థులు

విద్యా రంగ సమస్యలు పరిష్కరించాలి

గన్నవరం : విద్యా రంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించటంలో ప్రభుత్వం విఫలమైందని ఎస్‌ఎఫ్ఐ, ఎఐఎస్‌ఎఫ్ నాయకులు విమర్శించారు. విద్యార్థి సంఘాల ఇచ్చిన పిలుపు మేరకు మండలంలో ప్రభుత్వ, ప్రయివేట్ విద్య సంస్థలను మూయించారు. ఈ సందర్భంగా నాయకులు రాజా, వేణు, అనిల్‌కుమార్ మాట్లాడుతూ రా ష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్న ప్రభుత్వం పట్టించుకోకపోవటం దారుణమన్నారు.

గృహ నిర్మాణాలకు ముందుకు రండి

ఈడుపుగల్లు (కంకిపాడు): సొంత ఇంటి కల నిజం కావాలన్న లక్ష్యంతో ప్రభుత్వం చేపడుతున్న ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని గృహ నిర్మాణ శాఖ డీఈ రవికాంత్ అన్నారు. ఈడుపుగల్లు పంచాయతీ కార్యాలయంలో ఎన్టీఆర్ హౌసింగ్ గ్రామ సభ గురువారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో మొదటి విడత 1250 గృహాలు మంజూరు చేయగా రెండో విడతలో మరో 1250 మంజూరు చేయనున్నట్లు తెలిపారు. ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకానికి ఎంపికైన లబ్ధిదారులు తక్షణం నిర్మాణ పనులు చేపట్టాలని కోరారు. డిప్యూటీ సీఈవో ఎం.కృష్ణమోహన్, సర్పంచ్ షేక్ మాబు సుభాని, ఎంపీటీసీ సభ్యురాలు అనుమోలు ఝాన్సీలక్ష్మి, కార్యదర్శి జొన్నలగడ్డ మురళీకృష్ణ, టీడీపీ నాయకుడు పుట్టగుంట రవి పాల్గొన్నారు.

వైద్యం, ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి



రోగులతో మాట్లాడుతున్న అధికారి

కంకిపాడు: వైద్యం, ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సామాజిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులను మండల ప్రత్యేకాధికారి వెంకట రమణారెడ్డి ఆదేశించారు. స్మార్ట్ వార్డు, స్మార్ట్ విలేజ్‌లో భాగంగా వివిధ గ్రామాల్లో గురువారం ఆయన విస్తృ తంగా పర్యటించారు. అంగన్ వాడీ కేంద్రా లు, జిల్లా పరిషత్, ప్రాథమిక పాఠశాలలు, సామాజిక ఆరోగ్య కేంద్రంలో పర్యటించి స్థానికుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ మండలంలో డెంగ్యూ కేసులు నమోదు కాలేదన్నారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో వైద్యులు కావాలనే డెంగ్యూ అంటూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని చెప్పారు. ప్రభుత్వాసుపత్రిలో చూపించుకోవాలని తెలిపారు.

వాటర్ పైప్ ధ్వంసం

ముస్తాబాద(గన్నవరం) : మండల పరిధిలోని ముస్తాబాద హైస్కూల్ దగ్గరలో పంచాయతీ వాటర్ పైప్ ధ్వంసం కావటంతో ఆ ప్రాంతానికి నీటి సరఫరా నిలిచిపోయింది. స్థానికులు నీటి కోసం ఇబ్బందులు పడుతున్నారు. దీంతో సమస్యను టీడీపీ కార్యకర్తలు పీఏసీఎస్ అధ్యక్షుడు మేచినేనిబాబు దృష్టికి తీసుకువెళ్లారు. గురువారం రాత్రి మూడు వాటర్ ట్యాంకులతో నీటిని అందజేశారు.

జీవీఆర్ ఆధ్వర్యంలో బాబు పంపిన ట్యాంకర్ల ఆ ప్రాంత వాసులకు నీటిని అందజేసి ఇబ్బంది లేకుండా చూశారు. వాటర్ పైప్ సమస్య పరిష్కారం అయ్యేంత వరకూ ఉదయం, సాయంత్రం వాటర్ ట్యాంకులతో నీటిని సరఫరా చేస్తామని జీవీఆర్ తెలిపారు.

వ్యక్తిగత రుణాల మంజూరుకు బ్యాంకర్లు సహకరించాలి

పెనమలూరు: వ్యక్తిగత రుణాల మంజూరు బ్యాంకర్లు సహకరించాలని మండల ప్రత్యేకాధికారి కృష్ణకుమారి తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బ్యాంకర్ల సమావేశం గురువారం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపు వర్గాల వారికి ఈ నెల 15 నుంచి ఇంటర్వ్యూలు జరిపి వ్యక్తిగత రుణాలు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. అందుకు బ్యాంకర్లు సెలక్షన్ కమిటీ వారు అభ్యర్థుల ఎంపికలో తగు జాగ్రత్తలు తీసుకొని అర్హులకు రుణాలు ఇవ్వాలన్నారు. వ్యక్తిగత రుణదారులు అర్జీలు పెట్టుకోవచ్చన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో విమాదేవి తదితరులు పాల్గొన్నారు.

ఇక్కడ కాసేపైనా ఉండగలరా!

• కంకిపాడు బస్టాండ్ సెంటర్‌లో పొంగిపొర్లుతున్న డ్రెయిన్ • పట్టించుకోని పంచాయతీ, ఆర్టీసీ అధికారులు

కంకిపాడు: స్థానిక బస్టాండ్ సెంటర్‌లో డ్రెయినేజీ పొంగిపొర్లుతోంది. డ్రెయినేజీ నిండి మురుగు నీరు బయటకు ప్రవహిస్తుండటంతో దోమల ఆవాస కేంద్రాలుగా మారుతున్నాయి. అసలే ఈ ప్రాంతంలో ఆటోలు, బస్సులు, ద్విచక్ర వాహనాలు అధిక సంఖ్యలో రాకపోకలు సాగిస్తుంటాయి. నిత్యం జిల్లాకు చెందిన ముఖ్య ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు విజయవాడ - మచిలీపట్నం పర్యటిస్తుంటారు. అయినా మురుగునీరు పారుదలకు చర్యలు తీసుకోవల్సిన పంచాయతీ అధికారులు, పర్యవేక్షించాల్సిన ఆర్టీసీ అధికారులు నిమ్మకుండిపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు దృష్టి సారించి పొంగిపొర్లుతున్న డ్రెయినేజీ సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

దుర్వాసన భరించలేకపోతున్నాం



ప్రధాన సెంటర్‌లో డ్రెయినేజీ పొంగి పొర్లుతున్నా పట్టించుకునే వారే కరువయ్యారు. ఆర్టీసీ బస్సులు వెళ్తున్నప్పుడు రోడ్డుపై నడిచే ప్రయాణికులపై మురుగు నీరు పడి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు ఆటోలు, ద్విచక్ర వాహనాలు సైతం డ్రెయినేజీలో పడిపోతున్నాయి.
- తాడంకి నరేష్



డ్రెయిన్ పొంగి రోడ్డుపైకి చేరిన మురుగు



బాధితులకు చెక్కులు అందజేస్తున్న ప్రజాప్రతినిధులు

సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

పోరంకి (పెనమలూరు): సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను పోరంకి ఎమ్మెల్యే కార్యాలయంలో బాధితులకు ఎంపీపీ బొర్రా కనకదుర్గ గురువారం అందజేశారు. యనమలకుదురుకు చెందిన ఎం.సుజాతకు రూ.30 వేలు, కానూరుకు చెందిన కొమ్మినేని దుర్గజ్యోతికి రూ.2.50 లక్షలు, కానూరుకు చెందిన అబ్దుల్ మజీదేవికి రూ.1.8 లక్షలు, తాడిగడపకు చెందిన షేక్ షబ్బీర్‌కు రూ.1.76 లక్షలు చొప్పున చెక్కులు అందజేశారు. జడ్పీటీసీ సభ్యుడు బొగ్గవరపు శ్రీనివాసరావు, వైస్ ఎంపిపి కోయా ఆనందప్రసాద్, ఆయా గ్రామాల టీడీపీ అధ్యక్షులు పాల్గొన్నారు.



చెత్తను తొలగిస్తున్న పంచాయతీ సిబ్బంది

బందరు కాలువ గట్టుపై చెత్త తొలగింపు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

పెనమలూరు: గ్రామంలోని ప్రధాన రహదారి పక్కనే బందరు కాలువ గట్టుపై డంపింగ్ చేసిన చెత్తను గురువారం పంచాయతీ సిబ్బంది తొలగించారు. బందరు కాలువ వంతెన పక్కన చెత్తాచెదారాన్ని పడవేయడంతో కుళ్లి తీవ్ర దుర్గంధం వ్యాపిస్తోంది. చెత్త బందరు కాలువలోకి వెళ్లి నీరు కలుషితమవుతోంది. దీనిపై ఆంధ్రజ్యోతిలో 'డంపింగ్ యార్డులా బందరు కాలువ' శీర్షికన ప్రచురితమైన కథనానికి పంచాయతీ అధికారులు స్పందించారు. గ్రామ కార్యదర్శి కోటేశ్వరరావు చెత్తను తొలగించి ట్రక్కులతో డంపింగ్ యార్డుకు తరలించారు. స్థానికులు ఊపిరిపీల్చుకున్నారు.



మాట్లాడుతున్న గృహ నిర్మాణ శాఖ డీఈ రవికాంత్

గృహ నిర్మాణాలకు ముందుకు రండి

ఈడుపుగల్లు (కంకిపాడు): సొంత ఇంటి కల నిజం కావాలన్న లక్ష్యంతో ప్రభుత్వం చేపడుతున్న ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని గృహ నిర్మాణ శాఖ డీఈ రవికాంత్ అన్నారు. ఈడుపుగల్లు పంచాయతీ కార్యాలయంలో ఎన్టీఆర్ హౌసింగ్ గ్రామ సభ గురువారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో మొదటి విడత 1250 గృహాలు మంజూరు చేయగా రెండో విడతలో మరో 1250 మంజూరు చేయనున్నట్లు తెలిపారు. ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకానికి ఎంపికైన లబ్ధిదారులు తక్షణం నిర్మాణ పనులు చేపట్టాలని కోరారు. డిప్యూటీ సీఈవో ఎం.కృష్ణమోహన్, సర్పంచ్ షేక్ మాబు సుభాని, ఎంపీటీసీ సభ్యురాలు అనుమోలు రూప్లీలక్ష్మి, కార్యదర్శి జొన్నలగడ్డ మురళీకృష్ణ, టీడీపీ నాయకుడు పుట్టగుంట రవి పాల్గొన్నారు.

జగన్ అక్రమాస్తులపై నోరు మెదపరే!

కానూరు (పెనమలూరు రూరల్): సీబీఐ విచారణలో బయట పడిన వైసీపీ అధినేత జగన్ అక్రమాస్తులపై ఎందుకు నోరు మెదపడం లేదని దుర్గగుడి కమిటీ సభ్యుడు వెలగపూడి శంకరబాబు ప్రశ్నించారు. నంద్యాల ఉప ఎన్నికల ప్రచారంలో వైసీపీ చేపట్టిన రోడ్ షోలో సీఎం చంద్రబాబులా తన దగ్గర డబ్బు లేదని చేసిన జగన్ వ్యాఖ్యలపై మండిపడ్డారు. కానూరు అశోక్ నగర్‌లోని పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ చంద్రబాబు చేస్తున్న అభివృద్ధి పనులను ప్రజలు ప్రత్యక్షంగా చూస్తున్నారన్నారు. ఎవరివి మాయమాటలో ప్రజలే చెబుతారన్నారు. సమావేశంలో యనమలకుదురు పార్టీ నేతలు పాల్గొన్నారు.



విద్యార్థులకు టైలు, బెల్టులు అందజేస్తున్న ఎంపీపీ కనకదుర్గ

'ప్రభుత్వ' విద్యార్థులకు మంచి భవిష్యత్

పోరంకి (పెనమలూరు): ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మంచి భవిష్యత్ ఉంటుందని ఎంపీపీ బొర్రా కనకదుర్గ అన్నారు. పోరంకిలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు హెచ్ఎం వెంకటేశ్వరరెడ్డి, సునీత టైలు, బెల్టులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన ఎందరో ఉన్నత పదవుల్లో ఉన్నారన్నారు. ప్రభుత్వం పాఠశాలలకు అన్ని వసతులు, విద్యార్థులకు సకల సౌకర్యాలు కల్పిస్తుందన్నారు. జడ్పీటీసీ సభ్యుడు బొగ్గవరపు శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ కోయా ఆనందప్రసాద్, ఎంఈవో కనక మహలక్ష్మి, విద్యా కమిటీ చైర్మన్ నాగలక్ష్మి, గట్టు గోపాలరావు పాల్గొన్నారు.



దావులూరులో అర్జీలు పరిశీలిస్తున్న తహసీల్దార్ ఎల్లారావు

మీ ఇంటికి - మీభూమికి స్పందన

దావులూరు (కంకిపాడు): వివిధ గ్రామాల్లో నిర్వహిస్తున్న మీ ఇంటికి - మీ భూమి కార్యక్రమానికి రైతులు, ప్రజల నుంచి స్పందన వస్తుందని తహసీల్దార్ ఎల్లారావు తెలిపారు. దావులూరులో మీ ఇంటికి - మీ భూమి గ్రామ సభ గురువారం జరిగింది. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ సభలో వచ్చి న సమస్యలను తక్షణ పరిష్కార దిశగా ప్రయత్నిస్తున్నామన్నారు. కార్యక్రమం లో సర్వేయర్ వెంకటేశ్వర్లు, ఆర్ఐ సురేష్ తదితరులు పాల్గొన్నారు.



అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న ఇండియన్ దళిత క్రిస్టియన్ రైట్స్ ప్రతినిధులు

దళిత క్రైస్తవులను ఎస్సీలుగా గుర్తించాలి

కంకిపాడు: దళిత క్రైస్తవులను ఎస్సీలుగా గుర్తించాలని ఇండియన్ దళిత క్రిస్టియన్ రైట్స్ జాతీయ అధ్యక్షుడు పరికె వరప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బ్లాక్ డేను పురస్కరించుకొని స్థానిక లాకు రోడ్డులోని అంబేద్కర్ విగ్రహం వద్ద గురువారం నల్ల బ్యాడ్జీలతో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1950 ప్రెసిడెన్షియల్ యాక్ట్‌ను సవరించి దళితులకు 30 శాతం రిజర్వేషన్ కల్పించాలన్నారు. క్రిస్టియన్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి రూ.1000 కోట్లు నిధులు కేటాయించాలన్నారు. సిక్కు, బౌద్ధ మతంలోని క్రిస్టియన్లకు కూడా రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. రాజధానిలో ప్రతి క్రైస్తవ మిషనరీకి పది ఎకరాల భూమి కేటాయించాలన్నారు. కార్యక్రమంలో శ్రీధర్, కె.ఇమ్మానుయేలు, డి.ఏలియా రాజు, ఎన్.సోమేశ్వరరావు, జె.జోసఫ్, కె.లాజర్, సంసోన్, జోసఫ్, జె.రాజగోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

ఆహార సలహా కమిటీ సమావేశం నేడు

పెనమలూరు: జాతీయ ప్రజా పంపిణీ పథకం అమలు తీరుపై మండలస్థాయి ఆహార సలహా కమిటీ సమావేశం శుక్రవారం తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు తహసీల్దార్ మురళీకృష్ణ తెలిపారు. సాయంత్రం 5 గంటలకు జరిగే సమావేశానికి విజయవాడ రెవెన్యూ డివిజినల్ అధికారి అధ్యక్షత వహిస్తారన్నారు. అన్ని రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు తప్పక హాజరు కావాలని ఆయన కోరారు.

ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి



సీహెచ్‌సీలో రోగులతో మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి రమణారెడ్డి

కంకిపాడు: ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక చూపించాలని సామాజిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులను మండల ప్రత్యేకాధికారి వెంకట రమణారెడ్డి ఆదేశించారు. స్మార్ట్ వార్డు, స్మార్ట్ విలేజ్‌లో భాగంగా వివిధ గ్రామాల్లో గురువారం ఆయన విస్తృతంగా పర్యటించారు. అంగన్‌వాడీ కేంద్రాలు, జిల్లా పరిషత్, ప్రాథమిక పాఠశాలలు, సామాజిక ఆరోగ్య కేంద్రంలో పర్యటించి స్థానికుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో డెంగ్యూ కేసులు నమోదు కాలేదన్నారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో వైద్యులు కావాలనే డెంగ్యూ అంటూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని చెప్పారు. ప్రైవేట్ ఆసుపత్రిలో డెంగ్యూ అని చెప్పినా ప్రభుత్వాసుపత్రిలో పునఃపరిశీలించుకోవాలన్నారు. మండల వైద్యాధికారి చిత్ర, కంకిపాడు కార్యదర్శి ఐ.సుధాకర్ బాబు పాల్గొన్నారు.

150 మందికి వైద్య పరీక్షలు

ఉయ్యూరు: స్థానిక 19వ వార్డులో యార్లగడ్డ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో 150 మందికి వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు. డయాబెటిక్ లక్షణాలు, వ్యాధి రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు, వ్యాధి వచ్చిన తరువాత పాటించాల్సిన ఆహార నియమాలు, వ్యాయామం తదితర అంశాలను లతా డయాబెటిక్ సెంటర్ వైద్యులు వివరించారు. డెంగ్యూ వ్యాధి నివారణకు హోమియో మందులు పంపిణీ చేశారు. స్థానిక ముస్లిం నాయకుడు మొయిద్దీన్ శిబిరాన్ని ప్రారంభించారు.

అవినీతి లెక్క తేలింది

• 2015 ఆగస్టు నుంచి 2017 మార్చి వరకు రూ.21.91 లక్షలు
• డీఎల్పీవోకి అందిన నివేదిక

యనమలకుదురు (పెనమలూరు రూరల్): యనమలకుదురు పంచాయతీలో జరిగిన అవినీతి లెక్క తేలింది. జిల్లాలో ఎక్కడా లేని విధంగా వరుసగా ఇక్కడ ఐదుగురు కార్యదర్శులు అవినీతి ఆరోపణలపై సస్పెన్షన్‌కు గురయ్యారు. అందులో కొంతమందికి తిరిగి పోస్టింగ్‌లు ఇచ్చినప్పటికీ హైకోర్టులో కేసు పెండింగ్‌లో ఉం ది. ఇక్కడ పనిచేసిన కార్యదర్శులు యథావిధిగా అవినీతికి పాల్పడ్డారు. కుళాయి కనెక్షన్‌లు, బ్లీచింగ్ పౌడర్‌ల నుంచి నకిలీ ఇంటి ప్లాన్ల వరకు అడ్డదారుల్లో సొమ్ము చేసుకున్నారు. మనుగడలోని షాపుల పేర్లతో రశీదులు చూపించి స్టేషనరీ కొనుగోళ్ల పేరుతో రూ.వేలు పక్కదారి పట్టించారు. ఈ పంచాయతీలో జరుగుతున్న



అవినీతిపై విచారించాలని ఉప సర్పంచ్ ముప్పవరపు నారాయణ అనేకసార్లు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. పంచాయతీలో జరుగు తున్న అవినీతిని అరికట్టడంలో అందరూ విఫలమవుతున్నారని ఇటీవల ఈవోఆర్డీ సీతారామరాజు డీఎల్పీవో చంద్రశేఖర్‌కు తాజాగా నివేదిక అందించారు.

2015 నుంచి 2017 వరకు ఇలా!

ఇంటి పన్నుల్లో అవకతవకలు, పంచాయతీ నిధుల దుర్వినియోగంపై ఇటీవల ఉప సర్పంచ్ నారాయణ జిల్లా పంచాయతీ అధికా రికి ఫిర్యాదు చేశారు. దీనిపై విచారణ చేయాల్సిందిగా డీపీవో ఆదే శాలు జారీ చేశారు. మండల ఈవోఆర్డీ సీతారామరాజు 2015 ఆగస్టు నుంచి 2017 మార్చి వరకు రికార్డులు స్వాధీనం చేసుకుని విచారించారు. ఇంటి పన్నుల తాలూకా వసూలు చేసి పంచాయతీకి జమ చేయనవి రూ.90,580 కాగా, నిబంధనలకు విరుద్ధంగా ఖర్చు చేసినవి రూ.21,00,541 మొత్తం రూ.21,91,421 అవినీతి జరిగినట్లు తేల్చి నివేదికను డీఎల్పీవో చంద్రశేఖర్‌కు సమర్పిచారు. 2015 ఆగస్టు నుంచి 2017 మార్చి వరకు కార్యదర్శిగా వి.కృపాకుమార్, సర్పంచ్‌గా ఎం.సుభద్రలు ఉన్నట్లు నివేదికలో పేర్కొన్నారు.

నిధులు ఎపుడు రికవరీ చేస్తారు?



గతంలో పనిచేసిన కార్యదర్శులు బ్రహ్మం, శ్రీనివాసరావు, ఉమామహేశ్వరరావు, రమేష్‌లు రూ.1.34 కోట్లు అవినీతికి పాల్పడినట్లు పంచాయతీ అధికారులు హైకోర్టులో నివేదిక సమర్పించారు. దీనిపై విచారణ ఇంకా కొనసాగుతోంది. అనంతరం కార్యదర్శిగా పనిచేసిన రామకోటేశ్వరరావు రూ.53 లక్షలు అవినీతికి పాల్పడినట్లు డీపీవో కలెక్టర్‌కు నివేదిక అందించారు. దీనిపై ఆయన సస్పెండ్ అయ్యారు. ఈ నిధులను రికవరీ చేసే వరకు పోరాడతా! అవసరమైతే ఉన్నతాధికారులపై హైకోర్టులో క్రిమినల్ కేసులు పెడతా.

- ముప్పవరపు నారాయణ, ఉప సర్పంచ్

నివేదికను ఇంకా పరిశీలించలేదు

నివేదిక మూడు రోజుల క్రితం అందింది. కలెక్టర్ సమావేశాల్లో బిజీగా ఉంటున్నాం. దానిని ఇంకా పరిశీలించలేదు. క్షుణ్ణంగా పరిశీ లించిన తరువాత నిర్ణయం తీసుకుంటాం. దీనితో పాటు మరికొన్ని రికార్డులు కూడా పరిశీలించాల్సి ఉంది. వాటిని కూడా పరిశీలించి తదుపరి వివరాలు వెల్లడిస్తాం.

- చంద్రశేఖర్, డీఎల్పీవో



గౌరంగబాబును సత్కరిస్తున్న టీడీపీ నాయకులు

సీఎంను విమర్శిస్తే సహించం

కానూరు (పెనమలూరు రూరల్): రాష్ట్రాభివృద్ధికి నిరంతరం శ్రమిస్తున్న సీఎం చంద్రబాబును విమర్శిస్తే సహించబోమని టీడీ పీ నేతలు తెలిపారు. తులసీనగర్‌లో కానూరు టీడీపీ గ్రామ కమిటీ సమావేశం గురువారం జరిగింది. గ్రామ అధ్యక్షుడు దోనేపూడి రవికిరణ్ అధ్యక్షత వహించారు. కనకదుర్గ గుడి దేవస్థాన కమిటీ చైర్మన్ యలమంచిలి గౌరంగబాబు మాట్లాడుతూ సీఎం చంద్ర బాబుపై వైసీపీ అధినేత జగన్ అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. జగన్ నేర, అవినీతి చరిత్ర రాష్ట్ర ప్రజలకు తెలుసని ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదన్నారు. నంద్యాల ఉప ఎన్నికల్లో వైసీపీ ఓటమి ఖాయమన్నారు. ఓటమి భయంతో జగన్‌కు మతి భ్రమించి ఇష్టానుసారంగా వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా గౌరంగ బాబును నాయకులు సత్కరించారు. జడ్పీటీసీ సభ్యుడు బొగ్గవరపు శ్రీనివాసరావు, కోయ ఆనంద ప్రసాద్, వెలగపూడి శంకరబాబు, అన్నే శ్రావణ్ కుమార్, కణజం వెంకటేశ్వరరావు, బుల్లబ్బాయ్, మొక్కపాటి సతీష్, కోసూరి రమేష్, ఉస్నెల ప్రభావతి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పోలీసుల అదుపులో దొంగ

కానూరు (పెనమలూరు): కానూరు కార్మెల్ చర్చిలో కానుకల హుండీని పగులగొట్టేందుకు ప్రయత్నించిన దొంగను చర్చి నిర్వాహకులు పట్టుకొని పోలీసులకు అప్పగించారు. తాడిగడప శ్రీనివాసనగర్‌కు చెందిన వి.రాజేష్ అతని స్నేహితుడు కలిసి కార్మెల్ చర్చిలో కానుకల హుండీని పగులకొట్టే ప్రయత్నం చేయగా నిర్వాహకులు పట్టుకొని పోలీసులకు అప్పగించారు. వారు సీసీఎస్ పోలీసులకు అప్పగించారు.

గోపి కుటుంబానికి ఇచ్చిన హామీలు అమలు చేయాలి

గొడవర్రు (కంకిపాడు): పెత్తందారు చేతిలో హతమైన పాలేరు పేరుమోగిన గోపి కుటుంబానికి తహసీల్దార్ ఇచ్చిన హామీలను పక్కాగా అమలు చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి అక్కినేని వనజ డిమాండ్ చేశారు. గొడవర్రులో హత్యకు గురైన గోపి మృతదేహాన్ని సీపీఐ జిల్లా నాయకులు, బహుజన సమాజ్ పార్టీ నాయకులు గురువారం సందర్శించి కుటుంబానికి సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా వనజ మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేళ్లయినా ఇంకా భూస్వాముల ఆగడాలకు అడ్డూఅదుపు లేకుండా పోయిందన్నారు. పోలీసులు రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా నిష్పక్షపాతంగా కేసు దర్యాప్తు చేయాలని కోరారు. గోపి మృతదేహాన్ని సీపీఐ జిల్లా నాయకులు నార్ల వెంకటేశ్వరరావు, మేరుగ విజయ్ కుమార్, బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గుదె జయప్రకాష్, నియోజకవర్గ అధ్యక్షురాలు ఎ.శివపార్వతి, ప్రధాన కార్యదర్శి వి.రాజు, గుమ్మడి కోటేశ్వరరావు తదితరులు సందర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు.

పోలీసుల అదుపులో బోస్ ?

గొడవర్రులో గోపిని హత్య చేసిన నిందితుడు బొబ్బా బోసును పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు విశ్వశనీయ సమాచారం. హత్య జరిగిన వెంటనే బోసును పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. రహస్య ప్రదేశంలో ఉంచి విచారిస్తున్నట్లు సమాచారం.

విచక్షణా రహితంగా చెట్లు నరికివేత



ముక్కలు చేసిన చెట్ల కొమ్మలు

యనమలకుదురు (పెనమలూరు రూరల్): పర్యావరణ పరిరక్షణకు చెట్లు పెంచాలని ప్రభుత్వం ప్రచారం చేస్తున్నా.. కొంతమంది స్వార్థపరులు అవగాహన రాహిత్యంతో విచక్షణా రహితంగా నరికివేస్తున్నారు. యనమలకుదురు డొంకరోడ్డు సరిహద్దులో రహదారి పక్కన రెండు భారీ వృక్షాలను గురువారం ఓ వ్యక్తి యంత్ర పరికరాలతో నరికివేశాడు. కొమ్మలను ముక్కలుగా అమ్మకానికి ట్రాక్టర్లలోకి లోడ్ చేస్తుండగా సమాచారం అందుకున్న టీడీపీ నేతలు మొక్కపాటి శ్రీనివాస్, వల్లూరి అన్నపూర్ణ, విజయ, కొండ, సిహెచ్.ప్రసాద్‌లు రవాణాను అడ్డుకున్నారు. అనంతరం చెట్లను నరికివేసిన వ్యక్తిపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు ఆ వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు.

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

ఉయ్యూరు: పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించడం అలవాటు చేసుకోవాలని ఉయ్యూరు ఆర్టీసీ డిపో మేనేజర్ రత్నకుమార్ అన్నారు. డిపో ఉద్యోగి రత్నగిరి తన కుమార్తె పుట్టిన రోజును పురస్కరించుకుని బస్టాండ్ ఆవరణలో ఉద్యోగులచే గురువారం మొక్కలు నాటించారు. ఈ సందర్భంగా రత్నగిరిని డీఎం అభినందించి అందరూ ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఆప్పాజీ, సిద్ధయ్య ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

నేటి నుంచి ఈడుపుగల్లులో 144 సెక్షన్

కంకిపాడు: ఈడుపుగల్లులో ఈ నెల 11వ తేదీ నుంచి 15 రోజుల పాటు 144 సెక్షన్ అమలు చేయనున్నట్లు ఎస్సై హనీష్ బాబు తెలిపారు. స్థానిక విలేకరులతో గురువారం ఆయన మాట్లాడుతూ మండల మెజిస్ట్రేట్ ఆదేశాల మేరకు ఈడుపుగల్లులో 15 రోజుల పాటు 144 సెక్షన్ అమలు చేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. అనుమతి లేకుండా ఎక్కడా సమావేశాలు నిర్వహించకూడదని, నలుగురు వ్యక్తులు కలిసి నిలబడకూడదన్నారు.

ఉపాధ్యాయుల పదోన్నతులు చేపట్టాలి

కంకిపాడు: ఉమ్మడి సర్వీస్ రూల్స్‌కు అనుగుణంగా పదోన్నతులు చేపట్టాలని ఎస్‌పీఎల్ చీఫ్ సెక్రటరీ ఆదిత్యానందాస్‌ను గురువారం కలిసి విజ్ఞాపనపత్రం అందించినట్లు తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కార్యదర్శి బొర్రా ప్రదీప్ చెప్పారు. అనంతరం కంకిపాడులో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించటంలో ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేశారన్నారు. ఉమ్మడి సర్వీస్ రూల్స్‌కు అనుగుణంగా పదోన్నతులు కూడా వెంటనే చేపట్టాలని కోరారు. టీఎన్‌యూఎస్ జిల్లా అధ్యక్షుడు కొనకళ్ల రెడ్డయ్య, ప్రధాన కార్యదర్శి తలశిల శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు డి.పి.ఆర్.కె.నాయుడు, స్టాలిన్ తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్‌పై సీఆర్డీఏ బృందం పరిశీలన



ఉయ్యూరు: ఉయ్యూరులో ట్రాఫిక్ ఇతర అంశాలపై సీఆర్డీఏ అధికారులతో కలసి జపాన్ కంపెనీకి చెందిన ప్రతినిధి గురువారం పరిశీలించారు. పట్టణంలో ప్రధాన రహదారులతో పాటు శివాలయం రోడ్డు, పాత స్టేట్ బ్యాంక్ రోడ్డులను చూశారు. పార్కింగ్, రోడ్డు పక్క వ్యాపారుస్థులు, వాహనాల పార్కింగ్ తదితర సమస్యలను పరిశీలించి వెళ్లారు. పట్టణంలో ట్రాఫిక్, ఇతర సమస్యలను ఎస్సై రాంబాబు వివరించారు.

20వ తేదీలోగా రిటర్న్స్ దాఖలు చేయాలి

ఉయ్యూరు: జూలై నెలకు సంబంధించి జీఎస్టీ ఆర్ 3బీని ఈ నెల 20వ తేదీలోగా ఆన్‌లైన్‌లో దాఖలు చేయాలని స్టేట్ ట్యాక్స్ అసిస్టెంట్ కమిషనర్ ఎ.విజయ భాస్కర్ అన్నారు. జీఎస్టీపై వ్యాపా రస్థులు, అకౌంటెంట్లకు ఆర్యవైశ్య ప్రార్థన మందిరంలో గురువారం అవగాహన సమావేశం నిర్వహించారు. జీఎస్టీ రిటర్న్స్ 3బీ ఆన్‌లైన్‌లో ఏ విధంగా దాఖలు చేయాలో వివరించారు. అనంతరం వ్యాపారస్థుల సందేహాలను నివృత్తి చేశారు. డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ డి.సాంబశివరావు, ఎం.లక్ష్మి, జీటీవోలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే డైరీ



ఎమ్మెల్యే జలీల్‌ఖాన్ శుక్రవారం నగరంలో జరిగే పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు. అనంతరం ప్రజలకు కార్యాలయంలో అందుబాటులో ఉంటారు.

ఎమ్మెల్సీ డైరీ



ఎమ్మెల్సీ వెంకన్న శుక్రవారం నగరంలో జరిగే కార్యక్రమాల్లో పాల్గొంటారు. అనంతరం ప్రజలకు కార్యాలయంలో అందుబాటులో ఉంటారు.

క్లిక్.. పోస్ట్

Click.. Post

వన్‌టౌన్, కుమ్మరిపాలెం, విద్యాధరపురం, భవానీపురం, కబేళా, పాలప్రాజెక్టు, కొత్తపేట, చిట్టినగర్, పాతరాజరాజేశ్వరిపేట, కేదారేశ్వరపేట తదితర ప్రాంతాల్లో సమస్యలు మీ దృష్టికి వచ్చిన వెంటనే ఫొటో తీసి వాట్సాప్ ద్వారా ఆంధ్రజ్యోతికి పంపవచ్చు. మీ పేరు, ప్రాంతం తప్పనిసరిగా తెలియజేయాలి.

వాట్సాప్ నెంబర్ 9700255566 -చిట్టినగర్

తీయించారు.. పరిష్కరించారు..

● ఐరన్ రాడ్లు, ఆక్రమణల తొలగింపు

● పాతబస్తీలో ట్రాఫిక్ పోలీసులు, నగరపాలక సంస్థ అధికారుల ప్రత్యేక డ్రైవ్



భావనారాయణ వీధిలో ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించిన వాహనదార్ల పై కేసు నమోదు చేస్తున్న ట్రాఫిక్ పోలీసులు

వన్‌టౌన్ : నగరం విస్తరిస్తోంది.. ట్రాఫిక్ అధికమవుతోంది... కొందరేమో రహదారులను ఆక్రమించుకుని వ్యాపారాలు చేస్తుండటంతో వన్‌టౌన్ రోడ్లు ఇరుగ్గామారుతున్నాయి. పాతబస్తీకి, దుర్గగుడికి ఇతర ప్రాంతాల నుంచి జనాల రాకపోకలు బాగా పెరిగాయి. దీంతో తరచూ ట్రాఫిక్ సమస్యలు ఎదురవు తున్నాయి. ఈ ఇబ్బందులు తీర్చడానికి సీపీ సవాంగ్ ప్రత్యేక దృష్టి సారించారు. పాతబస్తీలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి వన్‌ట్రాఫిక్ పోలీసు అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. అందులో భాగంగా రెండు రోజుల నుంచి వన్‌ట్రాఫిక్ ఏసీపీ మురళీకృష్ణ, నగర పాలక సంస్థ అధికారులు సంయుక్తంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా చిట్టూరి కాంప్లెక్స్ ఏరియా, భావనారాయణ వీధి సమీపంలో కందుల వారివీధి, కాన్వెంట్ వీధుల్లో రోడ్ల పై అడ్డగా వున్న ఇనుప రాడ్లు, నాపరాళ్ళ, ఆక్రమించి ఏర్పాటుచేసిన దుకాణాలను తొలగించారు. వస్త్రలత బస్‌షెల్టర్ వద్ద ఆటోలు నిలపకుండా ప్రత్యేక ట్రాఫిక్ కోన్స్‌ను ఏర్పాటు చేశారు. బస్సులు ఆపడానికి ప్రత్యేక ప్రాంతాలు కేటాయించారు. ట్రాఫిక్ పోలీసులు సూచించిన ప్రదేశాల్లో ఆటోలు నిలుపు చేయాలని ఏసీపీ ఆటో డ్రైవర్లకు సూచించారు.

పలువురు గూడ్స్ డ్రైవర్లకు జరిమానా

పాతబస్తీ ఐరన్ సెంటర్ సమీపంలోని మెయిన్ రోడ్డు మధ్యలో గూడ్స్ ఆటోలు ఆపి దుకాణాల్లోకి సరుకులు దిగుమతి చేస్తూ ట్రాఫిక్‌కు అంతరాయం కల్పిస్తున్న డ్రైవర్లపై గురువారం ట్రాఫిక్ ఎస్సై మురళీకృష్ణ కేసు నమోదు చేసి జరిమానా విధించారు. కార్యక్రమంలో వన్‌ట్రాఫిక్ సీఐ మహేంద్ర, ఎస్సై మురళీకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

టీకాలు ఇక్కడ వేయించండి



విద్యాధరపురంలో చిన్నారికి టీకా వేస్తున్న వైద్యురాలు, సిబ్బంది

విద్యాధరపురం : తట్టు, రుబెల్లా వ్యాధుల నివారణ కోసం పిల్లలకు టీకా వేయించటానికి 26వ డివిజన్‌లో ప్రత్యేక సెంటర్లు ఏర్పాటు చేసినట్లు కార్పొరేటర్ గుండారపు హరిబాబు అన్నారు. 26వ డివిజన్ పరిధిలో గురువారం టీకాలు వేయడానికి ఏర్పాటు చేసిన పలు సెంటర్లను హరిబాబు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ డివిజన్‌లో రావిచెట్టు సెంటర్ వద్ద, ఎస్ఎంఎస్ స్కూల్, హారిక స్కూల్, సిమెంట్ రోడ్డు, శంకర మఠం, మాలెంపాటి భాస్కరరావు స్కూల్, సంజీవ్‌గాంధీ కాలనీలో సెంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ పార్వతి, డివిజన్ సెక్రటరీ కె.శివ, డాక్టర్ అనురాధ, డాక్టర్ ఆశ, డాక్టర్ సునీల్, ఏఎన్ఎం, ఆశా సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సేవాభావంతో చేస్తే పేరు, ప్రతిష్ట



అవార్డు అందుకున్న ఎన్.సూర్యారావును సత్కరిస్తున్న ఎస్సై మూర్తి ఉపాధ్యాయులు

చిట్టినగర్ : విద్యను వ్యాపారంలా కాకుండా సేవాభావంతో చేస్తే పేరు ప్రతిష్టలు అవే వస్తాయని కొత్తపేట ఎస్సై మూర్తి అన్నారు. ఢిల్లీలో బెస్ట్ ఎడ్యుకేటర్‌గా అవార్డు పొందిన గౌతమ్ హైస్కూల్ ప్రిన్సిపాల్ ఎన్.సూర్యారావుకు గురువారం చిట్టినగర్ స్కూల్ ప్రాంగణంలో అభినందన సభ నిర్వహించారు. పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు సూర్యారావుకు పుష్పగుచ్ఛాలను అందజేసి అభినందించారు. మూర్తి మాట్లాడుతూ ప్రణాళిక, క్రమశిక్షణ ముఖ్యమని, వీటిని పాటిస్తే జీవితంలో ముందుకు సాగవచ్చన్నారు. సూర్యారావు మాట్లాడుతూ అవార్డు అందుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

13న 'సరస్వతీ బీజాక్షరం'

సత్యనారాయణపురం : ముత్యాలంపాడు కోదండ రామాలయంలో ఆదివారం ఉదయం 9గంటలకు త్రిదండి అష్టాక్షరీ సంపత్‌కుమారరామానుజ జీయర్ స్వామి విద్యార్థినీ, విద్యార్థులకు సరస్వతీ బీజాక్షరం లిఖిస్తారని దీంతో జ్ఞాపకశక్తి పెరుగుతుందని ఆలయ నిర్వాహక కమిటీ కన్వీనర్ మందలపర్తి సత్యశ్రీహరి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యాసంస్థలు వచ్చే విద్యార్థుల సంఖ్యను 11వ తేదీ సాయంత్రం లోపు ఫోన్ ద్వారా సమాచారం ఇస్తే ఏర్పాట్లు చేస్తామని పేర్కొన్నారు.

పేద విద్యార్థులను ఆదుకోండి



పేద విద్యార్థి గరే షణ్ముఖకు రూ 20వేల నగదు చెక్కును అందజేస్తున్న జనసేన కార్యకర్త పోతిన వెంకట మహేష్, శీరం వెంకట్రావు

చిట్టినగర్: ప్రతిఒక్కరూ పేద విద్యార్థులను ఆదుకోవాలని జనసేన రాష్ట్ర కార్యకర్త పోతిన వెంకటమహేష్ అన్నారు. ఏపీ నగరాల యువజన సంఘం గౌరవ అధ్యక్షుడు శీరం వెంకట్రావు జన్మదినం పురస్కరించుకొని సంఘం ఆధ్వర్యాన గురువారం పాలప్యాక్టరీ పంక్షన్ హాల్లో గరే షణ్ముఖకు రూ. 20వేల ఆర్థిక సాయం అందించారు. తొలుత సంఘం నేతలతో కలిసి వెంకట్రావు కేక్ కట్ చేశారు. ఆయన మాట్లాడుతూ పుట్టిన రోజులంటూ డబ్బు వృధాగా ఖర్చు చేయకుండా వెంకట్రావు ఓ పేద విద్యార్థి చదువుల నిమిత్తం ఆర్థిక సాయం అందించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో నగరాల మహాలక్ష్మి దేవస్థానం మాజీ అధ్యక్ష కార్యదర్శులు మరుపిళ్ల హనుమంతరావు, అప్పారావు, సంఘం నేతలు బంక గణేష్, తమ్మిన హరిబాబు, మజ్జి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

అదుపు తప్పితే కాల్వలోకే..



ఆర్టీసీ వర్క్‌షాపు నుంచి చెరువు సెంటర్‌కు వెళ్లే దారిలో కల్వర్టుపై రెయిలింగ్ ఏదీ..

కబేళా : స్థానిక ఆర్టీసీ వర్క్‌షాపు నుంచి చెరువు సెంటరుకు వెళ్లే దారిలో కల్వర్టుపై రెయిలింగ్ లేదు. ఇది ప్రమాదకరంగా మారింది. వర్క్‌షాపు రోడ్డు నుంచి చెరువు సెంటర్‌కు వెళ్లాలంటే డిపో రహదారి మీదుగా వెళ్తుంటారంటారు. ఇక్కడ మలుపు ఉండటం, రెయిలింగ్ లేకపోవడంతో ఇబ్బందికరంగా మారుతోంది. అధికారులు స్పందించి రెయిలింగ్ నిర్మించాల్సి ఉంది.

అధికార బలంతో దౌర్జన్యం

● గౌస్ మొహియుద్దీన్

చిట్టినగర్ : అధికార బలంతో టీడీపీ దౌర్జన్యానికి దిగుతోందని వైసీపీ మైనార్టీ సెల్ నగర అధ్యక్షుడు షేక్ గౌస్‌మొహియుద్దీన్ ఆరోపించారు. నైజాంగేట్‌లోని మైనార్టీ కార్యాలయంలో గురువారం ఆయన విలేఖర్ల సమావేశం నిర్వహించారు. కౌన్సిల్లో బుధవారం మైనార్టీ నిధుల గురించి ప్రశ్నించిన కార్పొరేటర్ బీబీజాన్‌బిని మార్షల్స్‌తో గెంటించడాన్ని ఖండిస్తున్నామన్నారు. ముస్లిం మైనార్టీ మనోభావాలను దెబ్బతీస్తూ రెండు రోజుల క్రితం మసీదులు, జెండా చెట్లను కూల్చి వేసిన ప్రభుత్వం బుధవారం మైనార్టీ కార్పొరేటర్‌పై దౌర్జన్యం చేయడం దుర్మార్గమైన చర్య అన్నారు. ప్రజలే టీడీపీకి గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ షేక్‌బీజాన్‌బీ, పలువురు ముస్లిం నేతలు పాల్గొన్నారు.

పడేదాకా పట్టించుకోరా..!



పాత ఆర్ఆర్‌పేటలో ప్రమాదకరంగా విద్యుత్ స్తంభం

పాతఆర్ఆర్‌పేట మెయిన్‌రోడ్డులో కరెంట్ స్తంభం పడేవరకూ అధికారులు పట్టించు కునేలా లేరని స్థానికంగా విమర్శలు వస్తున్నాయి. ఏడాది క్రితం ఇక్కడ స్తంభాన్ని లారీ ఢీకొట్టింది. ఇది ఒకవైపు బాగా వంగి పోయింది. గాలి వీచినప్పుడు ఊగుతోంది. ఇది పడుతుందేమోనని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. అధికారులు స్పందించి స్తంభాన్ని మార్చాలని స్థానికులు కోరుతున్నారు.

-పాతరాజరాజేశ్వరిపేట

హెల్త్ కార్డులు అందజేత

పాయకాపురం : స్థానిక 58వ డివిజన్‌లోని వివిధ రేషన్ డిపోల్లో గురువారం హెల్త్ కార్డులు అందజేశారు. కార్పొరేటర్ పైడి తులసి మాట్లాడుతూ గతంలో డివిజన్‌లోని చాలామందికి హెల్త్‌కార్డులు అందజేశామన్నారు. కొంతమంది వివిధ కారణాలతో పొందలేకపోయారని, ప్రస్తుతం వారిని గుర్తించి ఇస్తున్నామని తెలిపారు. పలువురు టీడీపీ నేతలు పాల్గొన్నారు.

సాగుతున్న కొండబడి నిర్మాణం

కబేళా : స్థానిక 33వ డివిజన్ పరిధి సొరంగం సమీపంలోని కొండబడి నిర్మాణ పనులు నత్తనడకన సాగుతున్నాయి. రెండు నెలల క్రితం పనులు ప్రారంభించారు. ఇంత వరకు పిల్లర్లు వేసి కాంక్రిట్ మాత్రమే వేశారు. ఏడాది క్రితం సర్వశిక్షాభియాన్ కింద సుమారు రూ.48 లక్షల నిధులు మంజూరయ్యాయి. కారణాలు ఏమైనా పనులు చురుగ్గా సాగడం లేదని స్థానికులు అంటున్నారు. భవనం పూర్తయితే విద్యార్థులు ఇబ్బందులు తొలగుతాయి.



మెరక చేయకపోతే ఖాళీ



ఊర్మిళానగర్‌లోని ఖాళీ స్థలంలో జమ్ము, చెత్త



హెచ్‌బీ కాలనీ వీఎంసీ కల్యాణ మండపం వెనక..

కబేళా : ఖాళీ స్థలాలను మెరక చేయకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. గట్టువెనక 28, 29 డివిజన్లలో ఇళ్ల మధ్య ఖాళీ స్థలాలు ఎక్కువగా ఉన్నాయి. ఊర్మిళానగర్, బ్రహ్మయ్య కాలనీ, ఏకలవ్యనగర్, హెచ్‌బీకాలనీ తదితర ప్రాంతాల్లో ఖాళీస్థలాలు ఉండటంతో వర్షం నీరు, మురుగు నీరు చేరుతోంది. వీటిలో గడ్డి, పిచ్చిమొక్కలు పెరుగుతున్నాయి. దోమలు పెరగడంతోపాటు విషకీటకాలు విజృంభిస్తున్నాయి. భరించలేని మురుగువాసన వేస్తోంది. ఊర్మిళానగర్ వాటర్ ట్యాంక్ సమీపంలో ప్రభుత్వ ఖాళీ స్థలంలో మురుగు నీరు, హెచ్‌బీకాలనీ వీఎంపీ కల్యాణ మండపం వెనుక ఉన్న స్థలంలో నీళ్లు నిలిచాయి. దోమల బాధ ఎక్కువగా ఉంటోందని స్థానికులు వాపోతున్నారు. అధికారులు స్పందించి వీటిని మెరక చేయించాలని కోరుతున్నారు.

పిచ్చి మొక్కలను తొలగించండి



ఖాళీస్థలాలను గుర్తించి అధికారులు మెరక చేయించాలి. పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించాలి. ఖాళీ స్థలాలోనే చెత్త చెదారం వేస్తున్నారు. పాములు ఇళ్ల మధ్యే తిరుగుతున్నాయి.

-ఎస్‌కే ఖాజా

‘చెత్త’ సమస్య



కర్లపాలెం వీధిలో చెత్త

పూర్ణానందంపేట (పాతరాజరాజేశ్వరిపేట) : పూర్ణానందంపేట రోడ్లు చెత్తచెత్తగా కనిపిస్తున్నాయి. పేటలోని కర్లపాలెం వీధిలో తరచూ ఈ సమస్య ఎదురవుతోంది. ఇక్కడ డంపర్‌బిన్లు లేకపోవడంతో రోడ్డు పక్కనే చెత్తను వేస్తుంటారు. వీటిపై ఈగలు వాలుతున్నాయి. దుర్వాసన వెదజల్లుతోంది. ప్రధానంగా చెత్తలోని ప్లాస్టిక్ వ్యర్థాలను ఆవులు తీసుకోవడంతో అవి అనారోగ్యానికి గురవుతున్నాయి. అప్పుడప్పుడు చెత్తను కుక్కలు కదిపేస్తుండటంతో మరింత దుర్వాసన వస్తోంది. ఇదిలా ఉండగా పెజ్జోనిపేటలోని పెరుమళ్ల వీధిలో ఈపరిస్థితే చోటు చేసుకుంది. అసలే వర్షాలు పడుతున్నాయి. పేరుకుపోయిన చెత్తను తొలగించి డంపర్‌బిన్లను ఏర్పాటుచేయాలని పలువురు కోరుతున్నారు.



పెరుమళ్ల వీధిలో చెత్త

జాప్యమేల.. చెత్త నిల్వలేల

పాయకాపురం : చెత్త డంపింగ్ వాహనాల రాక జాప్యంకావడంతో పాయకాపురం ప్రాంతంలో చెత్త నిల్వలు పేరుకుపోతున్నాయి. డంపర్‌బిన్లు నిండిపోతున్నా ఇటువైపు వాహనాలు వచ్చే పరిస్థితి కనిపించడంలేదు. దీంతో ఇక్కడి సిబ్బంది సేకరించిన చెత్తను రోడ్లపక్కన పడవేయాల్సి వస్తోంది. రెండు, మూడు రోజులు అవుతున్నా వాహనాల జాడ కనిపించకపోవడంతో రోడ్డుపైకి వస్తే దుర్వాసన వస్తోందని, దోమలు ఎక్కువ అవుతున్నాయని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చెత్త తరలింపు విషయంలో అధికారులు నిర్లక్ష్యం వహించకుండా చెత్తను తరలించడానికి చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

ఎంపీ కేశినేనిపై.. దోనేపూడి వ్యాఖ్యలు అర్థరహితం

- టీఎన్‌టీయూసీ అర్బన్ అధ్యక్షుడు రఘురామరాజు

అజిత్‌సింగ్‌నగర్ : ఎంపీ కేశినేని శ్రీనివాస్ (నాని)పై సీపీఐ నగర కార్యదర్శి దోనేపూడి శంకర్ చేస్తున్న విమర్శలు అర్థరహితమని టీఎన్‌టీయూసీ అర్బన్ అధ్యక్షుడు గొట్టుముక్కల రఘురామరాజు అన్నారు. అజిత్‌సింగ్‌నగర్ సెంట్రల్ టీడీపీ కార్యాలయంలో గురువారం విలేఖర్ల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి కేంద్రం నుంచి రూ. 4 వేల కోట్లు మంజూరు చేయించిన ఘనత కేశినేనికే దక్కుతుందన్నారు. ఈ నేపథ్యంలో కేశినేని ట్రావెల్స్ డ్రైవర్లకు అన్యాయం చేశారంటూ దోనేపూడి శంకర్ చేస్తున్న విమర్శలను ఖండిస్తునామన్నారు. కార్మిక పక్షపాతి అయిన ఎంపీ.. సంస్థలో సిబ్బంది మొత్తానికి న్యాయం చేశారని, ఆరోపణలు ఉన్న 10 మందిని వెంటబెట్టుకుని దోనేపూడి శంకర్ విమర్శలు చేయడం బాధాకరమన్నారు. సమావేశంలో సంఘ అర్బన్ నేతలు పరుచూరి ప్రసాద్, కనకారావు తదితరులు పాల్గొన్నారు.

మహిళల ఆర్థికాభ్యున్నతే లక్ష్యం



డ్వాక్రా గ్రూపు మహిళలకు రుణ చెక్కు ఇస్తున్న టీడీపీ నేత దేవినేని అవినాష్, కార్పొరేటర్ పిన్నమనేని శివరంజని

గుణదల : మహిళల ఆర్థికాభ్యున్నతే సీఎం చంద్రబాబు లక్ష్యమని టీడీపీ యువనేత దేవినేని అవినాష్ అన్నారు. ఒకటో డివిజన్లో గురువారం స్వయంసహాయక సంఘాల రుణాల పంపిణీ జరిగింది. ఆయన మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని 27 స్వయం సహాయక సంఘాలకు రూ 97.60 లక్షల రుణాలను అందజేశారు. వీటిని వినియోగించుకుని నూతన గ్రూపుల ఆవిష్కరణకు దోహదపడాలని కోరారు. వాయిదాలను సకాలంలో కడితే మరికొంత మందికి రుణాలు ఇచ్చేందుకు అవకాశం ఉంటుందని చెప్పారు.

వైఎస్ జగన్ అసత్య ప్రచారాలను నమ్మవద్దని చెప్పారు. 2019లో టీడీపీ తిరుగులేని మెజార్టీతో అధికారంలోకి రావడం ఖాయమని చెప్పారు. కార్యక్రమంలో కార్పొరేటర్ పిన్నమనేని శివరంజని, రాజేంద్రప్రసాద్(చినబాబు), పిన్నమనేని రితీష్‌కుమార్, బాబ్జి, బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ ప్రేమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు పెంచండి కాలుష్యం పారదోలండి



మొగల్రాజపురం కొండపై విత్తనాలు చల్లుతున్న విద్యార్థినులు

లబ్బీపేట : వాతావరణ కాలుష్య నివారణకు మొక్కలు పెంచడమే సరైన నిర్ణయమని సిద్ధార్థ మహిళా కళాశాల ప్రిన్సిపాల్ టి.విజయలక్ష్మి అన్నారు. కళాశాల ఇకో క్లబ్ సభ్యులు మొగల్రాజపురంలోని కొండపై విత్తనాల బంతులు చల్లారు. ఆమె మాట్లాడుతూ రోజురోజుకు వాతావరణ కాలుష్యం అధికమవుతోందని, దానిని పచ్చదనంతో తగ్గించే ప్రయత్నమే విత్తనాలు చల్లే కార్యక్రమన్నారు. తమ కళాశాల విద్యార్థినులు వివిధ మొక్కల విత్తనాల బంతులు తయారు చేసి ఈ కార్యక్రమం నిర్వహించటం అభినందనీయమన్నారు. ఇకో క్లబ్ కన్వీనర్ యు.సుశీల, ఇతర సభ్యులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

సిద్ధార్థ ప్రిన్సిపాల్ విజయలక్ష్మి

లీకులు ఎక్కడా..

అజిత్‌సింగ్‌నగర్ : మంచినీటి పైప్‌లైన్లు ఎక్కడ లీకవుతున్నాయనే దానిపై వాటర్‌వర్క్స్ సిబ్బంది అన్వేషిస్తున్నారు. పాత సింగ్‌నగర్‌ను వెంటాడుతున్న మంచినీటి కాలుష్యం సమస్యను అధిగమించడానికి పైపులైన్ల లీకేజీ ఎక్కడ జరుగుతోందనే దానిపై యార్డు రోడ్డులో కార్పొరేషన్ వాటర్‌వర్క్స్ అధికారులు జల్లెడపడుతున్నారు. యార్డ్ రోడ్డులోని ముఖ్యకూడళ్లలో రహదారులను తవ్వి పైపులైన్లను పరిశీలిస్తున్నారు. రైల్వేట్రాకు వెంట ఆరు ప్రాంతాల్లో గోతులను తవ్వించిన అధికారులు శిథిలమవుతున్న పైపులైన్లను మారుస్తున్నారు. పలు ప్రాంతాల్లో గురువారం నాటికి సమస్య కొలిక్కిరాగా రెండు మూడు రోజుల్లో పూర్తి స్థాయిలో పరిష్కారం అవుతుందని వాటర్‌వర్క్స్ డీఈ నారాయణమూర్తి ఆశాభావం వ్యక్తం చేశారు..

ట్యాంకర్లతో నీటి సరఫరా

కుళాయిల ద్వారా సరఫరా అవుతున్న మంచినీరు బురదమయంగా ఉంటుండటంతో లెనిన్‌సెంటర్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ట్యాంకర్లద్వారా సరఫరా చేసున్నారు. వేసవి కాలంలో వీఎంసీ వేసిన బోరింగ్ పంపులను వాడుకనీటి కోసం మహిళలు వినియోగిస్తున్నారు.



మరమ్మతులు చేస్తున్న సిబ్బంది



ఎమ్మెల్యే డైరీ

ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు శుక్రవారం నగరంలో ఉండరు. నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ అభ్యర్థికి ప్రచారం నిమిత్తం అక్కడకు వెళ్లారు.



ఎమ్మెల్సీ డైరీ

ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న శుక్రవారం పలు కార్య క్రమాల్లో పాల్గొంటారు. అనంతరం ఆయన కార్యాలయంలో అందుబాటులో ఉంటారు.

లీకులు ఎక్కడా..!

- యార్డు రోడ్డులో జల్లెడ పడుతున్న వాటర్‌వర్క్స్ సిబ్బంది
- లెనిన్‌సెంటర్ పరిసరాల్లో ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా..



యార్డురోడ్డులో మంచినీటి పైప్‌లైన్లకు మరమ్మతులు

అజిత్‌సింగ్‌నగర్ : మంచినీటి పైప్‌లైన్లు ఎక్కడ లీకవుతున్నాయనే దానిపై వాటర్‌వర్క్స్ సిబ్బంది అన్వేషిస్తున్నారు. పాత సింగ్‌నగర్‌ను వెంటాడుతున్న మంచినీటి కాలుష్యం సమస్యను అధిగమించడానికి పైపులైన్ల లీకేజీ ఎక్కడ జరుగుతోందనే దానిపై యార్డు రోడ్డులో కార్పొరేషన్ వాటర్‌వర్క్స్ అధికారులు జల్లెడపడుతున్నారు. యార్డ్ రోడ్డులోని ముఖ్యకూడళ్లలో రహదారులను తవ్వి పైపులైన్లను పరిశీలిస్తున్నారు. రైల్వేట్రాకు వెంట ఆరు ప్రాంతాల్లో గోతులను తవ్వించిన అధికారులు శిథిలమవుతున్న పైపులైన్లను



లెనిన్‌సెంటర్‌లో ట్యాంకర్‌తో నీటి సరఫరా

మారుస్తున్నారు. పలు ప్రాంతాల్లో గురువారం నాటికి సమస్య కొలిక్కిరాగా రెండు మూడు రోజుల్లో పూర్తి స్థాయిలో పరిష్కారం అవుతుందని వాటర్‌వర్క్స్ డీఈ నారాయణమూర్తి ఆశాభావం వ్యక్తం చేశారు..

ట్యాంకర్లతో సరఫరా

కుళాయిల ద్వారా సరఫరా అవుతున్న మంచినీరు బురదమయంగా ఉంటుండటంతో లెనిన్‌సెంటర్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ట్యాంకర్లద్వారా సరఫరా చేసున్నారు. వేసవి కాలంలో వీఎంసీ వేసిన బోరింగ్ పంపులను వాడుకనీటి కోసం మహిళలు వినియోగిస్తున్నారు.

ఎంపీ కేశినేనిపై దోనేపూడి వ్యాఖ్యలు అర్ధరహితం

- టీఎన్‌టీయూసీ అర్బన్ అధ్యక్షుడు రఘురామరాజు

అజిత్‌సింగ్‌నగర్ : ఎంపీ కేశినేని శ్రీనివాస్ (నాని)పై సీపీఐ నగర కార్యదర్శి దోనేపూడి శంకర్ చేస్తున్న విమర్శలు అర్ధరహితమని టీఎన్‌టీయూసీ అర్బన్ అధ్యక్షుడు గొట్టుముక్కల రఘురామరాజు అన్నారు. అజిత్‌సింగ్‌నగర్ సెంట్రల్ టీడీపీ కార్యాలయంలో గురువారం విలేఖర్ల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి కేంద్రం నుంచి రూ. 4 వేల కోట్లు మంజూరు చేయించిన ఘనత కేశినేనికే దక్కుతుందన్నారు. ఈ నేపథ్యంలో కేశినేని ట్రావెల్స్ డ్రైవర్లకు అన్యాయం చేశారంటూ దోనేపూడి శంకర్ చేస్తున్న విమర్శలను ఖండిస్తునామన్నారు. కార్మిక పక్షపాతి అయిన ఎంపీ.. సంస్థలో సిబ్బంది మొత్తానికి న్యాయం చేశారని, ఆరోపణలు ఉన్న 10 మందిని వెంటబెట్టుకుని దోనేపూడి శంకర్ విమర్శలు చేయడం బాధాకరమన్నారు. సమావేశంలో సంఘ అర్బన్ నేతలు పరుచూరి ప్రసాద్, కనకారావు తదితరులు పాల్గొన్నారు.

13న విద్యార్థులకు 'సరస్వతీ బీజాక్షరం'

సత్యనారాయణపురం : ముత్యాలంపాడు కోదండ రామాలయంలో ఆదివారం ఉదయం 9గంటలకు త్రిదిండి అష్టాక్షరీ సంపత్‌కుమారరామానుజ జీయర్ స్వామి విద్యార్థినీ, విద్యార్థులకు సరస్వతీ బీజాక్షరం లిఖిస్తారని దీంతో జ్ఞాపకశక్తి పెరుగుతుందని ఆలయ నిర్వాహక కమిటీ కన్వీనర్ మందలపర్తి సత్యశ్రీహరి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యాసంస్థలు వచ్చే విద్యార్థుల సంఖ్యను 11వ తేదీ సాయంత్రంలోపు ఫోన్ ద్వారా సమాచారం ఇస్తే ఏర్పాట్లు చేస్తామని పేర్కొన్నారు.

విద్యార్థులకు ఎంఆర్ టీకాలు



విద్యార్థులకు వ్యాక్సిన్‌లు వేస్తున్న వైద్య సిబ్బంది, కార్పొరేటర్ అవుతు శ్రీశైలజ

పాయకాపురం : నేతాజీ సుభాష్‌చంద్రబోస్‌నగర్ (కండ్రికకాలనీ) లోని బీవీ సుబ్బారెడ్డి ఎలిమెంటరీ స్కూల్లో విద్యార్థులకు గురువారం ఆరోగ్యకేంద్రం సిబ్బంది తట్టు, రుబెల్లా వ్యాక్సిన్లు వేశారు. స్థానిక కార్పొరేటర్ అవుతు శైలజ మాట్లాడుతూ 15 ఏళ్ల లోపు పిల్లలందరికీ తల్లిదండ్రులు తట్టు, రుబెల్లా వ్యాక్సిన్లు వేయించి వారి ఆరోగ్యానికి భద్రత కల్పించాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం అంజని, ఆరోగ్యకేంద్రం వైద్యుడు ఉస్మాన్, ఏఎన్‌ఎంలు, అంగన్‌వాడీ కేంద్రం కార్యకర్తలు, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థులను ఆదుకోండి

చిట్టినగర్: ప్రతిఒక్కరూ పేద విద్యార్థులను ఆదుకోవాలని జనసేన రాష్ట్ర కార్యకర్త పోతిన వెంకటమహేష్ అన్నారు. ఏపీ నగరాల యువజన సంఘం గౌరవ అధ్యక్షుడు శీరం వెంకట్రావు జన్మదినాన్ని పురస్కరించుకొని సంఘం ఆధ్వర్యాన గురువారం పాలఫ్యాక్టరీ ఫంక్షన్ హాల్లో గరే షణ్ముఖకు రూ. 20వేల సాయం అందించారు. తొలుత సంఘం నేతలతో కలసి వెంకట్రావ్ కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో నగరాల మహాలక్ష్మి దేవస్థానం మాజీ అధ్యక్ష కార్యదర్శులు మరుపిళ్ల హనుమంతరావు, అప్పారావు, సంఘం నేతలు గణేష్, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

జాప్యమేల.. చెత్త నిల్వలేల

పాయకాపురం : చెత్త డంపింగ్ వాహనాల రాక జాప్యంకావడంతో పాయకాపురం ప్రాంతంలో చెత్త నిల్వలు పేరుకుపోతున్నాయి. డంపర్‌బిన్లు నిండిపోతున్నా ఇటువైపు వాహనాలు వచ్చే పరిస్థితి కనిపించడంలేదు. దీంతో ఇక్కడి సిబ్బంది సేకరించిన చెత్తను రోడ్లపక్కన పడవేయాల్సి వస్తోంది. రెండు, మూడు రోజులు అవుతున్నా వాహనాల జాడ కనిపించకపోవడంతో రోడ్డుపైకి వస్తే దుర్వాసన వస్తోందని, దోమలు ఎక్కువ అవుతున్నాయని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చెత్త తరలింపు విషయంలో అధికారులు నిర్లక్ష్యం వహించకుండా చెత్తను తరలించడానికి చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



డంపర్‌బిన్లలోనే చెత్త నిల్వలు

హెల్త్ కార్డులు అందజేత

పాయకాపురం : స్థానిక 58వ డివిజన్ లోని వివిధ రేషన్ డిపోల్లో గురువారం హెల్త్ కార్డులు అందజేశారు. కార్పొరేటర్ పైడి తులసి మాట్లాడుతూ గతంలో డివిజన్ లోని చాలామందికి హెల్త్‌కార్డులు అందజేశామన్నారు. కొంతమంది వివిధ కారణాలతో కార్డులు పొందలేకపోయారని, ప్రస్తుతం వారిని గుర్తించి ఇస్తున్నామని తెలిపారు. పలువురు టీడీపీ నేతలు పాల్గొన్నారు.

ఏళ్లు గడుస్తున్నా..

- వాంబేకాలనీ, లూనా సెంటర్‌లో వినియోగంలోకి రాని కల్యాణ మండపాలు



వాంబేకాలనీలో ఆరేళ్లుగా కొనసాగుతున్న కల్యాణ మండప నిర్మాణ పనులు

అజిత్‌సింగ్‌నగర్ : వాంబేకాలనీ, లూనాసెంటర్లలో నిర్మాణ పనులు మొదలుపెట్టి ఏళ్లు గడుస్తున్నా ఇప్పటికీ కల్యాణ మండపాలు పూర్తికాలేదు. గత ప్రభుత్వ హయాంలోనే భవనాల నిర్మాణానికి శ్రీకారం చుట్టినా నేటికి భజంత్రీల సందడి లేకపోవడంతో స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. 56వ డివిజన్ వాంబేకాలనీలో ఆరేళ్ల క్రితం జేఎన్‌ఎన్యూఆర్‌ఎం నిధులతో జంధ్యాల దక్షిణామూర్తి నగరపాలకసంస్థ పాఠశాల సెంటర్‌లో కల్యాణ మండప భవన నిర్మాణానికి నాటి కాంగ్రెస్ ప్రభుత్వం పనులు ప్రారంభించింది. ఏడాది దాటినా చేసిన పనులకు బిల్లులు రాకపోవడంతో కాంట్రాక్టర్ మొండిగోడలతో వదిలేశారు. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన టీడీపీ ప్రభుత్వం పనులను ప్రారంభించింది. ఎట్టకేలకు మూడేళ్ల తర్వాత పూర్తయ్యాయి.

ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న తరుణంలో పై అంతస్తు నిర్మాణం అంటూ పనులు మొదలు పెట్టారు. దీంతో ప్రారంభోత్సవం జరగలేదు. నిరుపయోగంగా మారిన భవనం అసాంఘికశక్తులకు అడ్డాగా మారిందని 'ఆంధ్రజ్యోతి' కథనం ప్రచురించడంతో అక్కడ ద్వారం ఏర్పాటుచేశారు.

53వ డివిజన్‌లో..

డిప్యూటీ మేయర్ గోగుల వెంకటరమణారావు ప్రాతినిధ్యం వహిస్తున్న 53వ డివిజన్ అజిత్‌సింగ్‌నగర్ లూనాసెంటర్‌లో గత ప్రభుత్వ హయాంలోనే కమ్యూనిటీ హాల్‌గా పనులు ప్రారంభించినా, దాన్ని టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కల్యాణ మండపంగా మార్చి విస్తరించారు. భవన నిర్మాణం పూర్తైన వెంటనే పై అంతస్తు నిర్మాణం పేరుతో ఇక్కడ



లూనాసెంటర్‌లో సాగుతున్న పనులు

కూడా ప్రారంభోత్సవం జరగలేదు. పై అంతస్తు నిర్మాణం కోసం ఇటీవల మంజూరైన నిధులను చుట్టూ ప్రహరీ, వంటశాల నిర్మాణం జరుగుతోంది. భవనానికి తుదిమెరుగులు దిద్దితే వినియోగంలోకి వచ్చినట్లే. ఈ శ్రావణమాసంలోనైనా వీటిలో భజంత్రీల మోత వినిపిస్తుందని ఎదురు చూసిన స్థానికులకు నిరాశే మిగిలింది. కార్పొరేషన్ అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి వీటిని వినియోగంలోకి తీసుకురావాలని ఈ ప్రాంతాలవాసులు కోరుతున్నారు.

మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దు

● ట్రాఫిక్ సీఐ చలపతిరావు

సత్యనారాయణపురం : తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇచ్చి ప్రమాదాలు కొని తెచ్చుకొవద్దని ట్రాఫిక్ సి.ఐ. ఎన్.చలపతిరావు అన్నారు. సత్యనారాయణపురం ఫుడ్ జంక్షన్‌లో గురువారం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. డ్రైవింగ్ లైసెన్స్‌లేని, రికార్డులు లేని వారికి ఫైన్‌లు విధించారు. మైనర్లు నడుపుతున్న ఆరు బైక్‌లను స్వాధీనం చేసుకొన్నారు. ఆయన మాట్లాడుతూ మైనర్లు వాహనాలు నడి ప్రమాదాల బారిన పడుతున్నారని చెప్పారు. ప్రతి వాహనచోదకుడు రికార్డులు దగ్గరుంచుకోవాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు.

ట్రాఫిక్‌కు ఇబ్బంది కలిగిస్తే కేసులు

ట్రాఫిక్ ఏసీపీ శ్రావణ్‌కుమార్

సత్యనారాయణపురం : ట్రాఫిక్‌కు ఇబ్బంది కలిగిస్తూ వాహనాలను రోడ్డుకు ఇరువైపులా పార్కింగ్ చేస్తే కేసులు నమోదు చేస్తామని ట్రాఫిక్ ఏసీపీ శ్రావణ్‌కుమార్ అన్నారు. ఏసీపీ ఆధ్వర్యాన ట్రాఫిక్ లా అండ్ ఆర్డర్ సీఐలు, ఎస్సైలు గురువారం సాయత్రం సాంబమూర్తిరోడ్డులో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఆ రోడ్డులో ఓ మాల్ వద్ద అడ్డదిడ్డంగా వాహనాలు నిలుపుతున్నారని పలు ఫిర్యాదులు వచ్చిన నేపథ్యంలో వారితో ఏసీపీ మాట్లాడారు. కొనుగోలుదారులు సెల్లార్‌లో పార్కింగ్ చేసేలా ఏర్పాట్లు చేయాలన్నారు. మొదటిసారి కాబట్టి జరిమానాలు విధించడం లేదని మళ్లీ రోడ్డుపై పార్కింగ్ చేస్తే రూ.వెయ్యి ఫైన్ వేస్తామని చెప్పారు. సెల్లార్‌లో పార్కింగ్ చేయాలని మైక్ అనౌన్స్‌మెంట్ చేయాలని సూచించారు. అనంతరం కూర్మయ్య వంతెన నుంచి కొత్త వంతెన వరకూ సాంబమూర్తి రోడ్డు వెంట టెంట్లు వేసి చేస్తున్న వ్యాపారాలను తొలగించారు. కార్లను రోడ్డుపై నిలిపితే చర్యలు తీసుకుంటామని కార్‌వాష్ నిర్వాహకులను సీఐ మురళీకృష్ణ హెచ్చరించారు. డ్రైవ్‌లో ట్రాఫిక్, లాఅండ్‌ఆర్డర్ ఎస్సైలు పాల్గొన్నారు.



సాంబమూర్తి రోడ్డులో షాపింగ్‌మాల్ సిబ్బందితో మాట్లాడుతున్న ఏసీపీ శ్రావణ్‌కుమార్, సీఐ మురళీకృష్ణ

ఇద్దరి బైండోవర్

పాయకాపురం : పాయకాపురం పోలీసులు ఇద్దరిపై గురువారం బైండోవర్ కేసులు నమోదు చేశారు. ఇటీవల నేరస్తులపై ప్రత్యేక నిఘా పెట్టిన స్థానిక పోలీసులు ముందస్తు చర్యల్లో భాగంగా బోయన రవికుమార్(30) రౌడీషీటర్, ఎస్కే యాకూబ్ షరీఫ్(20) పాత నేరస్తుడిని అదుపులోకి తీసుకున్నారు. ఇరువురిపై బైండోవర్ కేసు నమోదు చేసి ఎమ్మార్వో ఎదుట హాజరుపరిచారు.

ప్రమాదాల జోన్.. కరకట్ట



రామలింగేశ్వరనగర్ కరకట్టపై ట్రాఫిక్

పటమట : రామలింగేశ్వరనగర్ కరకట్ట మార్గం ప్రమాదాలకు నిలయంగా మారింది. వాహనాల రద్దీ పెరుగుతోంది. పటమట నుంచి వారధి వైపునకు, యనమలకుదురు, పెదపులిపాక నుంచి నగరానికి చేరుకోవడానికి ఉన్న ఏకైక ప్రత్యామ్నాయ మార్గం ఇది. బెంజ్‌సర్కిల్ వద్ద ట్రాఫిక్ స్తంభించినప్పుడల్లా వాహనదారులు రామలింగేశ్వరనగర్ కరకట్ట మార్గాన్నే ఎంచుకుంటున్నారు. బస్టాండ్ నుంచి అవనిగడ్డ కరకట్ట మీదుగా ఆర్టీసీ బస్ సర్వీసులు రావడం, బెంజ్‌సర్కిల్ వద్ద ఫ్లైఓవర్ పనులను ప్రారంభించడంతో పటమట నుంచి వారధి, పండిట్ నెహ్రూ బస్టాండ్ వైపునకు వెళ్ళేవారు, అవనిగడ్డ కరకట్ట మీదుగా అవనిగడ్డకు వెళ్లే ఆర్టీసీ బస్సులు రామలింగేశ్వరకరకట్ట మీదుగా ప్రయాణించాల్సి ఉంది. దీంతో ఈ మార్గంలో ట్రాఫిక్ బాగా పెరిగింది. అలాగే ఆంజనేయ స్వామి గుడి నుంచి ఎస్వీఎస్ కల్యాణ మండపం వరకు సర్వీసు రోడ్డులో ఫ్లైఓవర్ పనులు జరుగుతుండటంతో బెంజ్‌సర్కిల్ వద్ద ఫ్రీలెఫ్ట్‌ను ట్రాఫిక్ పోలీసులు నిలిపివేశారు. పటమట, ఆటోనగర్, కానూరు తదితర ప్రాంతాల నుంచి వచ్చే వాహనాలు ఎన్టీఆర్ సర్కిల్ నుంచి కృష్ణ వేణి రోడ్డు మీదుగా రామలింగేశ్వరనగర్ కరకట్ట మీదకు వస్తాయి. ఈ క్రమంలో పడవుల రేవు జంక్షన్ వద్ద ఈ వాహనాలు కరకట్ట వైపునకు మలుపు తిరిగే క్రమంలో యనమలకుదురు వైపు నుంచి ఆర్టీసీ బస్సులు, లారీలు ఇతర వాహనాలు క్రాస్ అవుతాయి. ఇలా రెండు వైపులా నుంచి వాహనాలు అధిక సంఖ్యలో వస్తుండం తో వీటిని క్రమపద్ధతిలో నడిపించే ట్రాఫిక్ పోలీసులు అక్కడ లేకపోవడంతో డ్రైవర్లు అడ్డదిడ్డంగా వాహనాలను నడుపుతున్నారు. దీంతో నిత్యం ఈ జంక్షన్‌లో ట్రాఫిక్ జామ్ అవుతోంది.

స్క్రూబ్రిడ్జి వద్ద ప్రమాదకరం

రామలింగేశ్వరనగర్ కరకట్ట నుంచి వచ్చే వాహనాలన్నీ స్క్రూబ్రిడ్జి మీదుగా జాతీయ రహదారికి చేరుకోవాల్సి ఉంది. బెంజ్‌సర్కిల్ నుంచి జాతీయ రహదారిపై వాహనాలు వేగంతో దూసుకుంటూ వస్తాయి. వీటిని నిలువరించడానికి ట్రాఫిక్ పోలీసులు అందుబాటులో ఉండటం లేదు. ప్రమాదకరంగా ఉన్న పడవుల రేవు జంక్షన్, స్క్రూబ్రిడ్జి వద్ద ట్రాఫిక్ పోలీసులు, సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలి.

ట్రాఫిక్ జామ్‌కు ఇవీ కారణాలు

● పడవుల రేవు జంక్షన్‌లో వాహనాలు క్రాస్ అయ్యే చోట గ్రంథాలయం ఎదురుగా వరుసగా ఆటోలను నిలిపివేస్తున్నారు.

● పడవుల రేవు జంక్షన్ వద్ద, ఆళ్ళ చెల్లారావు రోడ్డు వద్ద తప్ప స్క్రూబ్రిడ్జి వరకు స్పీడ్ బ్రేకర్లు లేకపోవడంతో వాహనాలు దూసుకువస్తున్నాయి.

● కరకట్టకు రెండు వైపులా కొంత మంది వ్యాపారస్తులు రహదారిపైకి చొచ్చుకు వచ్చి వ్యాపారాలు నిర్వహిస్తున్నారు.

-● కరకట్ట మార్గంలో స్థానికంగా నివసించే వారు తమ వాహనాలను ఇష్టానుసారంగా రోడ్డుపైనే పార్కింగ్ చేస్తున్నారు.

మహిళల ఆర్థికాభ్యున్నతే లక్ష్యం



డ్వాక్రా గ్రూపు మహిళలకు రుణ చెక్కు ఇస్తున్న టీడీపీ నేత దేవినేని అవినాష్, కార్పొరేటర్ పిన్నమనేని శివరంజని

గుణదల : మహిళల ఆర్థికాభ్యున్నతే సీఎం చంద్రబాబు లక్ష్యమని టీడీపీ యువనేత దేవినేని అవినాష్ అన్నారు. ఒకటో డివిజన్లో గురువారం స్వయంసహాయక సంఘాల రుణాల పంపిణీ జరిగింది. ఆయన మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని 27 స్వయం సహాయక సంఘాలకు రూ 97.60 లక్షల రుణాలను అందజేశారు. వీటిని వినియోగించుకుని నూతన గ్రూపుల ఆవిష్కరణకు దోహదపడాలని కోరారు. వాయిదాలను సకాలంలో కడితే మరికొంత మందికి రుణాలు ఇచ్చేందుకు అవకాశం ఉంటుందని చెప్పారు.

వైఎస్ జగన్ అసత్య ప్రచారాలను నమ్మవద్దని చెప్పారు. 2019లో టీడీపీ తిరుగులేని మెజార్టీతో అధికారంలోకి రావడం ఖాయమని చెప్పారు. కార్యక్రమంలో కార్పొరేటర్ పిన్నమనేని శివరంజని, రాజేంద్రప్రసాద్(చినబాబు), పిన్నమనేని రితీష్‌కుమార్, బాబ్జి, బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ ప్రేమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు పెంచండి కాలుష్యం పారదోలండి



మొగల్రాజపురం కొండపై విత్తనాలు చల్లుతున్న విద్యార్థినులు

సిద్ధార్థ ప్రిన్సిపాల్ విజయలక్ష్మి

లబ్బీపేట : వాతావరణ కాలుష్య నివారణకు మొక్కలు పెంచడమే సరైన నిర్ణయమని సిద్ధార్థ మహిళా కళాశాల ప్రిన్సిపాల్ టి.విజయలక్ష్మి అన్నారు. కళాశాల క్లబ్ సభ్యులు మొగల్రాజపురంలోని కొండపై విత్తనాల బంతులు చల్లారు. ఆమె మాట్లాడుతూ రోజురోజుకు వాతావరణ కాలుష్యం అధికమవుతోందని, దానిని పచ్చదనంతో తగ్గించే ప్రయత్నమే విత్తనాలు చల్లే కార్యక్రమన్నారు. తమ కళాశాల విద్యార్థినులు వివిధ మొక్కల విత్తనాల బంతులు తయారు చేసి ఈ కార్యక్రమం నిర్వహించటం అభినందనీయమన్నారు. ఇకో క్లబ్ కన్వీనర్ యు.సుశీల, ఇతర సభ్యులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

సేవాభావంతో చేస్తే పేరు, ప్రతిష్ట

చిట్టినగర్ : విద్యను వ్యాపారంలా కాకుండా సేవాభావంతో చేస్తే పేరు ప్రతిష్టలు అవే వస్తాయని కొత్తపేట ఎస్సై మూర్తి అన్నారు. ఢిల్లీలో బెస్ట్ ఎడ్యుకేటర్‌గా అవార్డు పొందిన గౌతమ్ హైస్కూల్ ప్రిన్సిపాల్ ఎన్.సూర్యారావుకు గురువారం చిట్టినగర్ స్కూల్ ప్రాంగణంలో అభినందన సభ నిర్వహించారు. పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు సూర్యారావుకు పుష్పగుచ్ఛాలను అందజేసి అభినందించారు. మూర్తి మాట్లాడుతూ ప్రణాళిక, క్రమశిక్షణ ముఖ్యమని, వీటిని పాటిస్తే జీవితంలో ముందుకు సాగవచ్చన్నారు. సూర్యారావు మాట్లాడుతూ అవార్డు అందుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



అవార్డు అందుకున్న ఎన్.సూర్యారావును సత్కరిస్తున్న ఎస్సై మూర్తి ఉపాధ్యాయులు

అధికార బలంతో దౌర్జన్యం

● గౌస్ మొహియుద్దీన్

చిట్టినగర్ : అధికార బలంతో టీడీపీ దౌర్జన్యానికి దిగుతోందని వైసీపీ మైనార్టీ సెల్ నగర అధ్యక్షుడు షేక్ గౌస్‌మొహియుద్దీన్ ఆరోపించారు. నైజాంగేట్‌లోని మైనార్టీ కార్యాలయంలో గురువారం ఆయన విలేఖర్ల సమావేశం నిర్వహించారు. కౌన్సిల్లో బుధవారం మైనార్టీ నిధుల గురించి ప్రశ్నించిన కార్పొరేటర్ బీజాన్‌బిని మార్షల్స్ తో గెంటించడాన్ని ఖండిస్తున్నామన్నారు. ముస్లిం మైనార్టీ మనోభావాలను దెబ్బతీస్తూ రెండు రోజుల క్రితం మసీదులు, జెండా చెట్లను కూల్చి వేసిన ప్రభుత్వం బుధవారం మైనార్టీ కార్పొరేటర్‌పై దౌర్జన్యం చేయడం దుర్మార్గమన్నారు. ప్రజలే టీడీపీకి గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.



ఎమ్మెల్యే డైరీ

గద్దె రామ్మోహన్ శుక్రవారం నంద్యాలలో ఉంటారు. కార్యాలయంలో అందుబాటులో ఉండరు.



ఎమ్మెల్సీ డైరీ

ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న శుక్రవారం నగరంలో జరిగే కార్యక్రమాల్లో పాల్గొంటారు.అనంతరం పార్టీ కార్యాలయంలో అందుబాటులో ఉంటారు

క్లిక్.. పోస్ట్

Click.. Post

అయ్యప్పనగర్, పటమట, ఆటోనగర్, పటమటలంక, బెంజిసర్కిల్, భారతీనగర్ మొగల్రాజపురం, గుణదల, కృష్ణలంక, రాణిగారితోట, లబ్బీపేట తదితర ప్రాంతాల్లో సమస్యలు మీ దృష్టికి వచ్చిన వెంటనే ఫొటో తీసి వాట్సాప్ ద్వారా ఆంధ్రజ్యోతికి పంపవచ్చు. క్లుప్తంగా సమస్య రాసి, మీ పేరు, ప్రాంతం తప్పనిసరిగా తెలియజేయాలి. వాట్సాప్ నెంబర్ 9959545058 (పటమట)

వీధిలైటు వెలగడం లేదు

రామలింగేశ్వరనగర్‌లోని అయ్యప్ప స్వామి రోడ్డు డౌన్‌లో వీధిలైటు వెలగడం లేదు. రోడ్డంతా చీకటి మయం. రాత్రివేళ కుక్కలు ఎక్కడ దాడి చేస్తాయోమోనని ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని నడుస్తున్నాం.

- శ్రీనివాసరావు, రామలింగేశ్వరనగర్



దీపాలు లేక చీకటిగా వున్న వీధి

వెలగని దీపాల స్థానంలో కొత్త దీపాలు ఏర్పాటు చేస్తాం

- శేషగిరిరావు, ఏఈ కార్పొరేషన్

ప్రమాదాల జోన్ కరకట్ట

● రామలింగేశ్వరనగర్ కరకట్ట పై ట్రాఫిక్ స్తంభన
● పెరిగిన వాహనాల రాకపోకలు
● అడ్డదిడ్డంగా వాహనాల నిలిపివేత



పడవుల రేవు జంక్షన్‌లో అడ్డదిడ్డంగా వెళుతున్న వాహనాలు

పటమట : రామలింగేశ్వరనగర్ కరకట్ట మార్గం ప్రమాదాలకు నిలయంగా మారింది. ఈ రహదారిపై వాహనాల రద్దీ పెరుగుతోంది. పటమట నుంచి వారధి వైపునకు, యనమలకుదురు, పెదపులిపాక నుంచి నగరానికి చేరుకోవడానికి ఉన్న ఏకైక ప్రత్యామ్నాయ మార్గం ఇది. బెంజిసర్కిల్ వద్ద ట్రాఫిక్ స్తంభించినప్పుడల్లా వాహనదారులు రామలింగేశ్వరనగర్ కరకట్ట మార్గాన్నే ఎంచుకుంటున్నారు. బస్టాండ్ నుంచి అవనిగడ్డ కరకట్ట మీదుగా ఆర్టీసీ బస్ సర్వీసులు రావడం, బెంజిసర్కిల్ వద్ద ఫ్లైవోవర్ పనులను ప్రారంభించారు. అందువల్ల పటమట నుంచి వారధి, పండిట్ నెహ్రూ బస్టాండ్ వైపునకు వెళ్ళేవారు, అవనిగడ్డ కరకట్ట మీదుగా అవని గడ్డకు వెళ్లే ఆర్టీసీ బస్సులు రామలింగేశ్వరనగర్ కరకట్ట మీదుగా ప్రయాణించాల్సి ఉంది. దీంతో ఈ మార్గంలో ట్రాఫిక్ విపరీతంగా పెరిగింది. అలాగే ఆంజనేయస్వామి గుడి నుంచి ఎస్వీఎస్ కల్యాణ మండపం వరకు సర్వీసు రోడ్డులో ఫ్లైవోవర్ పనులు జరుగుతుం డటంతో బెంజిసర్కిల్ వద్ద ఫ్రీలెఫ్టును ట్రాఫిక్ పోలీసులు నిలిపివేశారు. పటమట, ఆటోనగర్, కానూరు తదితర ప్రాంతాల నుంచి వచ్చే వాహనాలు ఎన్టీఆర్ సర్కిల్ నుంచి కృష్ణవేణి రోడ్డు మీదుగా రామలింగేశ్వరనగర్ కరకట్ట మీదకు వస్తాయి. ఈ క్రమంలో పడవుల రేవు జంక్షన్ వద్ద ఈ వాహనాలు కరకట్ట వైపునకు మలుపు తిరిగే క్రమంలో యన మలకుదురు వైపు నుంచి ఆర్టీసీ బస్సులు, లారీలు ఇతర వాహనాలు క్రాస్ అవుతాయి. ఇలా రెండు వైపులా నుంచి వాహనాలు అధిక సంఖ్యలో వస్తున్నాయి. వీటిని క్రమపద్ధతిలో నడిపించే ట్రాఫిక్ పోలీసులు అక్కడ లేరు. ఎవరిష్టం ప్రకారం వాహనాలు నడుపుతుండటంతో నిత్యం ఈ జంక్షన్‌లో ట్రాఫిక్ స్తంభిస్తోంది.

స్క్రూబ్రిడ్జి వద్ద ప్రమాదకరం

రామలింగేశ్వరనగర్ కరకట్ట నుంచి వచ్చే వాహనాలన్నీ స్క్రూబ్రిడ్జి మీదుగా జాతీయ రహదారికి చేరు కోవాల్సి ఉంది. బెంజిసర్కిల్ నుంచి జాతీయ రహదారిపై వాహనాలు వేగంతో దూసుకుంటూ వస్తాయి. వీటిని నిలువరించడానికి ట్రాఫిక్ పోలీసులు అక్కడ లేరు. కనుక ప్రమాదకరంగా ఉన్న పడవుల రేవు జంక్షన్, స్క్రూబ్రిడ్జి వద్ద ట్రాఫిక్ పోలీసులు, సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలి.

ట్రాఫిక్ స్తంభనకు ఇవీ కారణాలు

● పడవుల రేవు జంక్షన్‌లో వాహనాలు క్రాస్ అయ్యే చోట గ్రంథాలయం ఎదురుగా వరుసగా ఆటోలను నిలిపివేస్తున్నారు.

● పడవుల రేవు జంక్షన్ వద్ద, ఆళ్ళ చెల్లారావు రోడ్డు వద్ద తప్ప స్క్రూబ్రిడ్జి వరకు స్పీడ్ బ్రేకర్లు లేక పోవడంతో వాహనాలు దూసుకు వస్తున్నాయి.

● కరకట్టకు రెండు వైపులా కొంత మంది వ్యాపారస్తులు రహదారిపైకి చొచ్చుకు వచ్చి వ్యాపారాలు నిర్వ వాస్తున్నారు.

● కరకట్ట మార్గంలో స్థానికంగా నివసించే వారు తమ వాహనాలను ఇష్టానుసారంగా రోడ్డుమీదనే పార్కింగ్ చేస్తున్నారు.



రామలింగేశ్వరనగర్ కరకట్టపై రద్దీ

ఎంపీ కేశినేనిపై దోనేపూడి వ్యాఖ్యలు అర్థరహితం

● టీఎన్‌టీయూసీ అర్బన్ అధ్యక్షుడు రఘురామరాజు

అజిత్‌సింగ్‌నగర్ : ఎంపీ కేశినేని శ్రీనివాస్ (నాని)పై సీపీఐ నగర కార్యదర్శి దోనేపూడి శంకర్ చేస్తున్న విమర్శలు అర్థరహితమని టీఎన్‌టీయూసీ అర్బన్ అధ్యక్షుడు గొట్టుముక్కల రఘురామరాజు అన్నారు. అజిత్‌సింగ్‌నగర్ సెంట్రల్ టీడీపీ కార్యాలయంలో గురువారం విలేఖర్ల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి కేంద్రం నుంచి రూ. 4 వేల కోట్లు మంజూరు చేయించిన ఘనత కేశినేనికే దక్కుతుందన్నారు. ఈ నేపథ్యంలో కేశినేని ట్రావెల్స్ డ్రైవర్లకు అన్యాయం చేశారంటూ దోనేపూడి శంకర్ చేస్తున్న విమర్శలను ఖండిస్తున్నామన్నారు. కార్మిక పక్షపాతి అయిన ఎంపీ.. సంస్థలో సిబ్బంది మొత్తానికి న్యాయం చేశారని, ఆరోపణలు ఉన్న 10 మంది సిబ్బందిని వెంటబెట్టుకుని దోనేపూడి శంకర్ విమర్శలు చేయడం బాధాకరమన్నారు. సమావేశంలో సంఘ అర్బన్ నేతలు పరుచూరి ప్రసాద్, కనకారావు తదితరులు పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలకు ముందుకు రండి



మాట్లాడుతున్న గృహ నిర్మాణ శాఖ డీఈ రవికాంత్

ఈడుపుగల్లు (కంకిపాడు): సొంత ఇంటి కల నిజం కావాలన్న లక్ష్యంతో ప్రభుత్వం చేపడుతున్న ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకాన్ని లబ్ది దారులు సద్వినియోగం చేసుకోవాలని గృహ నిర్మాణ శాఖ డీఈ రవి కాంత్ అన్నారు. ఈడుపుగల్లు పంచాయతీ కార్యాలయంలో ఎన్టీఆర్ హౌసింగ్ గ్రామ సభ గురు వారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో మొదటి విడత 1250 గృహాలు మంజూరు చేయగా రెండో విడతలో మరో 1250 మంజూరు చేయనున్నట్లు తెలిపారు. ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకానికి ఎంపికైన ల బ్దిదారులు తక్షణం నిర్మాణ పనులు చేపట్టాలని కోరారు. డిప్యూటీ సీఈవో ఎం.కృష్ణమోహన్, సర్పంచ్ షేక్ మాబు సుభాని, ఎంపీటీసీ సభ్యురాలు అనుమోలు రూప్సీలక్ష్మి, కార్యదర్శి జొన్నలగడ్డ మురళీకృష్ణ, టీడీపీ నాయకుడు పుట్టగుంట రవి పాల్గొన్నారు.

కోదండ రామాలయంలో 13న 'సరస్వతీ బీజాక్షరం'

సత్యనారాయణపురం : ముత్యాలంపాడు కోదండ రామా లయంలో ఆదివారం ఉదయం 9గంటలకు త్రిదండి అష్టాక్షరీ సంప త్కుమారరామానుజ జీయర్ స్వామి విద్యార్థినీ, విద్యార్థులకు సర స్వతీ బీజాక్షరం లిఖిస్తారని దీంతో జ్ఞాపకశక్తి పెరుగుతుందని ఆలయ నిర్వాహక కమిటీ కన్వీనర్ మండలపర్తి సత్యశ్రీహరి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యాసంస్థలు విద్యార్థుల సంఖ్యను 11వ తేదీ సాయంత్రంలోపు ఫోన్ ద్వారా తెలిపితే ఏర్పాట్లు చేస్తామని పేర్కొన్నారు.

జగన్ అక్రమాస్తులపై నోరు మెదపరే!

కానూరు (పెనమలూరు రూరల్): సీబీఐ విచారణలో బయట పడిన వైసీపీ అధినేత జగన్ అక్రమాస్తులపై ఎందుకు నోరు మెదప డం లేదని దుర్గగుడి కమిటీ సభ్యుడు వెలగపూడి శంకరబాబు ప్రశ్నిం చారు. నంద్యాల ఉప ఎన్నికల ప్రచారంలో వైసీపీ చేపట్టిన రోడ్ షోలో సీఎం చంద్రబాబులా తన దగ్గర డబ్బు లేదని చేసిన జగన్ వ్యాఖ్యలపై మండిపడ్డారు. కానూరు అశోక్ నగర్‌లోని పార్టీ కార్యాలయంలో గురు వారం ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో మాట్లాడుతూ చంద్ర బాబు చేస్తున్న అభివృద్ధి పనులను ప్రజలు ప్రత్యక్షంగా చూస్తున్నా రన్నారు. ఎవరివి మాయమాటలో ప్రజలే చెబుతారన్నారు. సమావేశం లో యనమలకుదురు పార్టీ నేతలు పాల్గొన్నారు.

వ్యక్తిగత రుణాల మంజూరుకు బ్యాంకర్లు సహకరించాలి

విజయవాడ: వ్యక్తిగత రుణాల మంజూరుకు బ్యాంకర్లు సహకరించాలని పెనమలూరు మండల ప్రత్యేకాధికారి కృష్ణకుమారి తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో బ్యాంకర్ల సమావేశం గురువారం జరిగింది. ఆమె మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపు వర్గాల వారికి ఈ నెల 15 నుంచి ఇంటర్వ్యూలు జరిపి వ్యక్తిగత రుణాలు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. అందుకు బ్యాంకర్లు సెలక్షన్ కమిటీ వారు అభ్యర్థుల ఎంపికలో తగు జాగ్రత్తలు తీసుకొని అర్హులకు రుణాలివ్వాలన్నారు. వ్యక్తిగత రుణదారులు అర్జీలు పెట్టుకోవచ్చన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో విమాదేవి తదితరులు పాల్గొన్నారు.

డివిజన్ సమస్యలు పరిష్కరిస్తా

రెండు, మూడు డివిజన్లలో ఎమ్మెల్యే గద్దె పర్యటన

భారతీనగర్ : రెండో డివిజన్‌లోని సమస్యలను పరిష్కరించి మోడల్‌గా తీర్చిదిద్దుతానని గద్దె రామ్మోహన్ హామీ ఇచ్చారు. శ్రీనివాసనగర్ బ్యాంక్ కాలనీలోని పరిటాల ఓంకారం కల్యాణ మండపంలో డివిజన్ పెద్దల సమావేశం గురువారం జరిగింది. ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, కార్పొరేటర్ దేవినేని అపర్ణ, దుర్గగుడి ఛైర్మన్ యలమంచిలి గౌరంగబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దుర్గగుడి ఛైర్మన్ యలమంచిలి గౌరంగబాబును సన్మానించారు. అనంతరం కాలనీలోని ఎలక్ట్రికల్ సబ్‌స్టేషన్ నుంచి ఓంకార కల్యాణ మండపం గేటు వరకు సీసీ రోడ్డు నిర్మాణానికి రూ. 3.88 లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన పనులకు గద్దె రామ్మోహన్, కార్పొరేటర్ దేవినేని అపర్ణ శంకుస్థాపన చేశారు. రెండో డివిజన్‌లో అత్యధిక ప్రాంతం ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతున్న ప్రాంతమని అందువల్ల ఇక్కడ కనీస సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి పెట్టి పరిష్కరించడానికి కృషి చేస్తున్నానని ఎమ్మెల్యే తెలిపారు. రోడ్లు, విద్యుత్, తాగునీరు, మురుగు నీటి పారుదలతో పాటు భూగర్భ డ్రెయినేజీ సౌకర్యం కల్పనకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. తూమాటి ప్రేమ్‌నాథ్, యలమంచిలి రాజేంద్ర ప్రసాద్, రాజేష్, మోహనరావు, దాసరి హరికృష్ణ, చెన్నుపాటి ఉషారాణి, గళ్లా రవి, కంఠమనేని శివరాంప్రసాద్, చలసాని రోజా, లింగమనేని శివరాంప్రసాద్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక పెద్దలు పాల్గొన్నారు.


వెంకటేశ్వరనగర్‌లో డ్రెయిన్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న గద్దె రామ్మోహన్

అమరావతిని అద్భుతంగా తీర్చిదిద్దుతున్న సీఎం

నవ్యాంధ్ర రాజధాని అమరావతిని ఎంతో అద్భుతంగా ముఖ్యమంత్రి తీర్చిదిద్దుతున్నారని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అన్నారు. మూడో డివిజన్ వెంకటేశ్వరనగర్‌లో చేపట్టిన డ్రెయిన్ నిర్మాణ పనులకు ఆయన గురువారం భూమి పూజ చేశారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర బడ్జెట్ లోటులో వున్నా ఎక్కడా అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఇబ్బంది లేకుండా నిరాటంకంగా అమలు చేస్తున్నారని ప్రశంసించారు. మరోవైపు ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందేలా, రాష్ట్ర ప్రజలందరూ గర్వంగా చెప్పుకునేలా నవ్యాంధ్ర రాజధాని అమరావతి నిర్మాణం చేస్తున్నారన్నారు డివిజన్ అధ్యక్షుడు నందిపాటి దేవానంద్, దుర్గగుడి పాలక మండలి ఛైర్మన్ యలమంచలి గౌరంగబాబు, కార్పొరేటర్ బొప్పన భవకుమార్, రావి కృష్ణారావు, అన్నే సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు పెంచండి కాలుష్యం పారదోలండి

సిద్ధార్థ మహిళా కళాశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి

లబ్బీపేట : వాతావరణ కాలుష్య నివారణకు మొక్కలు పెంచడమే సరైన నిర్ణయమని సిద్ధార్థ మహిళా కళాశాల ప్రిన్సిపాల్ టీ.వి. జయలక్ష్మి అన్నారు.


మొగల్రాజపురం కొండపై విత్తనాలు చల్లుతున్న సిద్ధార్థ మహిళా కళాశాల విద్యార్థులు

కళాశాల ఇకో క్లబ్ సభ్యులు మొగల్రాజపురంలోని కొండపై విత్తనాల బంతులు చల్లారు. ఆమె మాట్లాడుతూ భూమిపై రోజురోజుకు వాతావరణ కాలుష్యం అధికమవుతోందని, దానిని పచ్చదనంతో తగ్గించే ప్రయత్నమే విత్తనాలు చల్లే కార్యక్రమన్నారు. తమ కళాశాల విద్యార్థినులు వివిధ మొక్కల విత్తనాల బంతులు తయారు చేసి ఈ కార్యక్రమం నిర్వహించటం అభినందనీయమన్నారు. ఇకో క్లబ్ కన్వీనర్ యు.సుశీల, ఇతర సభ్యులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు చర్యలు

● ప్రత్యేక డ్రైవ్‌లతో సత్ఫలితాలు

● ఐలా ఛైర్మన్ సుంకర దుర్గాప్రసాద్

ఆటోనగర్ : జవహర్ ఆటోనగర్‌లో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు చేపట్టిన చర్యలు సత్ఫలితాలు ఇస్తున్నాయని ఐలా ఛైర్మన్ సుంకర దుర్గాప్రసాద్ తెలిపారు ఐలా కార్యాలయంలో . గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆటోనగర్‌లో ఆక్రమణలు, పార్కింగ్‌లపై ఫిర్యాదులు అధికం కావడంతో ఐలా కమిషనర్ విజయకుమారి ఆధ్వర్యంలో ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఇప్పటికే ఇండస్ట్రీయల్ ఎస్టేట్, పంటకాలువ రోడ్డు, గుంటుతిప్ప డ్రైన్ రోడ్డు, పీఎన్‌సీ బోసు రోడ్లల్లో డ్రైవ్ పూర్తి చేశామని, వచ్చే వారం నుంచి నిరంతరం డ్రైవ్‌ను కొనసాగిస్తామన్నారు. ఆటోనగర్ రోడ్లలో రేడియం పెయింట్ లైన్లు వేస్తున్నామని, ఆ లైన్ దాటి ఆటోమొబైల్ పరికరాలు, లారీలు, వాహనాలు పార్కింగ్ చేస్తే జరిమానాలు విధిస్తామని తెలిపారు. వ్యాపారులు, షెడ్ల యజమానులు, లారీలు మార్జిన్ దాటి పార్కింగ్ చేయరాదని తెలిపారు. ప్రత్యేక డ్రైవ్‌కు సహకరిస్తున్న ఐలా అధికారులకు, పోలీసు అధికారులకు, సంఘాల ప్రతినిధులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ నెల 13, 14 తేదీలలో ఆటోనగర్‌లో వనం - మనం కార్యక్రమాన్ని ప్రభుత్వాధికారులు, ప్రజా ప్రతినిధులు ఆటోనగర్‌లోని 29 సంఘాల ఆధ్వర్యంలో భారీగా నిర్వహిస్తున్నట్లు దుర్గాప్రసాద్ తెలిపారు.

సేవాభావంతో చేస్తే పేరు, ప్రతిష్టలు

చిట్టినగర్ : విద్యను వ్యాపారంలా కాకుండా సేవాభావంతో చేస్తే పేరు ప్రతిష్టలు అవే వస్తాయని కొత్తపేట ఎమ్మెల్సీ మూర్తి అన్నారు. డిల్లీలో బెస్ట్ ఎడ్యుకేటర్‌గా అవార్డు పొందిన గౌతమ్ హైస్కూల్ ప్రిన్సిపాల్ ఎన్.సూర్యారావుకు గురువారం చిట్టినగర్ స్కూల్ ప్రాంగణంలో అభినందన సభ నిర్వహించారు. పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు సూర్యారావుకు పుష్పగుచ్ఛాలను అందజేసి అభినందించారు. మూర్తి మాట్లాడుతూ ప్రణాళిక, క్రమశిక్షణ ముఖ్యమని, వీటిని పాటిస్తే జీవితంలో ముందుకు సాగవచ్చన్నారు.



అవార్డు అందుకున్న ఎన్.సూర్యారావును సత్కరిస్తున్న ఎమ్మెల్సీ మూర్తి ఉపాధ్యాయులు

మహిళల ఆర్థికాభ్యున్నతే లక్ష్యం


డ్వాక్రా గ్రూపు మహిళలకు రుణ చెక్కు ఇస్తున్న టీడీపీ నేత దేవినేని అవినాష్, కార్పొరేటర్ పిన్నమనేని శివరంజని

గుణదల : మహిళల ఆర్థికాభ్యున్నతే సీఎం చంద్రబాబు లక్ష్యమని టీడీపీ యువనేత దేవినేని అవినాష్ అన్నారు. ఒకటో డివిజన్లో గురువారం స్వయంసహాయక సంఘాల రుణాల పంపిణీ జరిగింది. ఆయన మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని 27 స్వయం సహాయక సంఘాలకు రూ 97.60లక్షల రుణాలను పంపిణీ చేశామన్నారు. రుణాలు వినియోగించుకుని నూతన గ్రూపుల ఆవిష్కరణకు దోహదపడాలని కోరారు. వాయిదాలను సకాలంలో కడితే మరికొంత మందికి రుణాలు ఇచ్చేందుకు అవకాశం ఉంటుందని చెప్పారు. వైఎస్ జగన్ అసత్య ప్రచారాలను నమ్మవద్దని చెప్పారు. 2019లో టీడీపీ తిరుగులేని మెజార్టీతో అధికారంలోకి రావడం ఖాయమని చెప్పారు. కార్యక్రమంలో కార్పొరేటర్ పిన్నమనేని శివరంజని, రాజేంద్రప్రసాద్(చినబాబు), పిన్నమనేని రితీష్‌కుమార్, బాబ్జి, బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ ప్రేమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

శారీరక శ్రమ లేకే కీళ్ల నొప్పులు

ఎముకలు, కీళ్ల వ్యాధుల నిపుణుడు భరత్

విద్యాధరపురం (పటమట): తగినంత శారీరక శ్రమ లేకపోవడం వల్లే ఇప్పుడు అనేక మందికి మధ్య వయస్సులో ఎముకలు, కీళ్ల నొప్పుల సమస్యలు అధికమవుతున్నాయని ఎముకలు, కీళ్ల వ్యాధుల నిపుణుడు డాక్టర్ గుత్తికొండ భరత్ అన్నారు. పటమటలో సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ సభ్యులకు రమేష్ హాస్పటల్స్ ఆధ్వర్యంలో గురువారం అవగాహన సదస్సు జరిగింది. భరత్ మాట్లాడుతూ వయస్సును బట్టి పని విధానాలు మార్పు కోవడం, ఆహారపు అలవాట్లను నియంత్రించుకోవడం, రోజువారీ పనులను పద్ధతి ప్రకారం నిర్వహించడం ద్వారా ఎముకలు, కీళ్ల సమస్యలను పరిష్కరించుకోవచ్చునన్నారు. ఎముకలు, కీళ్లలో అరుగుదలలో దాదాపు 100 రకాలుండగా అందులో ప్రధానమైనది ఆస్టియో ఆర్థరైటిస్ (ఎముకలు, కీళ్లలో అరుగుదల) అని భరత్ చెప్పారు. వంశ పారంపర్యంగా కూడా ఎముకల అరుగుదల సమస్యలు ఆధారపడి ఉంటాయని, పురుషులతో పోలిస్తే స్త్రీలలో అరుగుదల సమస్య అధికమని ఆయన వివరించారు. ఆధునిక పద్ధతులు, అధునాతన పరికరాలతో ఆపరేషన్ చేయడం వల్ల శస్త్ర చికిత్స అనంతరం రోగిని మూడు లేదా నాలుగు రోజుల్లోనే నడిపించగలుగుతున్నామని, కేవలం నెల రోజుల విశ్రాంతి అనంతరం తమ పనులు తామే చేసుకోవచ్చునని ఆయన చెప్పారు.



పటమటలో జరిగిన సదస్సులో మాట్లాడుతున్న డాక్టర్ భరత్

పేద విద్యార్థులను ఆదుకోండి

చిట్టినగర్: ప్రతిఒక్కరూ పేద విద్యార్థులను ఆదుకోవాలని జనసేన రాష్ట్ర కార్యకర్త పోతిన వెంకటమహేష్ అన్నారు. ఏపీ నగరాల యువజన సంఘం గౌరవ అధ్యక్షుడు శీరం వెంకట్రావు జన్మదినం పురస్కరించుకొని సంఘం ఆధ్వర్యాన గురువారం పాలఫ్యాక్టరీ ఫంక్షన్ హాల్లో గౌరీ షణ్ముఖకు రూ. 20వేల ఆర్థిక సాయం అందించారు. తొలుత సంఘం నేతలతో కలిసి వెంకట్రావు కేక్ కట్ చేశారు. ఆయన మాట్లాడుతూ పుట్టిన రోజులంటూ డబ్బు వృధాగా ఖర్చు చేయకుండా వెంకట్రావు ఓ పేద విద్యార్థి చదువుల నిమిత్తం ఆర్థిక సాయం అందించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో నగరాల మహాలక్ష్మి దేవస్థానం మాజీ అధ్యక్ష కార్యదర్శులు మరుపిళ్ల హనుమంతరావు, అప్పారావు, సంఘం నేతలు బంక గణేష్, తమ్మిన హరిబాబు, మజ్జి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.